# భారతదేశంలో

# స్త్రీ

# విముక్తి

నకముఖర్జీ

305.4
కనక -- భారత
32594

కనకముఖర్జీ

# భారతదేశంలో స్త్రీ విముక్తి

## (మార్క్సిస్టు దృక్పథం)

ప్రజాశక్తి బుక్‌హౌస్
కారల్‌మార్క్స్‌రోడ్డు
విజయవాడ–520 002

ప్రచురణ నెం : 338
ముద్రణ : జూలై '93
కాపీలు : 2,000

మూలం:
Women's Emanicipation Movement in India, (1989)
National Book Centre, New Delhi.

C 7651
32594
500 044.

అనువాదం:
కె. కేశవరెడ్డి
వి. కేశవరామయ్య

వెల: రు.8.00

డి.టి.పి. : ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్
ముద్రణ : యుగంధర్ ఆఫ్‌సెట్

ఫోన్ : 67792

ప్రతులకు:
ప్రజాశక్తి బుక్‌హౌస్
కారల్‌మార్క్స్ రోడ్డు
విజయవాడ - 520 002

# అంకితం

నా సహచరులకు,
అఖిల భారత ప్రజాతంత్ర
మహిళా సంఘం సభ్యులకు.

# రచయిత్రి గురించి ...

జెస్సోర్ పట్టణం(ఇప్పటి బంగ్లాదేశ్)లో 1921 డిసెంబర్ 30 తేదీన జన్మించారు. కనక ముఖర్జీ 30వ దశకం మధ్యలో విద్యార్థి ఉద్యమంలోను, 1938లో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1938–39లో ఆమె విద్యార్థినుల అసోసియేషన్‌ను నడిపారు. 39–41లో అఖిల భారత విద్యార్థి సమాఖ్యలో క్రియాశీల కార్యకర్త. ఆమె రాజకీయ జీవితంలో అనేకసార్లు అరెస్టుఅయి బ్రిటీషు పాలనలోనే కాకుండా స్వతంత్ర భారతదేశంలో కూడా జైలుకు వెళ్ళారు. అంతేకాకుండా ఆమె 1941–42లో అజ్ఞాత జీవితం కూడా గడిపారు. ప్రస్తుతం అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ) ఉపాధ్యక్షురాలుగాను, పశ్చిమబెంగాల్ శాఖకు అధ్యక్షురాలుగాను వున్నారు.

1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలిక వచ్చినపుడు కనకముఖర్జీ భారతకమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)లో చేరారు. పార్టీ పశ్చిమబెంగాల్ రాష్ట్ర కమిటీలో సభ్యులు. త్రివేండ్రంలో జరిగిన పదమూడవ మహాసభలో కేంద్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికైనారు. రాజ్యసభ సభ్యురాలుగా 1978లోనూ, తిరిగి 1984లోనూ ఎన్నుకోబడ్డారు.

బెంగాలీ కవయిత్రిగా, జర్నలిస్టుగా సుపరిచితులే. స్త్రీ విముక్తిపైనా, సాహిత్యం, నవల, చిన్నకథలు, కవిత్వంపై అనేక పుస్తకాలు వెలువడటం కనకముఖర్జీకే చెల్లును. వారు 'ఘరే–బైరే' బెంగాల్ జర్నల్‌కు సంపాదకులుగా పనిచేస్తున్నారు. ఇపుడు స్త్రీ పత్రిక 'ఏక్‌సాథే'కు సంపాదకులు. అంతేకాక ఆమె పశ్చిమబెంగాల్ ప్రజాతంత్ర రచయితల, కళాకారుల సమాఖ్యకు ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. స్త్రీ విమోచనపట్ల మార్క్సిస్టు దృక్పథం | – | 1 |
| 2. అంతర్జాతీయ పూర్వరంగం | – | 8 |
| 3. భారతదేశ పునరుజ్జీవం యొక్క పూర్వరంగం | – | 20 |
| 4. పునరుజ్జీవ యుగం | – | 27 |
| 5. జాతీయోద్యమ యుగం | – | 37 |
| 6. ప్రజాతంత్ర మహిళా ఉద్యమఅభివృద్ధి | – | 54 |
| 7. సమాజ పరివర్తన దిశగా... | – | 72 |
| 8. ముగింపు | – | 89 |

**1**

# స్త్రీ విమోచనపట్ల మార్క్సిస్టు దృక్పథం

"పెట్టుబడిదారీ విజ్ఞానశాస్త్రము సమాజం యెడల ప్రదర్శించే తీవ్రమైన ప్రతికూల వైఖరిని, ద్వేషపూరితమైన వైఖరిని మార్క్స్ బోధనలు ప్రపంచానికి చాటి చెప్పాయి. పెట్టుబడిదారీ విజ్ఞానశాస్త్రం మార్క్సిజాన్ని, మార్క్సిస్టులను వినాశకరమైన తెగగా పరిగణిస్తుంది. వర్గ సమాజం నుండి వర్గానికతీతమైన నిష్పాక్షికమైన సామాజిక విజ్ఞాన శాస్త్రాన్ని ఆశించలేము" -లెనిన్

తత్వశాస్త్రం, రాజకీయ అర్థ శాస్త్రము, సోషలిజం యొక్క బోధనల ప్రత్యక్ష తక్షణ కొనసాగింపుగా మార్క్సిస్టు సిద్ధాంతం అవతరించిందని లెనిన్ వివరించాడు. "మార్క్సిస్టు సిద్ధాంతము వాస్తవమైనది. కాబట్టి చాలా గొప్పది, సమగ్రమైనది, ఏ రూపంలో వున్నా మూఢ నమ్మకంతోగాని తిరోగమన శక్తితోగాని బూర్జువా అణచివేతకు వత్తాసు పలికే శక్తితోగాని రాజీపడని సమగ్రమైన ప్రాపంచిక దృక్పథాన్ని అందజేస్తుంది. జర్మన్ తత్వశాస్త్రము, ఇంగ్లీషు రాజకీయ అర్థశాస్త్రము, ఫ్రెంచి సోషలిజం లాంటి 19వ శతాబ్దంలో మానవుడు సాధించిన అత్యున్నతమైన సాంప్రదాయాలను మార్క్సిజం పుణికిపుచ్చుకొని ముందుకు తీసుకుపోతుంది.

మార్క్స్ ప్రతిపాదించిన గతితార్కిక చారిత్రిక భౌతికవాదం క్రొత్త ప్రాపంచిక దృక్పథాన్ని ఇచ్చింది. అణచివేతకు గురైన ప్రజానీకానికి ఉపశమనాన్ని కలిగించడమేగాక

విజయాన్ని చేకూర్చింది. వర్గపోరాటం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని మార్క్సిజం, మార్క్సిజం ఇచ్చే భౌతికపరమైన విశ్లేషణ, సమాజం యొక్కపునాదిని నిర్ణయించే శక్తిగా ఆర్థిక విధానాన్ని గుర్తించడం ప్రాపంచిక దృక్పథంలో క్రియాశీలమైన మార్పుల్ని తీసుకొని వచ్చింది. సమాజంలో మనిషిపై మనిషి సాగించే దోపిడీకి గల కారణాలను విశ్లేషించడంతో ఆగిపోక మార్గాంతరం చూపింది. "తత్వవేత్తలు ప్రపంచాన్ని పలురకాలుగా వ్యాఖ్యానించారు. కాని అసలు సమస్య సమాజాన్ని మార్చడం" అని మార్క్స్ స్పష్టం చేశారు.

చరిత్రయొక్క భౌతిక దృక్పథాన్ని వివరిస్తూ మార్క్స్ యిలా పేర్కొన్నాడు. "సామాజిక ఉత్పత్తి క్రమంలో వ్యక్తుల ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా అనివార్యంగా ప్రజల మధ్య నిర్దిష్టమైన సంబంధాలేర్పడతాయి. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి స్థాయిని బట్టి ఈ ఉత్పత్తి సంబంధాలు వుంటాయి. ఈ ఉత్పత్తి సంబంధాలు మొత్తం సమాజం యొక్క ఆర్థిక నిర్మాణంగా వుంటుంది. చట్టపరమైన రాజకీయపరమైన ఉపరితల నిర్మాణాలు ఈ అసలైన ఆర్థికపరమైన పునాదిపైననే నిర్మింపబడతాయి. ఈ పునాదినిబట్టే సామాజిక చైతన్య రూపాలు వుంటాయి. భౌతికపరమైన ఉత్పత్తి విధానం సాధారణంగా సామాజిక రాజకీయ మేధోపరమైన జీవితాలను నిర్ణయిస్తుంది. ప్రజల చైతన్యం వారి సామాజిక స్థాయిని నిర్ణయించదు. అందుకు విరుద్ధంగా సామాజిక స్థితి చైతన్యాన్ని నిర్దేశిస్తుంది. అభివృద్ధికి సంబంధించిన ఒక దశలో సమాజంలోని భౌతికపరమైన ఉత్పత్తి శక్తులు అప్పటికి సమాజంలో వున్న ఉత్పత్తి సంబంధాలతో ఘర్షణపడతాయి. దీనినే చట్టపరమైన భాషలో చెప్పాలంటే అప్పటివరకు వున్న ఆస్తిపరమైన సంబంధాలతో ఘర్షణ పడతాయి. సంబంధాలు ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి సంకెళ్ళుగా మారతాయి. అప్పుడు సామాజిక విప్లవ శకం ప్రారంభమవుతుంది. మరొక విధంగా చెప్పాలంటే సమాజం యొక్క ఆర్థిక జీవనంలో ఆదిమ ఫ్యూడల్ ఆధునిక బూర్జువా ఉత్పత్తి విధానాలు అభివృద్ధికరమైన పాత్రను నిర్వహించాయి."

సమాజంలోని ఒకవర్గం మరొకవర్గంపై చేసే దోపిడీగాని, సమాజంలో స్త్రీల అణచివేతగాని శాశ్వతమైనదికాదని చరిత్రపరమైన భౌతికవాద దృక్పథం, మానవ సమాజం యొక్క చారిత్రకాభివృద్ధికి సంబంధించిన విశ్లేషణ స్పష్టం చేస్తున్నాయి. స్త్రీ పురుషుల మధ్య అసమానత, సమాజంలో స్త్రీకి తక్కువస్థాయి, సమాజ పరిణామ క్రమంలో కొన్ని దశలలో వర్గ దోపిడీలు అభివృద్ధి చెందాయి. వర్గ దోపిడీలేని సమాజం యొక్క ఉన్నత దశలో అసమానత అంతర్థానమవుతుంది. కుటుంబంలోను సమాజంలోను స్త్రీ స్థానం కొన్ని నైతిక విలువలను నిలబెట్టే విధంగా నిర్దేశింపబడిందని స్త్రీ పురుషుల స్థాయిలోని వ్యత్యాసం వెనుక పవిత్రమైన దివ్య సందేశం వుందని చెప్పే మూఢాచారాలను భౌతికవాద దృక్పథం తిరస్కరిస్తుంది. ఆర్థిక పరిస్థితులు ఉత్పత్తి సంబంధాలు మార్పులతో పాటు కుటుంబం యొక్క స్వరూపం స్త్రీ పురుషుల మధ్య

సంబంధం నిరంతర మార్పులకు గురవుతున్నాయి.

కుటుంబం, వ్యక్తిగత ఆస్తి రాజ్యాంగం పుట్టు పూర్వోత్తరాలు అనే గ్రంథంలో ఎంగెల్స్ ఇలా చెప్పాడు. "ఆదిమ సమాజ కాలంలో నుండి స్త్రీ పురుషునికి బానిస అనే వాదన పూర్తిగా అసంబద్ధమైనది. ఈ వాదన 18వ శతాబ్దం నాటి పునర్వికాస ఉద్యమ కాలం నుండి మొదలయింది." సమాజం యొక్క వివిధ అభివృద్ధి దశలలో స్త్రీ పురుషులలో సమానమైన స్థితిని ఏ విధంగా కోల్పోయారో ఏ విధంగా దాస్యంలోకి పరాధీనతలోకి నెట్టివేయబడ్డారో ఆ గ్రంథంలో ఏంగెల్స్ వివరించాడు. ఆయన మాతృస్వామ్య వ్యవస్థ యొక్క ప్రారంభ దశ గురించి చెపుతూ "జీవశాస్త్రంలో డార్విన్ సిద్ధాంతానికి ఎంత ప్రాధాన్యత వుందో, రాజకీయ అర్థశాస్త్రంలో మార్క్స్ అదనపు విలువ సిద్ధాంతానికి ఎంత ప్రాధాన్యత వుందో, పితృస్వామ్య వ్యవస్థ ముందు మాతృస్వామ్య వ్యవస్థ వుందని చేసిన నిరూపణకు అంత ప్రాధాన్యత వుంది." అంటాడు. సమాజం యొక్క అభివృద్ధి దశలను వర్ణిస్తూ సమాజంలో దిగువ, మధ్య, ఉన్నత ఆటవిక దశలలో స్త్రీలు చాలా గౌరవనీయమైన స్థానాలను ఆక్రమించారని వివరించాడు.

మాతృస్వామ్య వ్యవస్థలో స్త్రీలు ఉత్పత్తిలో ప్రముఖపాత్రను నిర్వహించారు. వ్యవసాయం ప్రాథమిక దశలో వుండగా పురుషులు వేటకై అడవులలో సంచరించేవారు. కాని పితృస్వామ్య వ్యవస్థలో ఉత్పత్తి విధానం మారిపోయింది. పశువుల పెంపకం దశలో పని భారం పెరిగింది. సంపద ప్రోగుపడడం ప్రారంభమైంది. క్రొత్త శ్రామిక శక్తులు అవసరమయ్యాయి. వివిధ గ్రూపుల మధ్య యుద్ధాలు జరిగాయి. యుద్ధ ఖైదీలు బానిసలుగా మార్చబడ్డారు. ఉత్పత్తి రంగం విస్తరించబడింది. శ్రమ విభజన ప్రారంభమవడంతో సమాజం యజమానులు బానిసలు, దోపిడీదారులు, దోపిడీకి గురయ్యేవారు అనే వర్గాలుగా విభజింపబడింది."

సమాజంలో దోపిడీ ప్రారంభంతో స్త్రీల అణచివేత ప్రారంభమయింది. ఎంగెల్స్ ఆందోళనతో ఇలా చెప్పారు. "మాతృస్వామ్యహక్కు కోల్పోవడం ప్రపంచ చరిత్రలో స్త్రీ జాతి పొందిన ఘోరమైన పరాజయం. కుటుంబంలో పురుషుడు అధికార పగ్గాలు చేజిక్కించుకొన్నారు. సమాజంలో స్త్రీ క్రిందికి నెట్టివేయబడింది. స్త్రీ బానిసయింది- భోగ్యవస్తువయింది. కేవలం పిల్లల్ని కనే సాధనమయింది."

సామాజిక ఉత్పత్తి శ్రమ నుండి స్త్రీ దూరం చేయబడింది. ఇంటికి పరిమితం చేయబడింది. బానిసగా మార్చబడింది. స్త్రీ శ్రమశక్తికి సామాజిక శ్రమగా గుర్తింపు పోయింది.

ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో చాలా జంటలు కలిసి జీవనం సాగించేటప్పుడు కుటుంబానికి చెందిన ఉమ్మడి పని సామాజిక శ్రమగానే పరిగణించబడేది. కాని

పురుషుని అధీనంలో వున్న వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడి వున్న పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ చేసే ఇంటి పనికి సామాజిక గుర్తింపు పోయింది. సామాజిక శ్రమ నుండి నెట్టివేయబడిన స్త్రీ పురుషుని యొక్క వ్యక్తిగత ఆస్తిగానూ బానిస గాను మార్చబడింది. భార్యా భర్తల మధ్య ఈ యజమాని బానిస సంబంధం వర్గ సమాజంలోని అన్ని దశల (బానిస వ్యవస్థ, ఫ్యూడలిజం, పెట్టుబడిదారీ వ్యవస్థ)లోను స్త్రీల పరిస్థితిని దిగజార్చింది.

మారుతున్న సమాజానికి అనుగుణంగానే వివాహ వ్యవస్థ మారిందని ఏంగెల్స్ చూపారు. ముఖ్యమైన వివాహ పద్ధతులైన గుంపు వివాహాలు, జంట వివాహాలు, ఏకపత్నీ వివాహాలు సమాజంలోని మూడు వ్యవస్థలకు అనగా బానిస వ్యవస్థ, ఆటవికదశ, నాగరికదశలకు సంబంధించినవిగా స్పష్టమవుతాయి. ప్రైవేటు ఆస్థి అనే పునాదుల మీద నిర్మింపబడిన ఈ సమాజాలన్నింటిలోను మహిళలు పురుషులకు ప్రైవేటు ఆస్తిగా మారే కొలదీ చట్టాలు, సాంప్రదాయాలు వారి పట్ల కఠినంగా తయారయ్యాయి. క్రమంగా మనం నాగరిక ప్రపంచంలో అడుగుపెట్టాం. ఇక్కడ కొత్త ముసుగులు తొడిగిన మహిళలు బానిసత్వం ఆధారంగా వ్యక్తిగత కుటుంబాలు ఏర్పడ్డాయి.

అందువలన ఏంగెల్స్ ఈ క్రింది నిర్ణయానికి వచ్చారు. "సమాజంలోని ఉత్పత్తి రంగంలో మహిళలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం వహించగలిగితే, మహిళల దాస్య విమోచన సాధ్యపడుతుంది. మరియు ఇంటి బాధ్యతలు మహిళలపై కొంత వరకే వుండాలి".

చివరికి కొన్ని వందల సంవత్సరాల తరువాత, పెట్టుబడిదారీ విధానంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి ప్రారంభమవగానే, మహిళలకు సమాజ ఉత్పత్తి రంగంలోకి తలుపులు తెరవబడ్డాయి. సోషలిజంలో మొత్తం ఉత్పత్తిని సమాజపరం చేసిన సందర్భంలో మాత్రమే మహిళలకు పూర్తి దాస్యవిమోచన సాధ్యపడుతుంది. కార్మిక వర్గంలోని కుటుంబాలు పురుషులు; స్త్రీలు, బిడ్డలు పెట్టుబడిదారీ విధానంలో ఏ విధంగా దోపిడీ చేయబడుతున్నాయో వివరించారు. 'కాపిటల్'లో మార్క్స్ ఈవిధంగా వివరించారు. "యంత్రాలు కుటుంబంలోని సభ్యులందరిని లేబర్ మార్కెట్‌లోనికి నెట్టివేయడంతో పురుషుని శ్రమ శక్తి విలువకు మిగిలిన కుటుంబ సభ్యుల మీద విస్తరింప జేస్తుంది. ఈ యంత్రాలు మానవ శ్రమకి సహకరిస్తూనే పెట్టుబడి యొక్క దోపిడీ శక్తికి ప్రధాన సాధనాలవుతాయి. దోపిడీ తీవ్రతను పెంచుతాయి".

కార్మిక వర్గంలో భార్యా భర్తల మధ్య ఆస్తిపరమైన సంబంధాలు వుండవు. వారసత్వంగా సంక్రమించే ఆస్తి పాస్తులకు పురుషాధిక్యతతో పరిరక్షించాల్సిన అవసరమూ లేదు. విస్తరించిన పరిశ్రమలు స్త్రీని కుటుంబంలో నుండి బయటికి లాగి శ్రమ మార్కెట్ లోనికి తీసుకొని వచ్చాయి. పూర్తిగా పురుషులపై ఆధారపడవలసిన

పనిలేదు. తన తిండి తిప్పల కొరకు సంపాదించుకొనడమే గాక కుటుంబాన్ని నిర్వహించగలిగిన స్థితికి ఎదిగింది. స్త్రీ పురుషుల మధ్య గల ఆర్థిక వ్యత్యాసం తొలగించబడింది. కాని ఈ పరిస్థితి సమాజం మొత్తానికి వర్తించదు. స్త్రీలలో అతి తక్కువ శాతం మందికి మాత్రమే ఉపాధి సౌకర్యాలు ఉన్నాయి. మొత్తం మీద సమాజం యొక్క ఆర్థిక పరమైన నిర్మాణం దోపిడీపై ఆధారపడి వున్నది. అందువలన సమాజాన్ని మొత్తంగా చూసినప్పుడు స్త్రీలు వివక్షతకు గురవుతూనే వున్నారు.

పెట్టుబడిదారీ సమాజంలో స్త్రీల పరిస్థితి యిలా వుండగా, దానిలో శ్రామిక వర్గానికి చెందిన కొద్ది మంది స్త్రీలు ఆర్థిక పరంగా కొంత స్వేచ్ఛ కలిగి వున్నప్పటికీ పూర్తి విమోచన పొందలేని స్థితిలోనే వున్నారు. స్త్రీలు పూర్తిగా విమోచనపొందాలంటే సమాజం పూర్తిగా మారాలి. వ్యక్తిగత ఆస్తి రద్దు కావాలి. కాని పరిశ్రమలు విస్తరించడంతో అలాగే బూర్జువా చైతన్యం పెరగడంతో సమాజంలోని కొన్ని సెక్షన్లకి చెందిన స్త్రీలు కుటుంబపు నాలుగు గోడల పరిధిని అతిక్రమించి విద్యకొరకు, ఉపాధి కొరకు, సామాజిక పరమైన చట్టపరమైన హక్కుల కొరకు బయటికి వస్తున్నారంటే వారు క్లిష్ట పరిస్థితులలో వున్నప్పటికీ విమోచనా పథంలో పురోగమిస్తున్నారని మనం అర్థం చేసికోవాలి. పారిశ్రామిక విప్లవంతో స్త్రీల పట్ల అవలంభింపబడుతూ వచ్చిన మూఢాచారాలు సవాళ్ళ నెదుర్కొన్నాయి. రాచరిక వ్యవస్థ (ఫ్యూడలిజం)లో తరతరాలుగా అణచివేతకు గురయిన స్త్రీల జీవితాలలోకి కొత్త వెలుగు తొంగి చూడడం ప్రారంభమయింది.

పెట్టుబడిదారీ వర్గం చారిత్రకంగా చాలా విప్లవాత్మకమైన పాత్రను నిర్వహించిందని మార్క్స్ ఏంగెల్స్‌లు కమ్యూనిస్టు ప్రణాళికలో స్పష్టంగా చెప్పారు. "అంతకు ముందు ఎంతో గౌరవంగా చూడబడిన వృత్తులపై గల ముసుగులను బూర్జువాలు తొలగించారు. బూర్జువా సమాజం వైద్యుణ్ణి, న్యాయవాదిని మతబోధకుడిని, శాస్త్రవేత్తను రోజువారీ కూలీలుగా మార్చివేసింది.

పెట్టుబడిదారులు కుటుంబంపై సెంటిమెంటు ముసుగుని తొలగించి కుటుంబ సంబంధాలను కేవలం ఆర్థికపరమైన సంబంధాలుగా దిగజార్చింది.

కార్మికవర్గం అభివృద్ధి చెందడానికి దారితీసిన పరిస్థితులు పాత సమాజం యొక్క విలువలను తుంగలో తొక్కాయి. కార్మికునికి ఆస్తిపాస్తులులేవు. అతడికి భార్యబిడ్డలతో వుండే సంబంధాలకు బూర్జువా కుటుంబ సంబంధాలకు ఎలాంటి పోలికలేదు.

కుటుంబం, విద్య, తల్లిదండ్రులు–బిడ్డల మధ్యసంబంధం వగైరాలపై బూర్జువాలు యితరులను ఆకర్షించేందుకు చెప్పే కబుర్లు చిరాకు కలిగిస్తాయి. ఆధునిక పరిశ్రమల

కారణంగా కార్మికవర్గంలో కుటుంబ సంబంధాలు తెంచివేయబడతాయి. వారి బిడ్డలు శ్రమపరికరాలుగా, వాణిజ్య పరికరాలుగా మార్చివేయబడతారు'.

కాబట్టి పెట్టుబడిదారులు కార్మికులు ముఖాముఖి తటస్థపడే వర్గ సమాజంలో చివరిదశ పెట్టుబడిదారీ విధానమని మార్క్సిస్టు సిద్ధాంతానికి ప్రామాణిక సంక్షిప్త రూపమైన కమ్యూనిస్టు ప్రణాళిక పేర్కొంటుంది. కాని శ్రామికవర్గానికి ఉనికిని కల్పించడంలో పెట్టుబడిదారులు తమ గోతిని తామే తవ్వుకొంటారు. పెట్టుబడిదారులను నెట్టివేసి, వర్గదోపిడీని అంతం చేసి, సోషలిజం స్థాపించే సామాజిక విప్లవంలో నాయకత్వ పాత్రను శ్రామికవర్గం నిర్వహిస్తుంది. అందుకే కమ్యూనిస్టు ప్రణాళిక "కార్మికులు కోల్పోయేదేమీ లేదు; బానిస సంకెళ్లు తప్ప. వారు మరొక ప్రపంచాన్ని సాధించుకొనవలసి వున్నది. సకలదేశాల కార్మికులారా ఏకంకండు'' అని పిలుపునిచ్చింది.

అణచివేయబడిన ప్రపంచంలో వున్నది కేవలం కార్మికులే కాదు. వర్గసమాజంలో యితర సెక్షన్లు కూడా అణచివేయబడివున్నాయి. వారందరి ప్రయోజనాలను సంరక్షించవలసిన బాధ్యత కార్మికవర్గంపై వున్నది. వర్గదోపిడీకి గురయ్యే బాధితులందరూ భవిష్యత్తులో పరస్పర సంబంధం కలిగివుంటారు. కాబట్టి శ్రామికవర్గం విప్లవంతో మొదటి చర్యగా ప్రజాస్వామ్య విజయ సాధనంలోకి తీసుకొని రావాలి. కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పబడినట్లు కార్మికవర్గం ఒంటరిగా ఈ పని చేయలేదు. ఫలితంగా (భూమిపై ఆదిమకాలం నాటి సమిష్ట యజమాన్యం రద్దయినప్పటి నుండి) చరిత్ర అంతా కూడా వర్గపోరాటాల చరిత్రే. సామాజిక అభివృద్ధి యొక్క వివిధ దశలలో చరిత్ర దోపిడీ చేసే వారికి దోపిడీకి గురయ్యే వారికి మధ్య పీడకులకు పీడితులకు మధ్య జరిగిన పోరాటాల చరిత్రే. కాని ఈ పోరాటం పీడితతాడిత వర్గం (కార్మికవర్గం) సమాజం మొత్తాన్ని దోపిడీ పీడనల నుండి విముక్తి చెందించకుండా తనికి తానుగా విముక్తి చెందలేని దశకు చేరుకొన్నది. ఈ భావన పూర్తిగా మార్క్సదే'.

నాగరిక ప్రపంచంలో శతాబ్దాల కొలది మహిళల స్థితి దయనీయంగానే వుంటూ వచ్చింది. కొన్ని సందర్భాలలో వారియెడల కొంత సానుభూతి వ్యక్తమయింది. కాని స్త్రీలు న్యూనతాభావానికి దోపిడీకి గురికావడానికి మూలకారణాలను లోతుగా అధ్యయనం చేసింది మార్క్సిస్టు సిద్ధాంతం మాత్రమే. స్త్రీలకు పురుషులకంటే తక్కువ స్థానాన్ని కల్పించిన విధానం శాశ్వతమైన విధానం కాదు. పవిత్రమైన భగవద్దత్తమైన విధానము కాదు. కాని వర్గసమాజంలో వర్గ దోపిడీలాంటి చారిత్రక పరిణామం స్త్రీలు వివక్షతకు గురికావడానికి మూలకారణం. అణచివేతకు గురయిన స్త్రీల స్థితిగతులు సమాజంలో అణచివేతకు గురయిన యితర సెక్షన్ల ప్రజానీకంతో ప్రత్యేకించి సామాజిక విప్లవానికి నాయకత్వం వహించే కార్మికవర్గం యొక్క స్థితిగతులతో అనివార్యంగా ముడివడి వుంటాయి. మార్క్సిజం మహిళా విమోచనకి సంబంధించిన

ప్రాథమిక సమస్యలను అధ్యయనం చేసి మహిళలందరిని సామాజిక ఉత్పత్తి క్రమంలో భాగస్వాముల్ని చేయడం వలననే వారికి నిజమైన విమోచనను సాధించడం సాధ్యపడుతుందని నిరూపిస్తున్నది. కాని అది వర్గ దోపిడీలేని సోషలిస్టు సమాజంలోనే సాధ్యపడుతుంది. ఉత్పత్తి సమాజపరంగా జరుగుతూ ప్రైవేటు ఆస్తిపాస్తుల అణచివేత లేనప్పుడే సాధ్యపడుతుంది. మానవసమాజం ఎప్పుడూ నిలకడగా వుండదు. నిరంతరం మార్పులకు గురవుతూ వుంటుంది. నిరంతరం కొనసాగే సామాజిక అభివృద్ధి క్రమంలో వ్యక్తిగత ఆస్తి వర్గ దోపిడీ చిన్న సంఘటనల లాంటివి. అలాగే కొన్ని శతాబ్దాలపాటు కొనసాగినప్పటికి మహిళల అణచివేత మార్క్సిస్టు సిద్ధాంతం బోధించే ఈ భౌతికపరమైన ప్రాపంచిక దృక్పథం, శాస్త్రీయ సోషలిజం యెడల నికరమైన నిబద్ధత, సామాజిక అభివృద్ధి యొక్క వివిధ దశలలో మహిళల అణచివేతపైన వారి విముక్తికి చెందిన సమస్యపైన కొత్త వెలుగును ప్రసరింపచేస్తుంది. ఈ విశ్లేషణ నుండి మహిళా విమోచన ఉద్యమం అనివార్యంగా పీడితులంతా సాగించే వర్గ పోరాటాలలో భాగంగానే సాగుతుంది. అది సోషలిజం గమ్యంగా సామాజిక విప్లవం సాగిస్తుంది. వర్గ దోపిడీలేని సమాజంలో మహిళా విమోచనకు నిజమైన పునాదులు వేయబడతాయి. ఇది సంక్షిప్తంగా.మహిళా విమోచన పట్ల మార్క్సిస్టు అవగాహన. మహిళా విమోచన ఉద్యమం అంతర్జాతీయంగాను, జాతీయంగాను పీడిత ప్రజానీకం యొక్క విమోచనోద్యమంలో భాగంగా ఎలా అభివృద్ధి చెందినదో గమనిద్దాం.

భారతదేశంలో మహిళా విమోచనోద్యమం యొక్క అభివృద్ధిని అర్థం చేసుకొనేందుకు ఈ ఉద్యమానికి గల అంతర్జాతీయ పూర్వరంగాన్ని పరిశీలించాలి.

# 2

# అంతర్జాతీయ పూర్వరంగం

మార్క్సిస్టు సిద్ధాంతం స్వయంగా మార్క్స్ మార్గదర్శకత్వంలో మహిళాసమస్యలను వర్గపోరాటంలో భాగంగా స్వీకరించింది. శ్రమజీవుల అంతర్జాతీయ సంఘంగా 1864లో మార్క్స్ మొదటి ఇంటర్నేషనల్‌ను స్థాపించారు. 1868లో మొదటి ఇంటర్నేషనల్‌లో స్వయంగా మార్క్స్ మహిళల హక్కుల సమస్యను గురించి ప్రస్తావించారు. పరిశ్రమలలో మహిళలకు ఉపాధి కల్పించడం వలన దుష్ఫలితాలుంటాయని, కాబట్టి స్త్రీలను ఫ్యాక్టరీలలో పనిచేయటానికి అనుమతించరాదనే ప్రౌఢానిస్టుల వాదనకు విరుద్ధంగా మార్క్స్ పరిశ్రమలలో పనిచేసేందుకు స్త్రీలు అధికసంఖ్యలో ముందుకు రావాలని, మహిళా కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించే సరియైన చట్టాలను చేయాలని (ఉదాహరణకు రాత్రిపూట పనిని నిషేధించాలని) పురుష కార్మికులకు మహిళా కార్మికులకు సమాన ట్రేడ్‌యూనియన్ హక్కులు వుండాలని స్పష్టం చేశారు. ట్రేడ్‌యూనియన్‌లో పురుష కార్మికులకు మహిళా కార్మికులకు సమాన హక్కులుండాలని మార్క్స్ మార్గదర్శకత్వంలో మొదటి ఇంటర్నేషనల్ ప్రకటించింది. అప్పటినుండి ట్రేడ్‌యూనియన్లు మహిళా కార్మికుల పేర్లను నమోదు చేసుకోవడం ప్రారంభించాయి. శ్రామికవర్గం మహిళల హక్కుల సమస్యలపై పోరాటాలుప్రారంభించాయి. అప్పటి నుండి ఫ్రాన్స్, ఇంగ్లాండ్, జర్మనీ లాంటి యూరప్ దేశాలలోని మహిళా కార్మికులు ట్రేడ్ యూనియన్లలో చేరి నిర్మాణ యుతంగా పనిచేయడం ప్రారంభించారు. లయన్స్ సిల్క్ ఫ్యాక్టరీలలో పనిచేసే 8 వేలమంది మహిళా కార్మికులు సమ్మె ప్రకటించి మొదటి ఇంటర్నేషనల్‌లో చేరిపోయారు. జర్మనీదేశపు బట్టల కర్మాగారాలలో పనిచేసే మహిళా కార్మికులు శ్రామికవర్గ ఉద్యమంలో అగ్రభాగాన వున్నారు.

1871నాటి చారిత్రక పారిస్ కమ్యూన్‌లో ఫ్యాక్టరీ కార్మికులు, టైలర్లు, షాపు కీపర్లు, సెలూన్ వర్కర్లు, ఆఫీసు వర్కర్లు, కవులు, లాండ్రీవర్కర్లు, హొటల్ వర్కర్లు, రోజువారీకూలి పనివారు, చేతి వృత్తులవారు, మధ్యతరగతి మేధావులు, కళాకారులు, రచయితలు, విద్యావేత్తలు మొదలగు అన్ని రంగాలకు చెందిన మహిళా కార్మికులు మొత్తంగా విప్లవోద్యమంలో అపూర్వమైన రీతిలో పాల్గొన్నారు. వారిలో చాలామంది ప్రాణత్యాగం చేశారు. 1051 మంది మహిళా ఖైదీలు వార్ కమిటీచే విచారణకు హాజరు పరచబడ్డారు. పురుషులతో కలిసి ఈ వీరోచిత పోరాటంలో పాల్గొన్న అసంఖ్యాకమైన మహిళల పేర్లు చరిత్రలో ఎక్కలేదు.

ఫ్రెంచివిప్లవం (1789) అన్ని సెక్షన్ల ప్రజానీకానికి 'స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం' పిలుపు యివ్వకముందే ఫ్రాన్స్ మహిళలు మహిళల హక్కుల ఉద్యమాన్ని ప్రారంభించారు. 1793లో మానవహక్కుల పత్రం రూపొందింపబడినప్పుడు 'మహిళలకు ఉరికంబాలెక్కే' హక్కు వున్నప్పుడు పార్లమెంట్‌లో ప్రవేశించే హక్కు ఎందుకుండదు? అని మహిళలు ప్రశ్నించారు. ఫ్రెంచి విప్లవం యొక్క వీరోచిత సాంప్రదాయం పారిస్ కమ్యూన్ శ్రామిక మహిళల విప్లవ చైతన్యంతో ఉన్నత దశకు చేరుకొన్నది. శ్రామిక మహిళలు మొట్టమొదటి సారిగా నిర్మాణయుతంగా రాజకీయ ఉద్యమంలో పాల్గొన్న సంఘటన అది. వర్గచైతన్యం, శాస్త్రీయ సోషలిజం యొక్క భావనలు శ్రామిక మహిళల్లో వ్యాపించ నారంభించాయి. వివిధ దేశాల శ్రామిక మహిళలు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడం ప్రారంభించారు.

శ్రామికవర్గం యొక్క ట్రేడ్‌యూనియన్ ఉద్యమాలతో పాటు శ్రామికమహిళల ప్రత్యేక డిమాండ్ల కొరకు ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.

ఈకాలంలోనే ప్రముఖ జర్మనీ కమ్యూనిస్టు నాయకురాలు, క్లారా ఎయిసనర్ జెట్కిన్ కార్మిక మహిళలలో సోషలిజం పతాకాన్ని సమున్నతంగా నిలిపింది. ఆమె మార్క్స్ కుమార్తె లారా లఫార్గ్‌తో కలిసి 1882లో పారిస్ వచ్చారు. పారిస్‌లోని శ్రామిక మహిళలను సోషలిజం కొరకు నిర్మాణయుతంగా సంఘటిత పరచడం ప్రారంభించారు. ఆమె తరచుగా జర్మనీవెళ్ళి శ్రామిక మహిళా ఉద్యమానికి సహకరించేవారు. అప్పటికే యూరపులో మార్క్సిస్టు సిద్ధాంతం ప్రజాదరణ పొందింది. 1883లో జ్యూరిచ్‌లో అంతర్జాతీయ సోషలిస్టు కార్మికుల సదస్సు సందర్భంగా కలిసి పనిచేయడం వలన ఆమెకు ఎంగెల్స్ ,బెబెల్‌తో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. ఆమెకు వారి సహాయ సహకారాలు పొందే అవకాశం లభించింది. ఎంగెల్స్ యొక్క 'కుటుంబ, వ్యక్తిగత ఆస్తి రాజ్యాంగం పుట్టుపూర్వోత్తరాలు' కుటుంబంపై మానవ సమాజంయొక్క అభివృద్ధి సిద్ధాంతపరమైన అవగాహన కలిగించడమే గాక మహిళా విమోచనకు స్పష్టమైన మార్గాన్ని చూపింది.

మార్క్స్, ఎంగెల్స్‌లతో సన్నిహితంగా కలిసి పనిచేసిన ఆగస్ట్‌బెబెల్ 'మహిళలు - సోషలిజం' 'గతంలో వర్తమానంలో భవిష్యత్తులో మహిళలు' అనే గొప్ప గ్రంథాలు వ్రాశారు. సమాజంలో స్త్రీల స్థానం పురుషులకంటే తక్కువదని, అది స్వాభావికమని, మార్చరానిదని చెప్పే బూర్జువా సిద్ధాంతాన్ని బెబెల్ సవాలు చేశారు. స్త్రీలకు పురుషులతో సమానమైన స్థానాన్ని కల్పించే సోషలిస్టు సిద్ధాంతాన్ని ఎలుగెత్తి చాటాడు. 'అణచివేతకు గురయ్యేవారు అణచివేసేవారిపై ఆర్థికంగా ఆధారపడి వుండడమే అణచివేతకు మూలకారణం. సమాజంలో స్త్రీలస్థితి గతంలో యిలా వున్నది. ఇప్పటికీ కొనసాగుతున్నది". అని వివరించాడు.

ఎంగెల్స్ బెబెల్ రచనలను మహిళా కార్మికులు విస్తృతంగా అధ్యయనం చేశారు. అవి వారికి ఉత్తేజాన్ని యిచ్చాయి. క్లారా జట్కిన్ భావాలు ఎంగెల్స్‌ల ప్రభావంచే రూపుదిద్దుకొన్నాయి. ఈ భావాలు ఆమెను నిజమైన కమ్యూనిస్టు నాయకురాలిని చేశాయి. 1889లో పారిస్‌లో రెండవ ఇంటర్నేషనల్‌లో స్త్రీ పురుషులకు సమాన హక్కుల సమస్య అంతర్జాతీయ వేదికపై ప్రస్తావించబడింది. సమస్యని సదస్సు విపులంగా చర్చించి ఈ క్రింది తీర్మానం చేసింది." . . . మహిళా కార్మికులకు సమాన హక్కుల ప్రాతిపదికన ట్రేడ్ యూనియన్ రంగంలోనికి తీసికొని వచ్చే బాధ్యత పురుషకార్మికులపై వున్నది. జాతి, లింగ భేదాల వివక్షతల కతీతంగా సూత్రరీత్యా సమానమైన పనికి సమానమైన వేతనాన్ని డిమాండ్ చేయాలి".

సదస్సులోని జర్మనీ ప్రతినిధులు మహిళా కార్మికుల ఆందోళనా కార్యక్రమాలను రూపొందించేందుకు 'మహిళా ఆందోళనా కమీషన్' స్థాపించారు. కొంత కాలం తరువాత సోషల్ డెమొక్రాట్లు మహిళల పత్రిక 'శ్రామిక మహిళ' పేరును 'సమానత్వం'గా మార్చారు. క్లారా జట్కిన్ ఆ పత్రిక సంపాదకురాలుగా 25 సంవత్సరాలు పనిచేశారు. ఈ పత్రిక ప్రచార సాధనంగాను శ్రామిక మహిళల్ని నిర్మాణంలోనికి తీసికొనిరావటంలోను ప్రముఖ పాత్ర నిర్వహించింది. ఈ పత్రిక శ్రామిక మహిళల విప్లవోద్యమాన్ని బూర్జువా ఫెమినిజంతో పోల్చి ఫెమినిజాన్ని, దాని సంస్కరణల బండారాన్ని బహిర్గతం చేస్తూ చాలా వ్యాసాలు ప్రచురించింది. 1899లో సోషల్ డెమొక్రటిక్‌పార్టీ కార్యక్రమంలో మహిళలకు ఓటు హక్కు డిమాండ్ చేర్చబడింది. మహిళల ఓటు హక్కు ఉద్యమానికి క్లారాజట్కిన్ నాయకత్వం వహించారు. 1902 నుండి 1910 వరకు జరిగిన ఆరు సోషలిస్టు సదస్సులు కూడా మహిళలకు ఓటు హక్కు కావాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేశాయి.

మొదటి అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సదస్సు 1907లో జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగింది. వివిధ దేశాలలోని శ్రామిక మహిళా సంఘాలను సమన్వయ పరచేందుకు 15 దేశాలకు చెందిన 59 మంది మహిళలతో ఒక సమన్వయ సంఘం

ఏర్పాటు చేయబడింది. కొత్తగా ఏర్పడిన శ్రామిక మహిళా సంఘానికి కార్లా జట్కిన్ సెక్రటరీగా ఎన్నికయింది. రెండవ ఇంటర్నేషనల్‌కు అనుబంధంగా వున్న 'సోషలిస్టు మహిళ'కు 'సమానత్వం' అనే పత్రిక అధికార వాణిగా ప్రకటించబడింది. మహిళల ఓటు హక్కు విషయంలో ఆస్ట్రేలియా జర్మన్ సోషల్ డెమొక్రాట్ల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. పురుషులందరికీ ఓటు హక్కు కావాలని చేసే పోరాటంలో స్త్రీల ఓటు హక్కుకై పట్టుపట్టడం ప్రయోజనకారి కాదని ఆస్ట్రియన్లు వాదించారు. క్లారాజట్కిన్ నాయకత్వం వహించిన జర్మన్ పక్షం వాదన నెగ్గింది. ఈ స్టట్ గార్ట్ సదస్సుపై లెనిన్ పరిశీలనలు ఆసక్తికరంగా వున్నాయి. "మహిళల ఓటు హక్కుపై తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. మధ్య తరగతికి చెందిన ఒక ఇంగ్లీషు మహిళ మాత్రం ఓటుహక్కు మహిళలందరికీగాక ఆస్తిగలవారికి పరిమితం చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను సదస్సు త్రోసిపుచ్చింది. మహిళా హక్కులకు అనుకూలంగా గాక శ్రామికులకు అనుకూలంగా ఓటు హక్కు కావాలని సదస్సు తీర్మానించింది. మహిళల ఓటు హక్కు కొరకు చేసే ప్రచారంలో సోషలిజాన్ని స్త్రీ పురుషుల సమాన హక్కుల్ని వక్రీకరించకుండా నిలబెట్టాలని సదస్సు గుర్తించింది."

రెండవ అంతర్జాతీయ మహిళా సదస్సు 1910లో డెన్మార్క్‌లోని కోపెన్‌హెగన్‌లో నిర్వహింపబడింది. అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సంస్థకి క్లారాజట్కిన్ సెక్రటరీగా తిరిగి ఎన్నుకొనబడింది. ఈ సదస్సులో మహిళల ఓటుహక్కు పునరుద్ఘాటించబడింది. అన్ని దేశాల సోషలిస్టు మహిళలు ఆయా దేశాల వర్గ చైతన్యం గల రాజకీయ ట్రేడ్ యూనియన్ సంస్థలు ఆమోదంతో సంవత్సరంలో ఒకరోజును మహిళా దినంగా పాటించాలని, అలా పాటించడం మహిళలు ఓటుహక్కు సాధించేందుకు దోహదపడాలని సదస్సు ప్రతిపాదించింది.

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినంగా మార్చి 8 ఎంపిక చేయబడింది. మార్చి 8కి చారిత్రక ప్రాధాన్యత వున్నది. అమెరికాలోని న్యూయార్క్ నగరానికి చెందిన నీడిల్ ట్రేడ్‌కి చెందిన మహిళా కార్మికులు 1908 మార్చి 8న వారి యితర డిమాండ్లతో పాటు మహిళలకు ఓటు హక్కును డిమాండ్ చేశారు. న్యూయార్క్ నగరానికి చెందిన మహిళా కార్మికుల వీరోచిత ఉద్యమ సాంప్రదాయాన్ని నిలబెట్టేందుకు అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సదస్సు మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినంగా ప్రకటించింది. ఆ తరువాత 1911 సంవత్సరంలో మొదటి అంతర్జాతీయ మహిళా దినం చాలాచోట్ల పాటించబడింది.

అప్పటి నుండి అంతర్జాతీయ మహిళా దినమైన మార్చి 8 యొక్క వీరోచిత సాంప్రదాయాన్ని ప్రపంచవ్యాప్తంగా గల లక్షలాది మహిళా కార్మికులు ముందుకు తీసుకొని పోయారు. మహిళలకు సమాన హక్కులకి, మహిళా విముక్తికి మార్చి 8 సంకేతంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని సెక్షన్ల మహిళలు మార్చి 8ని మహిళా

దినంగా పాటిస్తున్నారు.

మహిళలు చేపట్టిన చాలా ఉద్యమాలు మార్చి 8న జరిగాయి. ఉదాహరణకు 1917 మార్చి 8న రష్యాలోని పెట్రోగ్రాడ్ (లెనిన్ గ్రాడ్)లో జార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా శ్రామిక మహిళలు సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించారు. 1936 మార్చి 8న ఫాసిస్టు ఫ్రాంకోకి వ్యతిరేకంగా మాడ్రిడ్ నగరాన్ని ఊపివేసే విధంగా 80 వేల మందితో లాపాష నారియా(డొలోరెస్ ఇబారురి) ప్రదర్శన నిర్వహించింది. 1950 మార్చి 8న 3 లక్షల మంది మహిళలు నిరాయుధీకరణ, శాంతిని డిమాండ్ చేస్తూ పశ్చిమజర్మనీ ఛాన్సలర్ అడెనార్‌కి కార్డులు పోస్టు చేశారు. 50 వేల మంది వస్త్ర పరిశ్రమికి చెందిన ఇరాక్ మహిళా కార్మికులు చమురు పరిశ్రమని జాతీయం చేయమని డిమాండ్ చేస్తూ చారిత్రాత్మకమైన ఉద్యమాన్ని ప్రారంభించారు. 20వ శతాబ్దంలో వివిధదేశాల శ్రామిక మహిళలు చారిత్రాత్మకమైన అంతర్జాతీయ మహిళా దినాన్ని సమాన హక్కుల దినంగా, మాతా శిశు సంరక్షణ దినంగా, ప్రపంచ శాంతి దినంగా పాటిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినంగా పాటింపబడే మార్చి 8 ప్రపంచ కార్మిక ఉద్యమంలో భాగంగా పరిగణింపబడుతున్నది. 1917 రష్యా అక్టోబర్ విప్లవం తరువాత కొత్తగా విముక్తి చెందిన మహిళలు మార్చి 8ని వారి స్వేచ్ఛా స్వాతంత్రాలకు సంకేతంగా పరిగణిస్తున్నారు. లెనిన్, స్టాలిన్‌లు కూడా ప్రపంచ వ్యాప్తంగా మహిళల విమోచన కొరకు సూచనలిచ్చేందుకు ఈ దినాన్నే ఎంపిక చేసుకొన్నారు.

1918 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా లెనిన్ యిలా చెప్పారు. "మహిళలను విస్మరిస్తే మొత్తం ప్రజానీకాన్ని రాజకీయాలలోకి రప్పించడం అసాధ్యం. పెట్టుబడిదారీ విధానంలో మానవజాతిలో సగభాగమైన స్త్రీలు రెండు రకాల దోపిడీకి గురవుతున్నారు. కార్మిక మహిళలు, వ్యవసాయ కార్మిక మహిళలు పెట్టుబడిచే అణచివేయబడుతున్నారు. అంతేగాక చాలా ప్రజాస్వామ్యయుతమైనదిగా భావించబడే బూర్జువా సమాజంలో మహిళల స్థానం చాలా న్యూనత అవమానాలకు గురయ్యేదే. కారణం పురుషులతో సమానత్వాన్ని చట్టం తిరస్కరిస్తున్నది. మహిళలు ఇంటిలో కూడా బానిసలు. వారు వంట ఇంటికి పరిమితం చేయబడి సమాజానికి దూరం చేయబడుతున్నారు. ప్రపంచంలో ఏ పార్టీ ఏ విప్లవం సాహింసించని విధంగా సోవియట్ బోల్షివిక్ విప్లవం మహిళల అణచివేతకు గల మూలకారణాన్ని కనుగొని దానికి వ్యతిరేకంగా పోరాడింది.

అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా 1925లో స్టాలిన్ యిలా అన్నారు. "కార్మిక, రైతాంగ మహిళల్ని శ్రామికవర్గ రిజర్వు నుండి విముక్తి ఉద్యమం యొక్క చురుకైనా సైన్యంగా మార్చుకొనేందుకు అంతర్జాతీయ మహిళా దినం ఒక సాధనం".

రెండవ ప్రపంచయుద్ధం తరువాత 1949 మార్చి 8న సోవియట్ యూనియన్

కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ ఒక ప్రకటనలో యిలా పేర్కొన్నది. "ఇంతకంటే మెరుగైనా జీవితాల కొరకు, సోషలిజం-ప్రజాస్వామ్యం కొరకు, ప్రపంచవ్యాప్తంగా మహిళలు సాగించే పోరాటాలకు సోవియట్ సాధించిన ప్రయోజనాలు, సోవియట్ సమానహక్కులు, రాజకీయంగా వారి పెరుగుదల ప్రోత్సాహకాలుగా ఉపకరిస్తాయి."

ఆ విధంగా అంతర్జాతీయ మహిళా దినం యొక్క సత్సాంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1960లో అంతర్జాతీయ మహిళా దినం యొక్క 50వ వార్షికోత్సవ స్వర్ణోత్సవం ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య మహిళా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొనబడింది. అంతర్జాతీయ మహిళాదినం సోషలిస్టు దేశాలలోనేగాక పెట్టుబడిదారీ దేశాలలో కూడా జరుపుకొనబడుతున్నది. మహిళల హక్కులకు అది విశ్వవ్యాప్త సంకేతంగా గుర్తింపబడుతున్నది.

రష్యా విప్లవానికి మద్దతుగా సార్వత్రిక సమ్మె సాగించమని జర్మనీ అంతటా, ప్రత్యేకించి శ్రామిక మహిళలలో 1905-1906లో రోజాలక్జంబర్గ్‌తో కలిసి క్లారాజెట్కిన్ విస్తృతంగా ప్రచారం సాగించారు. జర్మన్ సామ్రాజ్యవాదానికి సోషల్ డెమోక్రాట్లకు వ్యతిరేకంగా వారు పోరాటాన్ని నడిపారు. మొదటి ప్రపంచయుద్ధం చెలరేగే వరకు మిలటరీ విధానానికి, సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా మహిళల్ని ఆకట్టుకొనే విధంగా క్లారా జట్కిన్ 'సమానత్వం' అనే పత్రిక నడిపింది. యుద్ధాన్ని కొనితెచ్చే వారికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసేందుకు స్విట్జర్లాండులోని చెర్నేలో మహిళా సదస్సుల ఏర్పాటుకు చొరవ తీసుకొన్నది. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, రష్యా, హాలండ్, స్విట్జర్లాండ్ ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. శాంతికొరకు, స్వేచ్ఛ కొరకు అంతర్జాతీయ మహిళా సమాఖ్య ఏర్పాటు చేయబడింది" యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ఈ సదస్సు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. శ్రామిక మహిళలకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రణాళిక విడుదల చేయబడింది.

"మీ భర్తలెక్కడున్నారు? మీ కొడుకులెక్కడున్నారు? లక్షలాది మంది యుద్ధానికి బలయ్యారు. కాళ్లుపోయి, కళ్ళుపోయి, చేతులుపోయి పలురకాలుగా వికలాంగులై ఆసుపత్రులలో చావుబ్రతుకుల మధ్య ఊగిసలాడుతున్నారు. ...ఈ యుద్ధం వలన ఎవరు ప్రయోజనం పొందుతున్నారు? వ్రేళ్లమీద లెక్కించదగినంత కొద్దిమంది ఎవరు వారు? తుపాకులు తూటాలు తయారుచేయించేవారు, యుద్ధ నౌకల యజమానులు, ఓడరేవుల యజమానులు, మిలటరీ ఉత్పత్తులు చేయించేవారు.... కార్మికులు ఈ యుద్ధం వలన పొందే ప్రయోజనమేమీ లేదు. వారు సర్వస్వాన్ని కోల్పోతున్నారు. కాబట్టి యుద్ధాన్ని నిరసించండి. సోషలిజం కొరకు పురోగమించండి".

మొదటి ప్రపంచయుద్ధ కాలంలోనే రష్యా లెనిన్ నాయకత్వంలో 1917 అక్టోబర్ విప్లవాన్ని విజయవంతం చేసుకొన్నది. కార్మికవర్గంతో పాటు అణచివేయబడిన

మహిళల విముక్తికి అది సరియైన మార్గాన్ని చూపింది. లెనిన్ యిలా చెప్పాడు. "మహిళలకు పూర్తి స్వేచ్ఛను సాధించకుండా కార్మికవర్గం పూర్తిస్వేచ్ఛను సాధించలేదు." సోవియట్ రష్యాలో చూపబడిన మహిళా విమోచన మార్గం ప్రపంచవ్యాప్తంగా నూతన చైతన్యాన్ని అందజేసింది.

కాని కొన్ని దేశాలలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా వున్నది. జర్మనీలో రోజా లక్జంబర్గ్, కారల్‌లీబ్‌నిచ్ 1919 జనవరి 15న హత్య చేయబడ్డారు. తీవ్ర సంక్షోభాంతికి గురయిన క్లారా జట్కిన్ యిలా వ్రాశారు "నిర్బంధం తరువాత రోజా లక్జుంబర్గ్ లీబ్‌నిచ్‌లు చాలా పిరికితనంగా మోసపూరితంగా హత్య చేయబడ్డారు. జర్మన్లు వారి ఉన్నతమైన సంస్కృతిని గురించి, వారి జాతి ఔన్నత్యాన్ని గురించి అహంభావపూరితంగా చెప్పుకొంటారు. కాని రోజాలక్జంబర్గ్ అమానుషమైన హత్య జర్మన్ సంస్కృతిపై చెరిగిపోని ముద్రగా కలకాలం వుంటుంది. కారల్ లీబ్‌నిచ్, రోజా లక్జుంబర్గ్‌లు వదిలవెళ్ళిన కార్యక్రమాలను కార్మికవర్గం ముందుకు తీసుకొని వెళుతుంది. హత్యకు గురయిన త్యాగధనులు మన హృదయాలలో సజీవంగా కలకాలం వుంటారు. భవిష్యత్ విజేతలు వారే. వారి చితాభస్మం నుండి వేలకొలది వీరులు పుడతారు. పగతీర్చుకొంటారు. విప్లవాన్ని విజయవంతం చేస్తారు".

ఆ విధంగా విప్లవజ్వాల విస్తరించింది. కార్మిక విమోచనోద్యమంతో పాటు మహిళా విమోచనోద్యమం కూడా పురోగమించాలి. పీడిత మహిళల విమోచన కొరకు వారిని సంఘటిత పరచే విప్లవ కర్తవ్యంలో కార్మికవర్గం అలసత్వం వహించలేదు.

అక్టోబర్ విప్లవం తరువాత క్లారా జట్కిన్ లెనిన్, రష్యాలో కలిశారు. "కామ్రేడ్ లెనిన్ బహుళ సమస్యలపై తరచుగా నాతో మాట్లాడేవారు" అని ఆమె వ్రాసుకొన్నారు. 1920లో లెనిన్ క్రెమ్లిన్‌లో తనతో మాట్లాడుతూ యిలా చెప్పారని ఆమె వ్రాశారు. " మనం సిద్ధాంత పునాదిపై బలమైన అంతర్జాతీయ ఉద్యమాన్ని నిర్మించాలి. మార్క్సిస్టు సిద్ధాంతంలో సంబంధం లేని ఉద్యమానికి స్త్రీల ప్రయోజనాలను పరిరక్షించే ఆచరణ ఉండదు. ఈ సమస్యపై మన కమ్యూనిస్టులకు సిద్ధాంతం యెడల చాలా స్పష్టత అవసరం. మనకు యితర పార్టీలకు స్పష్టమైన తేడా అవసరం. దురదృష్టవశాత్తు మన రెండవ అంతర్జాతీయ సదస్సు ఈ సమస్యపై చర్చించలేదు. సమస్య ప్రస్తావనకు వచ్చింది గాని ఏ నిర్ణయమూ చేయబడలేదు. కమిటీ తీర్మానాలను రూపొందించలేదు. నీవు వారికి సహకరించాలి.

కార్మికవర్గం చొరవతో సోషలిస్టు సిద్ధాంతం మార్గదర్శకత్వంలో అంతర్జాతీయ మహిళా విమోచన ఉద్యమం యొక్క ఆరంభం, సాధించిన ప్రగతి అది. ఇక బూర్జువా నాయకత్వంలో ఉద్యమాలు ఎలా సాగాయో పరిశీలిద్దాం.

యూరపులోను అమెరికాలోను 19వ శతాబ్దపు పారిశ్రామిక విప్లవం తనతో పాటు

గొప్ప చైతన్యాన్ని తీసుకొని వచ్చింది. అమెరికా స్వాతంత్ర్యం (1776) తరువాత 'స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం' - నినాదంతో ఫ్రెంచి విప్లవం (1789) వచ్చింది. దానితోపాటు 18వ శతాబ్దం చివరలో చారిత్రాత్మకమైన పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఈ పూర్వరంగంలో యూరపులో బూర్జువా పునరుజ్జీవన ఉద్యమాలు హేతుబద్ధమైన ఆలోచన ప్రారంభమయ్యాయి. గోథే, షిల్లర్, కాంట్, హెగెల్, డార్విన్, మిల్, బెంథామ్, స్పెన్సర్, హక్స్‌లీ లాంటి ప్రముఖులతో శాస్త్రీయ విజ్ఞానం, నూతన సంస్కృతి వెల్లివిరిశాయి. ఆడమ్‌స్మిత్ జాతుల సంపద 1776లో వెలువడింది. అలాగే జాన్ స్టూవర్ట్ మిల్ యొక్క రాజకీయ అర్థశాస్త్రం (1848), స్వేచ్ఛ(1859), మహిళల దాస్యము(1869), ఛార్లెస్ డార్విన్‌యొక్క పరిణామవాదం (1859) యుగచైతన్యాన్ని మేల్కొలిపాయి. పునర్వికాస ఉద్యమం, మానవతా వాదము, హేతుబద్ధమైన ఆలోచన స్ఫూర్తి, బ్లేక్ బరన్స్, కాల్‌రిడ్జ్, వర్డ్స్‌వర్త్, షెల్లీ, కీట్స్,బైరన్ వగైరాల సాహిత్యంలో ప్రతిబింబించాయి. బూర్జువా పునర్వికాసం యొక్క పై స్థాయిగా గతితార్కిక చారిత్రక భౌతికవాదం అభివృద్ధి చెందింది. మార్క్స్, ఎంగెల్స్‌ల కమ్యూనిస్టు ప్రణాళిక 1848లో వెలువడింది. పెట్టుబడి మొదటి వాల్యూం 1867లోను, ఎంగెల్సు యొక్క 'కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగం పుట్టు పూర్వోత్తరాలు' 1884లోను, ఇంగ్లాండులోని శ్రామికవర్గం స్థితిగతులు 1845లోను వెలువడ్డాయి. ఆ విధంగా 19వ శతాబ్దం మధ్యభాగంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చాలా ఉన్నతమైన స్థితికి చేరుకొన్నదశలో సోషలిజం భావన అభివృద్ధి చెందింది.

మార్క్స్, ఎంగెల్స్‌లు తమ కమ్యూనిస్టు ప్రణాళికలో పేర్కొన్నట్లు బూర్జువాలు చారిత్రకంగా చాలా విప్లవాత్మకమైన పాత్రను నిర్వహించారు. సాంప్రదాయబద్ధమైన ఫ్యూడల్ సంబంధాలకు సామాజిక విధానాన్ని సవాలు చేశారు. ఫ్యూడల్, పితృస్వామిక, యితర సాధారణ సంబంధాలను సవాలు చేశారు.

బూర్జువా పునర్వికాస ఉద్యమంగా వీచిన కొత్త గాలితో యూరప్‌లో మానవ (మొత్తం స్త్రీల, పురుషుల) హక్కుల సమస్య ముందుకు వచ్చింది. స్త్రీవిద్య, మహిళాహక్కులు, స్త్రీలకు సామాజికి స్వేచ్ఛలకు సంబంధించిన ఉద్యమాలలో ఇంగ్లండ్ అగ్రభాగాన వున్నది. 1830 సంవత్సరపు ఛార్టిస్టు ఉద్యమంలో చాలామంది మహిళలు పాల్గొన్నారు. అప్పటి నుండి స్త్రీవిద్య, వారి హక్కుల సమస్యలు సామాజిక సంచలనాన్ని సృష్టించాయి. 1836 సంస్కరణబిల్లులో స్త్రీ విద్య ఒక ముఖ్యమైన అంశం. బానిసల వ్యాపారాన్ని నిషేధించే బిల్లు 1833లో ఆమోదం పొందింది. ఈ అభివృద్ధి కరమైన చర్యలు సామాజిక చైతన్యాన్ని పెంచాయి. జాన్ స్టూవర్ట్‌మిల్ పార్లమెంట్ సభ్యునిగా స్త్రీలకు పురుషులతో సమానహక్కులు కావాలని వాదించాడు.

ఆయన 'దాస్యంలో స్త్రీలు' అనే తన ప్రఖ్యాత గ్రంథంలో చట్టపరంగా పురుషుల అధీనంలో స్త్రీలు వుండాలనడం తప్పని, పురుషులతో సమానస్థాయి స్త్రీకి వుండటం అవసరమని హేతబద్ధంగా నిరూపించాడు. ఒక శతాబ్దకాలం పోరాటం సాగించి స్త్రీలు ఓటుహక్కు సాధించుకొనగలిగారు.

అప్పటివరకు మహిళా ఉద్యమంలో మహిళకు ఓటుహక్కు సమస్య ప్రధానమైనదిగా వుండేది. మొదటిసారిగా ఓటుహక్కును కోరిన షెఫ్ఫీల్ అసోసియేషన్‌గా పేర్కొనబడిన మహిళల బృందం తన మొదటి సదస్సును 1851లో జరుపుకొన్నది.

కాని వాస్తవంగా మహిళల ఓటుహక్కు సమస్య అంతకు చాలాముందే ప్రస్తావించబడింది. 18వ శతాబ్దంలో మేరీగాడ్విన్ రచనలైన 'కుమార్తె చదువుపై అభిప్రాయాలు', 'మహిళల హక్కులు' అనే గ్రంథాలు ప్రచురింపబడిన తరువాత మహిళల హక్కుల సమస్య ఇంగ్లండ్‌లో సంచలనాన్ని సృష్టించింది. మేరీ గాడ్విన్ తరువాత 3 దశాబ్దాలకు 1825లో విలియం థాంప్సన్ మహిళల ఓటుహక్కు కొరకే గాక యితర హక్కుల కొరకు కూడా మిసెస్ వీలర్‌తో కలిసి విస్తృత ప్రచారం యిచ్చారు.

కాని మహిళల ఓటు హక్కు సమస్య అప్పుడు అంతగా ప్రజాదరణ పొందలేదు. 1857లో ఇంగ్లాండులో 'వివాహం విడాకుల చట్టం' ఆమోదం పొందింది. వివాహిత స్త్రీల ఆస్తి కొరకు బిల్లు 1855లో ప్రవేశపెట్టబడింది. కాని అప్పుడది తిరస్కరింపబడింది. అది 1882లో ఆమోదం పొందింది. 1860 దశాబ్దం చివరలో లిడియాబెకర్, మేరీ కార్పెంటర్ మొదలైన వారు స్త్రీల ఓటు హక్కు కొరకు ఉద్యమాలు నడిపేందుకు చొరవతీసుకొన్నారు. లిడియాబెకర్ 'మాంచెస్టర్ మహిళా ఓటు హక్కు సంఘాన్ని' ఏర్పరచింది. స్త్రీల ఓటుహక్కుకి ప్రచారం యిచ్చేందుకు లిడియాబెకర్ సంపాదకత్వాన ఒక పత్రిక నడిపారు. జాతీయ ఓటు హక్కు సంఘం మహిళా సంఘం, చర్చిసంఘం-లాంటి మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. వారి ఉద్యమాల ఫలితంగా 1869లో పన్ను చెల్లించే స్త్రీలకు మునిసిపల్ ఎన్నికలలో ఓటుహక్కు కల్పించబడింది. 1875లో స్త్రీలకు పేదలకు చట్టపరమైన న్యాయాన్ని సంరక్షిస్తూ సేవ చేసేందుకు అర్హత లభించింది. మహిళలకు ఓటు హక్కు సాధించడానికి ఏర్పడిన సంఘం శ్రీమతి హెన్రీ ఫాసెట్ నాయకత్వంలో ప్రారంభమయింది. ఓటుహక్కుకొరకు ఏర్పడిన మహిళా ఉద్యమాలు ప్రజాభిప్రాయాన్ని తమ కనుకూలంగా మలచుకొంటూ క్రమంగా బలపడ్డాయి. 1897లో స్త్రీల ఓటు హక్కు బిల్లు ప్రతిపాదించబడింది. కాని దురదృష్టవశాత్తు విఫలమయింది.

ఈ మధ్యకాలంలో బ్రిటిషు లేబర్ పార్టీ సభ్యుడు ఫేబియన్ సొసైటీ సభ్యుడు అయిన రిచర్డ్ ఫంకూర్, ఆయన భార్య ఎమిలిన్ ఫంకూర్ స్త్రీల ఓటు హక్కు సంఘాన్ని నెలకొల్పారు. కాని అది కొద్ది సంవత్సరాలు మాత్రమే పని చేసింది. ఎమిలిన్ ఫంకూర్

1903లో మహిళల కొరకు ఒక సంఘాన్ని స్థాపించి ఓటు హక్కుకొరకు ఉద్యమాలునడిపారు. ఆమె కుమార్తెలు క్రిస్టబెల్ ఫంకూర్ సిల్వియా ఫంకూర్ ఉద్యమాలలో పని చేశారు. 20వ శతాబ్దం ప్రారంభానికి అంటే మొదటి దశాబ్దం నాటికి ఇంగ్లాండులో స్త్రీల ఓటు హక్కు కొరకు పనిచేస్తున్న ఉద్యమం విస్తృతంగా ప్రజల దృష్టిని ఆకర్షించింది. 1914లో ఓటు హక్కు కొరకు ఉద్యమాలు చేపడుతున్న సంఘాలు లండన్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శనలు నిర్వహించాయి. ఈ ఉద్యమాలు కొంత వరకు ఎదిగినప్పటికీ వీటికి శాస్త్రీయ అవగాహన సిద్ధాంత పునాది లేని కారణంగా ఇవి కేవలం మహిళా ఉద్యమాలుగాను, కొన్ని సందర్భాలలో పురుషులకు వ్యతిరేకంగా చేపట్టే ఉద్యమాలు రూపుదాల్చాయి. అలాగని ఈ ఉద్యమాలు ఏ ప్రయోజనాలను సాధించలేదని కాదు.

ఇంగ్లాండు మహిళలు పురుషులతో సమానంగా ఓటు చేసే హక్కు 1928 వరకు సాధించలేకపోయారు. 1918లో స్త్రీలకు ఓటు హక్కు సూత్రరీత్యా ఆమోదింపబడింది. 30 సంవత్సరాల వయస్సుగల ఇంటి యజమానులకు యజమానుల భార్యలకు ఓటు హక్కు కల్పించబడింది. ఇంగ్లాండులో ఈ పరిణామాలతోపాటు ఐరిస్ ఓటు హక్కు ఉద్యమాన్ని కూడా పరిశీలించవచ్చు. అనీబిసెంట్, మార్గరెట్ సోదరీమణులు ఓటు హక్కు ఉద్యమానికి నాయకురాండ్రు. ఆ తరువాతవారు భారతదేశానికి వచ్చి స్వాతంత్ర్య పోరాటంలోను మహిళా ఉద్యమాల్లోను పాల్గొన్నారు. సుదీర్ఘ పోరాటం తరువాత ఇంగ్లాండ్‌లో మహిళలు 1928లో ఓటుహక్కు సాధించగలిగారు. స్త్రీలు ఐస్‌లాండ్‌లో 1915లోను ఫిన్‌లాండ్‌లో 1906లోను డెన్మార్క్‌లో 1915లోను, న్యూజిలాండ్‌లో 1893లోను, ఆస్ట్రేలియాలో 1902లోను, జర్మనీ పోలండులలో 1919లోను, యు.ఎస్.ఎస్.ఆర్.లో 1917 లోను, హంగరీ, యు.ఎస్.ఎ.లలో 1920లోను, ఫ్రాన్స్‌లో 1944లోను, ఇటలీలో 1945లోను ఓటు హక్కుసాధించారు.20వ శతాబ్దం పూర్వార్థం ముగిసే నాటికి అభివృద్ధి చెందిన చాలా దేశాలలో స్త్రీలకు ఓటు హక్కు కల్పించబడింది. ఇది సాధారణ రాజకీయ హక్కు అయినప్పటికీ దీనిని సాధించడం స్వల్పమైనదేమీ కాదు. వాస్తవంగా సమాజంలో స్త్రీలు పురుషులకంటే చాలా వెనుకబడి వున్నారు.

స్త్రీలకు విద్య, సంక్షేమం, సామాజిక హక్కుల కొరకు యూరపు అంతటా ఉన్నత వర్గాలకు, మధ్యతరగతికి చెందిన స్త్రీలు ఉద్యమాలు ప్రారంభించారు. 1859లో మహిళల ఉపాధి కొరకు ఒక సంఘం స్థాపించబడింది. ఇది సామాజిక విజ్ఞానాన్ని పెంపొందించే ఒక జాతీయ సంఘానికి అనుసంధానం చేయబడింది. 'విద్యావంతులైన మహిళల వలస సంఘం' అనే సంఘం స్థాపించబడింది. ఇది విద్యావంతులైన మహిళలలో ఆదరణ పొందిన సంఘం. చాలా మంది చదువుకొన్న స్త్రీలు ధార్మిక విద్యాపరమైన సాంఘిక సంస్కరణల కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్త్రీ విద్యకి వసతులు క్రమంగా

పెంచబడ్డాయి. సమాజంలోని పై తరగతికి మధ్య తరగతికి చెందిన స్త్రీలు వారి కుటుంబపు హద్దులు దాటి సాంస్కృతికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు వసతులు కల్పించబడ్డాయి. ఉపాధ్యాయులు, డాక్టర్లు, లాయర్లు, పత్రికా రచయితలు లాంటి పలు వృత్తులలో చేరారు. సమాజంలో క్రింది స్థాయికి చెందిన స్త్రీలు ఉపాధి కొరకు వివిధ పరిశ్రమల నాశ్రయించారు.

అలాంటి మహిళా ఉద్యమాలే జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్‌ లాంటి వివిధ యూరప్ దేశాలలో అభివృద్ధి కాముక ఉదారవాదబూర్జువా నాయకత్వంలో అభివృద్ధి చెందాయి. అమెరికాలో ఈ తరహా మహిళా ఉద్యమాలు అంతకుముందే మొదలయ్యాయి. అమెరికాలో 1830-40 దశాబ్దంలో మహిళల ఓటు హక్కు ఉద్యమం అప్పటి సంస్కరణల ఉద్యమంలో మిళితమై వున్నది.

ప్రపంచ వ్యాప్తంగా బూర్జువా చట్టాలు స్త్రీలకు సమాన హక్కులు యిస్తూ వచ్చాయి. వ్యక్తులందరికీ 'సమాన హక్కులు, స్వేచ్ఛ' అనే భావన 1789 ఫ్రెంచి విప్లవంతో ప్రారంభమయింది. బూర్జువా నీతి నియమాలు సంపూర్ణ మానవతావాదం, బూర్జువాలకు కార్మికులకు ఆస్తి సంబంధమైన సమాన హక్కులు అనే వాదాన్ని అంగీకరిస్తాయి కనుక హేతు బద్ధమైన ఆలోచనకు గుర్తింపు నిస్తాయి. స్త్రీలకు పురుషులతో సమానహక్కుల నంగీకరిస్తాయి. వ్యక్తి స్వేచ్ఛని, వ్యక్తిత్వం స్వేచ్ఛగా అభివృద్ధి చెందడాన్ని బూర్జువా ప్రజాస్వామ్యం సూత్రరీత్యా అంగీకరిస్తుంది. ఫ్యూడలిజంతో పోల్చితే అది అభివృద్ధికరమైన పరిణామం. స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు అనే భావాన్ని పెట్టుబడిదారీ విధానం తలుపులు తెరుస్తుంది. వర్గ సమాజంలో అభివృద్ధి చెందిన దశ పెట్టుబడిదారీ విధానం కనుక సమాజంలోని పలురంగాలలో స్త్రీలు సాధించిన అభివృద్ధిని గుర్తిస్తుంది. సమాజంలో కొద్దిమంది స్త్రీలనైనా సమాజానికి ఉపయుక్తమైన పనిలోనికి రప్పించడం ద్వారాను యితరులలో ఆశలు కల్పించడం ద్వారాను మహిళా విమోచనను అడ్డుకొంటున్న ద్వారాలను తెరుస్తుంది. ఎన్ని అభివృద్ధికరమైన చట్టాలు చేసినప్పటికి పదాడంబరంతో కూడిన ఎన్నివాగ్దానాలు చేసినప్పటికీ మహిళల అణచివేతకు, వివక్షతకు మూలకారణమైన వర్గ దోపిడిపై ఆధారపడి వున్న ప్రజాస్వామ్యం అణచివేయబడిన మొత్తం స్త్రీజాతికి ఎలాంటి ఉపశమనాన్ని కలిగించలేదు. బూర్జువా ప్రజాస్వామ్యంలో మహిళలకు సమానహక్కులు ఆచరణలో సాధ్యపడవు గనుక బూర్జువా నాయకత్వంలోని మహిళా ఉద్యమాలు ఒక దశ తరువాత మహిళలకు సాంఘికంగాను చట్టపరంగాను సమాన హక్కులను ప్రచారం చేసేందుకు పరిమితమై చివరకు నిరాశ నిస్పృహలు మిగులుస్తాయి. అందుకే 1919లో లెనిన్ యిలా చెప్పారు. ".... మాటల్లో బూర్జువా ప్రజాస్వామ్యం సమానత్వాన్ని స్వేచ్ఛనీ వాగ్దానం చేస్తుంది. కాని ఆచరణలో బాగా అభివృద్ధి చెందిన

దానితో సహా ఏ ఒక్క బూర్జువా ప్రజాస్వామ్యం కూడా మానవజాతిలో సగభాగంగా వున్న స్త్రీలకు పురుషులతో చట్టపరమైన సమానత్వాన్ని గాని, పురుషుల అణచివేత, పరిరక్షణల నుండి స్వేచ్ఛగాని ప్రసాదించలేదు. మహిళా విముక్తి కొరకు, పురుషులతో సమానంగా స్త్రీల స్థాయిని పెంచేందుకు అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలు 130 సంవత్సరాలలో సాధించిన దాని కంటే యూరప్ దేశాలలో బాగా వెనుకబడిన దేశాలలో ఒకటైన సోవియట్ యూనియన్ రెండు సంవత్సరాలలోనే సాధించింది".

బూర్జువా నాయకత్వంలోని అంతర్జాతీయ మహిళా ఉద్యమం యొక్క పూర్వరంగం యిది స్థూలంగా 18,19 శతాబ్దాలలో స్త్రీల అభివృద్ధికి సంబంధించి పశ్చిమ దేశాలలో జరిగిన జాగృతి. ఇక ఈ ఉద్యమం భారతీయ సమాజాన్ని ఏ విధంగా ప్రభావితం చేసిందీ పరిశీలిద్దాం.

# 3

# భారత దేశ పునరుజ్జీవం యొక్క పూర్వరంగం

భారత దేశంలో రాజకీయంగా ఎన్ని మార్పులు సంభవించినప్పటికీ చాలా ప్రాచీన కాలం నుండి సామాజిక స్థితి మారకుండా 19వ శతాబ్దం యొక్క మొదటి దశాబ్దం వరకు స్థిరంగా వుండిపోయింది. ఆ సమాజ చక్రానికి చేతి మగ్గం రాట్నం కేంద్ర బిందువులుగా వుండేవి. ప్రాచీన కాలంనుండి భారతీయ శ్రామికుని పనితనంతో కూడిన చేనేత వస్త్రాలను యూరపు దిగుమతి చేసికొనేది. వస్త్రాలకు మారుగా విలువైన లోహాలను భారతీయులు స్వీకరించేవారు. లోహాలకు పనితనంతో వన్నె చిన్నెలు నగిషీలు చెక్కేవాడు కంసాలి. కాని బ్రిటిష్ దురాక్రమణ దారులు భారత దేశంలోని చేమగ్గాన్ని, రాట్నాన్ని ధ్వంసం చేశారు. భారత దేశంలోని ప్రత్తి ఇంగ్లాండుకి తరలించబడింది. భారత దేశానికి భారత దేశపుబట్టలు యూరపు మార్కెట్టునుండి రావడం ప్రారంభమయింది. వస్త్రాలకు కాణాచి అయిన భారత దేశంలో విదేశీ బట్టలు గుట్టలుగా పోగుబడ్డాయి. బ్రిటిషు వారి ఆవిరి యంత్రం, సైన్సు భారతదేశ స్వరూపాన్ని మార్చివేసింది. వ్యవసాయానికి పరిశ్రమలకి మధ్యవుండే సంబంధాన్ని ధ్వంసం చేసింది. (భారత దేశంలో బ్రిటిషు పాలన-మార్క్స్)

18వ శతాబ్దం మధ్యలో భారతదేశంలో సామాజిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక విధానంపై ఆధారపడి వున్నది. గ్రామీణ ఆర్థిక విధానంలో వ్యవసాయం, కుటీర పరిశ్రమలు సమన్వయ పరచబడి వున్నవి. సామాజిక వ్యవస్థపై మధ్య యుగాల నాటి ఫ్యూడల్ ప్రభావం ప్రధానంగా వున్నది.

భారత దేశంలోని యిలాంటి మధ్యయుగాల నాటి ఫ్యూడల్ సమాజంలో స్త్రీలపై అణచివేత, పీడన చాలా తీవ్ర స్థాయిలో సాగుతుండేది. ప్రాచీన భారతదేశంలో వేద యుగంలో ఆర్యుల కాలం నాడు బౌద్ధ, ముస్లిం సాంప్రదాయాల్లో, మను ధర్మ శాసన కాలం లేక మొఘల్ పాలనా కాలంలో మహిళల పరిస్థితి ఎలా వుందనే విషయానికి మనం భిన్నాభిప్రాయాలకు వెళ్ళడం లేదు.. భారత దేశంలో స్త్రీ విమోచనోద్యమాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి అంచనా వేయడం.,మహిళా విమోచనోద్యమ ప్రారంభం 19వ శతాబ్దం భాతీయ పునర్వికాస ఉద్యమ ప్రారంభంతో ఏకీభవిస్తుందని చెప్పవచ్చు.

అంతకు ముందు భారత దేశంలోని అన్ని సామాజిక దశలలో స్త్రీలు పరాధీనులుగానే వున్నారు. వేద కాలం నుండి కూడా స్త్రీలలో యిక్కడొకరు అక్కడొకరు వ్యక్తులుగా ఎంతో చైతన్య వంతులు తటస్థపడవచ్చు. అంత మాత్రాన స్త్రీలకు సాంఘిక హక్కులు సమానత్వం లాంటి సామాజిక స్పృహ 19వ శతాబ్దపు పునర్వికాస ఉద్యమానికి ముందున్నదని చెప్పలేము. పునర్వికాస ఉద్యమానికి ముందు మహిళల పరిస్థితిని రేఖామాత్రంగా పరిశీలిద్దాం.

ఫ్యూడల్ విధానంలో స్త్రీ పురుషుని యొక్క వ్యక్తిగత ఆస్థిగా చరాస్థిగా, బానిసగా పరిగణించబడేది. స్త్రీలు మతమౌఢ్యంతో, మూఢాచారాలతో సనాతన ఆచారాలతో క్రుంగిపోతుండేవారు. సతీ సహగమనం, శిశుహత్య, బహు భార్యత్వం, బాల్యవివాహాలు, కులీన దేవదాసీ విధానము, ఉంపుడు గత్తెలనుంచుకొనే విధానము, కన్యాశుల్కము లాంటి స్త్రీలను అణచివేసే విధానాలు పరాకాష్టకు చేరాయి. బెంగాల్ సాంప్రదాయ హిందువులలో, రాజపుత్రులలో, ఉత్తర భారత దేశపు జాట్‌లలో, శిక్కులలో భారత దేశంలో యింకా పలు ప్రాంతాలలోను అమలు జరుపబడుతున్న సతీసహగమనం ఆనాటి పౌరోహిత వర్గాల చేత మత పెద్దల చేత పవిత్రమైనవిగా ప్రశంసించబడింది. బహుభార్యత్వ విధానం, పౌరోహిత్యం వృత్తిగా గల్గిన కులీన బెంగాలీ బ్రాహ్మణుల చేత ఎక్కువగా పాటింప బడేవి. ఆడపిల్ల పుట్టగానే చంపే మతపరమైన ఆచారం భారత దేశంలోని చాలా ప్రాంతాలలోను ప్రత్యేకించి రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్‌లలో వుండేది. బాల్య వివాహాలు భారత దేశమంతటా సర్వసామాన్యము. బాల్య వితంతువులు జీవితాంతం అనుభవించే నరకయాతన, శిశుమరణాలు, ప్రసవ సమయంలో సంభవించే మరణాలు వగైరాలకు అంతులేదు. ప్రత్యేకించి దక్షిణ భారత దేశంలో ఆలయాలలో వున్న దేవదాసి విధానం నిస్సహాయులైన స్త్రీలను నిర్బంధ వ్యభిచారంలోకి నెట్టివేసే విధానం.

స్త్రీల పరిస్థితి యిలా వుండగా, విదేశీ ఆక్రమణ సిద్ధంగా వున్న ఆనాటి సమాజంలోని క్షీణ దశలో వున్నసాంఘిక, ఆర్థిక సాంస్కృతిక పూర్వరంగాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.

హిందు రాజుల పాలనలోగాని, ముస్లిం రాజుల కాలంలోగాని సమాజంలోని ఉన్నత వర్గానికి చెందినస్త్రీలు కొన్ని ప్రయోజనాలు పొందారు. వారు సంపన్న కుటుంబీకులు గనుక ఆస్థిపాస్తులుంటాయి. కాని వారికి కూడా వారి వ్యక్తిత్వాన్ని పెంచుకొనేందుకు ఎలాంటి వ్యక్తిగత స్వేచ్ఛలేదు. వారు మగమహారాజులు కనుసన్నలలో మెలగవలసి వుండేది. సమాజంలోని పేద మధ్య తరగతికి చెందిన స్త్రీల దుర్భరమైన బ్రతుకులు గడిపేవారు. సాధారణంగా స్త్రీలు బాల్యంలో తండ్రుల అభీష్టం మేరకు, యవ్వనంలో భర్తల అభీష్టం మేరకు వృద్ధాప్యంలో కొడుకుల అభీష్టం మేరకు నడుచుకొనవలసి యుంటుంది. వారి జీవితాలు మొత్తం పురుషాధిక్యతకు లోనయి గడపవలసి వున్నది. వారు చరాస్థులుగా వుండిపోవలసి వచ్చేది.

స్త్రీలపై ఆధిపత్యం సాగిస్తున్న పురుషుల స్థితి ఎలా వుంది? వారు కూడా సామాజిక దౌష్ట్యానికి, ఫ్యూడల్ మూఢాచారాలకు బలిపశువులే. మగవారిలో కొద్ది మందికే విద్య పరిమితము. కుల ప్రాతిపదిక, వర్ణాశ్రమ ధర్మాలు, మూఢాచారాలు, మతపరమైన అన్ని రకాల సాంప్రదాయ దృకృథము, కులప్రాతిపదికగల ఫ్యూడల్ సమాజంలో స్త్రీల పరిస్థితి దుర్భరము, దయనీయము. బాల్య వివాహాలు, బాల్య వైధవ్యాలు, సతీసహగమనము లాంటివి స్త్రీలపై దౌర్జన్యంగా వచ్చిన సామాజిక పరిస్థితులలో బహుభార్యత్వం కూడా తీవ్రస్థాయిలో వున్నది. ఒకానొక సమయంలో కులీన బ్రాహ్మణులు ఆర్థిక కారణాల రీత్యా పెళ్ళిళ్ళు చేసుకొనడం వృత్తిగా పెట్టుకొని కట్నాలు కానుకలు తీసుకొని చాలమంది అమ్మాయిలను పెళ్ళిచేసుకొని, వరుస పెట్టి తాము పెళ్ళాడిన పిల్లల యిళ్ళల్లో గడిపేవారు. క్షీణిస్తున్న సామాజిక ఆర్థిక పరిస్థితులలో మహిళల దయనీయ స్థితిని సమకాలీన చరిత్ర స్పష్టం చేస్తుంది.

అమాయకులైన ప్రజలు ఒకవైపు, వారి స్త్రీలను అనాగరిక ఆచారాల సాంఘిక హింసకు గురిచేస్తూనే మరొకవైపు ప్రాచీన ఇతిహాసాలలో చెప్పబడిన స్త్రీ పూజ చేస్తారు. నందోత్సవం(కృష్ణాష్టమి) సందర్భంగా నగరానికి చెందిన యువకులు దేవకిని మాతృమూర్తిగా ఆరాధిస్తారు. ప్రసాదంతిని నృత్యం చేస్తారు. వారే వారి తల్లుల్ని, అక్క చెల్లెళ్ళని వారివారి భర్తల చితులమీదికి మానసికంగా ఏమాత్రం కలతచెందకుండా తోస్తున్నారు. పురుషుడు యిష్టమొచ్చినంత మందిని పెళ్ళాడవచ్చు. ఉంపుడుగత్తెల యిళ్ళల్లో కాలం గడపవచ్చు. వారి భార్యలను వారెలాంటి చిత్రహింసలకైనా గురిచేయవచ్చు. అది ఏమాత్రం సామాజిక కళంకం గాదు. అణచివేతకు గురయ్యే స్త్రీల పరిస్థితిని సమాజంలోని అట్టడుగువారిగా పరిగణింపబడే శూద్రులతో పోల్చవచ్చు. శూద్రులు బ్రహ్మణులచేత సంపన్న వర్గాలచేత అణచివేయబడుతుండేవారు. అలాగే స్త్రీలు క్రూరమైన సామాజిక చట్టాలచేత ఆచారాలచేత చిత్రహింసలకు గురిచేయబడుతూ తీవ్రమైన న్యూనత అవమానాల పాలయ్యేవారు. వీటికి ఆర్థికపరమైన వత్తడులు

తోడయి కొంతమంది స్త్రీలను వ్యభిచారులుగా, ఉంపుడుగత్తెలుగా మార్చివేస్తున్నారు. క్రుళ్ళి కంపు గొట్టే స్థితికి చేరుకొన్న ఫ్యూడల్ సంపన్నవర్గాల ఆనందం కొరకు సృష్టించబడిన వాతావరణం అది.

కాని సమాజం యొక్క మొత్తం స్వరూపం యిదేకాదని లేక భారతీయ సమాజం ఎలాంటి అభివృద్ధి సాధించలేదని గాని చెప్పనవసరం లేదు. ఈ వెనుకబాటు తనానికి క్రౌర్యానికి వ్యతిరేకంగా అభివృద్ధి కాముక శక్తులు తీవ్ర నిరసనను వ్యక్తం చేశాయి. సమిష్టి సామాజిక చైతన్యాన్ని మేల్కొలప గలిగినంత బలమైన శక్తులు కావాలి. స్త్రీల నుండి కూడా ప్రతిఘటన, నిరసన వ్యక్తమైనట్లు సమకాలీన సాహిత్యం స్పష్టం చేస్తున్నది. కాని సామాజిక విప్లవాన్ని తీసికొని రాలేకపోయింది. మన వెనుకబాటు తనాన్ని అవకాశంగా తీసికొని బ్రిటిషు సామ్రాజ్యవాదులు వారి పాలనను మనపై రుద్దారు. ఫ్యూడల్ దోపిడీతో పాటు భారతప్రజలు విచక్షణారహితమైన బ్రిటిషు వలస దోపిడీకి కూడా గురికావలసి వచ్చింది.

బ్రిటిష్‌పరిపాలన కాలంలో భారతదేశం ఎంత వెనుకబాటు తనంలో వున్నప్పటికి మధ్య యుగాలలో కూరుకు పోయివున్నప్పటికి, భారత ప్రజలు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించినప్పటికి భారతదేశంలోని వ్యవసాయ ఆర్థిక విధానాలు స్వయం సమృద్ధమైనది. బ్రిటిషువారు దీనిని ధ్వంసం చేశారు. కుటీర పరిశ్రమలు ధ్వంసం చేయబడ్డాయి. చేనేత పరిశ్రమ నిర్వీర్యం చేయబడింది. బ్రిటిషు పాలకులు భారతదేశాన్ని ముడిసరుకుల నిల్వగా మార్చివేశారు. దేశీయు పరిశ్రమలు దెబ్బతిన్నాయి. నీటి పారుదల సౌకర్యాన్ని ధ్వంసం చేయడంతో వ్యవసాయం కుప్పకూలింది. దోపిడి తీవ్ర తరమయింది. విచక్షణా రహితమైన వలస దోపిడి భారతదేశ బంగారు గడ్డపై గల పేద ప్రజానీకాన్ని మరీ పేదల్ని చేసింది.

ఇది ఎలా జరిగింది? ఈ సందర్భంగా కారల్ మార్క్స్ యిలా వ్రాశారు. "బ్రిటిషువారు భారతదేశంపై ఎలా ఆధిపత్యం సాధించగలిగారు. మొగలుల ఆధిపత్యాన్ని మొఘలు వైస్రాయిలు ధ్వంసం చేశారు. మొఘలు వైస్రాయిల ఆధిపత్యాన్ని మరాఠీలు ధ్వంసం చేశారు. మరాఠీల ఆధిపత్యాన్ని ఆఫ్ఘనులు ధ్వంసం చేశారు. అందరూ అందరికీ వ్యతిరేకంగా కుమ్ములాడుతుండగా బ్రిటీషు వారు ప్రవేశించి అందరినీ అణచివేయగలిగారు. దేశం హిందూ ముస్లింల మధ్య విభజింపబడడమే గాక తెగలు తెగల మధ్య, కులంకులం మధ్య విభజింపబడి వుంది. ఈ అన్ని శక్తులు పనిచేస్తుండగా సమతాస్థితిలో లేకుండా వున్నది సమాజము. అలాంటి దేశం, అలాంటి సమాజము బయటి శక్తి పనిచేయుట వలన చిన్నా భిన్నం కాకుండా ఎలా వుంటుంది? (మార్క్స్ భారతదేశంలో బ్రిటిష్ పాలన).

ఆ విధంగా భారతదేశం ఉజ్వల సాంప్రదాయాలు గల ప్రాచీన దేశం. బ్రిటిష్ వారి వలసగా మార్చబడింది. దశాబ్దాల తరబడి, ఈస్టిండియా కంపెనీ కుటిల వర్తక

నీతితో భారతదేశం యొక్క సంపదలను దోచుకున్నది. భారతదేశ వనరులను విపరీతంగా దోచుకోవడం ద్వారా విపరీతమైన పెట్టుబడి బ్రిటన్‌లో ప్రోగు పడింది. ఈ పెట్టుబడి పారిశ్రామిక విప్లవాన్ని సుసాధ్యం చేసింది. బెంగాల్ సంపదను దోచుకోవటం ద్వారానే లాంక్‌షైర్ బట్టల పరిశ్రమ అభివృద్ధి చెందింది. వ్యవసాయిక దేశంగా వున్న భారతదేశాన్ని ముడి సరుకులు సరఫరా చేసే దేశంగా మార్చుతూ బ్రిటిష్ వారు భారతదేశ మార్కెట్‌ని విదేశీ వినిమయ వస్తువులతో ముంచెత్తారు.

కారల్‌మార్క్స్ చెప్పిన విధంగా "బ్రిటన్ బట్టల పరిశ్రమ భారతదేశంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. 1834-35లో గవర్నర్ జనరల్ యిలా పేర్కొన్నాడు". వర్తక చరిత్రలో యింతటి దుస్సంఘటన ఎప్పుడూ జరగలేదు. నూలు వడికే వారి ఎముకలు భారతదేశమైదానాల్ని చదును చేస్తున్నాయి. (మార్క్స్ కాపిటల్ మొదటి వాల్యూం.)

1757లో జరిగిన ప్లాసీయుద్ధం తరువాత వలస పాలకుల దోపిడి తీవ్రతరం చేయబడింది. బ్రిటిష్‌వారు సామ్రాజ్యవాద పోటీదారుల్ని క్రమంగా ఓడించి భారతదేశ పాలకులయ్యారు. భారతదేశాన్ని వలస పాలన క్రిందికి తెచ్చే ప్రయత్నంలో భాగంగా బ్రిటిష్ వారు వారికి విదేశీయులుగా వుండే జమీందారులనే స్వ ప్రయోజనపరులైన ఒక వర్గాన్ని సృష్టించింది. ఆ విధంగా 1793లో జమీందారులకు భూమిపై పూర్తి యాజమాన్య హక్కులిస్తూ ఒక ఒప్పందం కుదిరింది. ఈ జమీందార్ వర్గం రైతాంగాన్ని, సామాన్య ప్రజల్ని పీడించి బ్రిటిష్ పాలకులకు సహాయపడే సాధనమయింది. ఈ దయనీయమైన పరిస్థితిని గురించి కారల్‌మార్క్స్ యిలా చెప్పారు. "బ్రిటిషు వారు భారతదేశంపై తెచ్చి పెట్టిన ఈ విపత్తు భారతదేశం అంతకుముందు పడిన బాధలన్నిటికంటేపూర్తిగా భిన్నమైనది. .... అంతర్యుద్ధాలు, దండయాత్రలు, విప్లవాలు, విజయాలు, కరువులు లాంటి విధ్వంసాలన్నీ భారతదేశ ఉపరితలాన్ని స్పృశించాయేగాని దేశం అంతరంగంలోకి చొచ్చుకుపోలేదు. ఇంగ్లాండ్ భారతదేశ సమాజ చట్రాన్ని మొత్తంగా చిన్నా భిన్నం చేసింది. పునర్నిర్మాణ అవకాశాలను, సమీప భవిష్యత్తులో సాధ్యంకాని విధంగా చిన్నా భిన్నం చేసింది. (మార్క్స్, భారతదేశంలో బ్రిటిషుపాలన) ఈవిధంగా విచక్షణా రహితమైన వలస దోపిడీ మన గ్రామీణ ఆర్థిక విధానాన్ని ధ్వంసం చేసింది. అధిక లాభాల కొరకు పేరాశతో కంపెనీ ప్రభుత్వం దేశీయ వర్తకాన్ని సర్వనాశనం చేసింది. వారి నిర్దాక్షిణ్యమైన దోపిడీ అలాంటిది. యాత్రీకులకు ఒక మినహాయింపు యివ్వని విధంగా పన్నుల భారం మోపబడింది. ఫలితంగా ఫకీరులు, సన్యాసులు తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటు చరిత్రలో "సన్యాసి తిరుగుబాటు"గా ప్రసిద్ధి గాంచింది. తీవ్రమైన ఆర్థిక దోపిడీ "చియత్తరర్ మన్వాంతర్" అని పిలువబడే భయంకరమైనకరువును తెచ్చి పెట్టింది. బెంగాల్‌లో గల పట్టణాలలో, గ్రామాలలో ఆకలితో అలమటించి చచ్చిన లక్షలాది మంది ఎముకలు చిందరవందరగా పడి కన్పించిన దృశ్యం హృదయ విదారకం.

శిధిలావస్థలో వున్న ఫ్యూడల్ సమాజంపై బ్రిటిషువలస పాలన సాగించిన దోపిడీ భారతీయుల్ని అన్నార్తుల్ని, అనాధల్ని చేసింది. గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో లంచగొండితనం పెరిగింది. దుర్భరమైన ఆర్థిక పరిస్థితులు మహిళల బాధల్ని పెంచాయి. ఆర్థికపరమైన మోసం బాల్యవివాహాలు, కన్యాశుల్కం, శిశుహత్యలు, బహుభార్యాత్వం, సతీసహగమనంలాంటి ఆటవికమైన దురాచారాలకు ఊతం యిచ్చాయి. మూఢాచారాల్ని నమ్మే తల్లితండ్రులు స్వర్గానికి మార్గం సుగమం చేసుకొంటున్నామనే విశ్వాసంతో కులీన విధానం పేరుతో తమ పసిబిడ్డల్ని చావుకి సిద్ధంగా వున్న వారికి కట్టబెట్టారు. గర్హనీయమైన కులీన విధానం వెనుకగల ఆర్థికపరమైన ఒత్తిడిల గురించి ప్రసిద్ధిగాంచిన బెంగాలీ రాస్ బిహారి ముఖర్జీ స్వీయ చరిత్ర నుండి ఆసక్తికరమైనదిగాను ఉటంకించవచ్చును.

.... కీర్తిశేషులైన మా నాన్నగారు ఒక చిన్న పాపను నాకు వదిలి స్వర్గ యాత్ర సాగించినాడు. అప్పుడు మా బాబాయి శ్రీ తారకచంద్రముఖోపాధ్యాయ నా సంరక్షకుడు. మా పేదరికం కారణంగా చాలాకొద్ది కాలంలో 8సార్లు పెళ్ళి చేశాడు. నేను చిన్నప్పటి నుండి బహుభార్యాత్వానికి వ్యతిరేకిని. కాబట్టి పెళ్ళిళ్ళ పేరయ్య క్రొత్త సంబంధాన్ని తీసికొని వచ్చిన ప్రతిసారీ నేను ఇంటి నుంచి పారిపోయేవాణ్ణి. నేను బహుభార్యాత్వాన్ని అంగీకరించివుంటే వందమందికిపైగా పిల్లల్ని పెండ్లి యాడవలసి వచ్చేది. నా సంరక్షకుడు బహుభార్యాత్వము పట్ల నా విముఖతను గమనించి నాకు మూడు వందల రూపాయలు అప్పు ఇచ్చి తన కుటుంబం నుండి వేరు పెట్టారు. అప్పుని తీర్చి నా కుటుంబాన్ని నేను గడుపుకోగలిగిన చదువు, తెలివితేటలు నాకు అప్పుడు లేవు. కాబట్టి నాకు మరి ఆరు పెళ్ళిళ్ళు చేసు కొనడం తప్ప మార్గాంతరం లేకపోయినది.

రామమోహన్, విద్యాసాగర్ లాంటి గొప్ప సాంఘిక సంస్కర్తలు, స్త్రీలు దుర్భరమైన పరిస్థితులలోనికి నెట్టి వేయబడి సామాజిక దురన్యాయానికి గురికావడానికి గల ఆర్థిక పూర్వరంగాన్ని గుర్తించకపోలేదు. బాల్య వివాహాలకు, బహుభార్యత్వానికి వెనుకగల ఆర్థిక కారణాలను ఈశ్వర చంద్ర విద్యాసాగర్ తన రచనలలో ఎత్తి చూపారు. ఉన్నతస్థాయిలో నున్న చాల మంది సలహాలతో సతీసహగమనాన్ని నిషేధించమని అప్పటి గవర్నర్ జనరల్‌కి రాజారామ్మోహనరాయ్ సమర్పించిన పిటిషన్ ఈ అమానుషమైనవిధానం వెనుక యిమిడి వున్న ఆస్థికి సంబంధించి ప్రయోజనాలను బహిర్గతం చేస్తుంది. "పిటిషనర్లకు వారికి తెలిసిన దానిని బట్టి గాని లేక వారు ప్రత్యక్షముగా చూసిన దానిని బట్టి గాని యిలాంటి సంఘటనలు (సతీ సహగమనము) చనిపోయిన వ్యక్తి యొక్క వారసుని ప్రోత్సాహంతో తరచుగా తిరస్కరించే వారిని భర్త చితిపై బలవంతంగా కట్టి వేయటం పచ్చి వెదురు బొంగులతో అగ్నికి ఆహుతి అయ్యే వరకు నొక్కి పట్టి ఉంచటము చితిని వదిలి పారిపోయే వారిని వారి బంధువులు బలవంతంగా తీసుకొని వచ్చి దగ్గరుండి అగ్నికి ఆహుతి చేయటం తెలియనిది కాదు. ఏ శాస్త్రాన్ని అనుసరించి గాని, కనీస పరిజ్ఞానాన్ని అనుసరించి గాని

యువన్నీ హత్య లని పిటిషన్ దార్లు సవినయంగా మనవి చేసుకొంటున్నారు.(ఏసియాటిక్‌జర్నల్, 1819)

కాని మానవుడు అజేయుడు. మానవ సమాజం ముందుకేపోవాలి. చరిత్ర రథ చక్రాలు వెనక్కి తిరగవు. ఆగిపోవు. అణచివేతలకు వ్యతిరేకంగా నిరసన వెల్లువలు పొంగుతుంటాయి. తిరుగుబాట్లు చెలరేగుతుంటాయి. భారతదేశంలో కూడా పలు ప్రాంతాలలో రైతాంగ తిరుగుబాట్లు చెలరేగాయి. పశ్చిమ భారత దేశంలో నేత పనివారు తిరుగుబాట్లు చేసి సమ్మె చేశారు. బెంగాల్లో భయంకరమైన 1770 కాటకం తరువాత బంకూరా జిల్లాలో రైతులు తిరుగుబాటు చేశారు. 1799లో చుహార్ తిరుగుబాటు, ఆ తరువాత సన్యాసి తిరుగుబాటు (1763-1800)జరిగినాయి. 1823-31 మధ్య కాలంలో జరిగిన వహాబీ తిరుగుబాటు ప్రత్యేకంగా పేర్కొనదగినది. సయ్యద్ అహమ్మద్ నాయకత్వంలో (1830) వహాబీలు పెషావర్ ఆక్రమించారు. ఆ తరువాత టిటుమిర్ నాయకత్వంలో కలకత్తా సమీపంలోని బరూసత్‌లో ప్రఖ్యాతమైన రైతాంగ తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాట్లు చాలా కాలం కొనసాగాయి. బెంగాల్లో విస్తృతంగా చెలరేగిన సంతాల్ తిరుగుబాటు (1855-77) తరువాత బిర్సా తిరుగుబాట్లు (1890-1900) చెలరేగాయి. ఇవి కూడా వాస్తవంగా రైతాంగ తిరుగుబాట్లే. ఈ తిరుగుబాట్లు, ఉద్యమాలు అన్నీ కూడా సిపాయిల కలహంగా (1857) పిలువబడే మొదటి స్వాతంత్ర్య పోరాటంగా రూపుదాల్చినాయి. నీల్‌విద్రోహ (1859-60)గా పిలువబడే నీలితోటల పెంపకం దార్లు చారిత్రక తిరుగుబాటు, ఫ్యూడల్, విదేశీ దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాట చరిత్రలో ఉజ్వల ఘట్టం. ఈ పోరాటంపై దీన బంధుమిత్ర నాటకం 'నీలి దర్పన్' అణగారిన ప్రజానీకం వర్గ దోపిడికి వ్యతిరేకంగా చేసేపోరాటాలకు స్ఫూర్తి నిస్తుంది. 1875 నుండి రైతాంగ తిరుగుబాట్లు, ప్రత్యేకించి దక్షిణ భారతదేశానికి చెందిన మోప్లా తిరుగుబాటు ఫ్యూడల్ జమీందారులకు, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజా వెల్లువను సృష్టించింది. వ్యవసాయ భారతదేశంలో ఈ రైతాంగ తిరుగుబాట్లు అణచివేయబడిన రైతాంగంయొక్క వర్గ చైతన్యాన్ని పెంపొందించడానికి, జాతీయ స్ఫూర్తిని పెంచడానికి దారితీశాయి.

భారతప్రజలు ఈ పోరాటాల ద్వారా చైతన్యవంతులు కావటంతో మహిళలకు వ్యతిరేకంగా జరిగే సామాజిక దురన్యాయం, పీడన, దోపిడీలకు వ్యతిరేకంగా స్పందించారు. అన్ని రకాల సామాజిక పీడనలకు వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసనలు ఒక రూపం తీసుకొనటం ప్రారంభమయినది. పాశ్చాత్య పునరుజ్జీవనం యొక్క వెలుగు భారతదేశ మధ్య యుగాల నాటి ఫ్యూడల్ సమాజం యొక్క పాగమంచుగుండా తొంగి చూడడం ప్రారంభమయింది. 19వ శతాబ్దపు సాంఘిక సంస్కరణ ఉద్యమాలకు రంగం సిద్ధం చేయబడింది.

# 4

# పునరుజ్జీవ యుగం

బ్రిటిష్ పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికి వారు దోచుకోవడానికి, పరిపాలన కొనసాగించడానికి వీలైన ముడిసరుకుల నిలయంగా భారతదేశం వుండిపోలేదు. వలస పాలనా కాలంలో భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం నెమ్మదిగా అసమానంగా అభివృద్ధి చెందనారంభించింది. పాశ్చాత్య పునరుజ్జీవన ఉద్యమం భారతదేశపు తీరాలకు చేరింది.

ఈ పునరుజ్జీవన ఉద్యమానికి మానవతావాదపు వెలుగులు తోడవడంతో వ్యక్తిస్వేచ్ఛా వికాసాలు ముందుకు వచ్చాయి. వీటితోపాటు స్త్రీవిద్య, స్వేచ్ఛ మానవహక్కులు, సాంఘిక హక్కులు లాంటి సమస్యలు సమాజాన్ని కుదిపివేశాయి. పారిశ్రామిక నాగరికతతో వచ్చిన నూతన ఆలోచనా విధానం తరతరాలుగా కొనసాగుతున్న ఫ్యూడల్ ఆలోచనలను ఊపివేసింది.

"ఇంగ్లండ్ నీచమైన ప్రయోజనాలతో ప్రేరేపింపబడి వాటిని సాధించేందుకు మూర్ఖంగా యత్నించి భారతదేశంలో సామాజిక విప్లవానికి కారణభూతమైంది. కాని అసలు సమస్య అది కాదు. ఆసియా సామాజిక పరిస్థితులలో ప్రాథమికమైన విప్లవం లేకుండా మానవజాతి గమ్యాన్ని చేరగలదా? అనేది సమస్య. అలాగాకపోతే ఇంగ్లండ్ నేరాలేమైనప్పటికి విప్లవం తీసికొని రావడంలో ఇంగ్లండ్ చరిత్రచేతిలో అచేతనమైన పనిముట్టయింది.

(మార్క్స్, భారతదేశంలో బ్రిటిష్ పాలన)

ఆ విధంగా వలస పాలనా కాలంలోనే భారతదేశం యొక్క పురోగతికి

అవసరమైన భౌతిక పరిస్థితులు సృష్టించబడ్డాయి. కాని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి మధ్య యుగాలనాటి ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా భారత ప్రజలు చేసిన చేస్తున్న నిరంతర పోరాటాల ద్వారా మాత్రమే భారత సమాజం యొక్క అభివృద్ధి సాధ్యపడుతుంది.

సామ్రాజ్యవాదులు భారతదేశంలో వారిదోపిడీని నిరాఘటంగా సాగించేందుకు ఆధునిక రవాణా సౌకర్యాలను, రైలుమార్గాలను ప్రవేశపెట్టారు. ప్రసార సాధనాలను అభివృద్ధి పరిచారు. కాని ఈ రవాణా సౌకర్యాలు ప్రసార సాధనాలే ఫ్యూడలిజంనుండి ఆధునిక నగరికత అభివృద్ధి చెందేందుకు దోహద పడ్డాయి.

బ్రిటిష్‌పాలకులు భారతదేశంలో వారి పాలనాపరమైన దోపిడీపరమైన ప్రయోజనాల రీత్యా జమీందారులు, మున్షీలు, రస్తాదార్లు లాంటి ఉన్నతవర్గాన్ని సృష్టించారు. అదే విధంగా "భారతీయుల నుండి ఎంపిక చేయబడిన కొద్దిమందికి వారి (బ్రిటిష్‌వారి) పర్యవేక్షణలో కలకత్తాలో ఇంగ్లీషు చదువు చెప్పించటంతో యూరపు విజ్ఞానాన్ని జీర్ణించుకొని ప్రభుత్వ అవకాశాలకు సరిపడే సరికొత్త తరగతికి చెందిన వారు పుట్టుకు వచ్చారు." (మార్క్స్)

ఆ విధంగా మధ్యయుగాల నాటి ఫ్యూడల్ తిరోగమన వాదానికి, మతఛాందసానికి, మూఢాచారాలకు వ్యతిరేకంగా పునరుజ్జీవన వైతాళికులుగా మధ్యతరగతి మేథావులు అభివృద్ధి చెందారు. ఆధునిక విజ్ఞానంతో కూడిన పెట్టుబడిదారీ విధానం అభివృద్ధికి కూడా వారు ప్రతినిధులు.

ఈ వైతాళికులలో ప్రముఖులు బ్రహ్మసమాజస్థాపకులలో ఒకరైన రాజారామమ్మోహన్‌రాయ్(1774-1833). ఆ తరువాత పేర్కొనదగినవారు డీరోజియో, యువబెంగాల్ సభ్యులైన ఈశ్వరచంద్ర విద్యాసాగర్, మైకేల్ మధుసూదన్ దత్, అక్షయకుమార్ దత్, దేవేంద్రనాథ్ ఠాగూర్, కేశవచంద్రసేన్ ఇంకా యితర సంఘ సంస్కర్తలు. బెంగాల్‌తో పాటు భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా ప్రముఖుల చొరవతో సంఘ సంస్కరణ ఉద్యమాలు అభివృద్ధి చెందాయి. ఆర్యసమాజ స్థాపకులు దయానంద సరస్వతి, గుజరాత్‌కి చెందిన నిర్మల దుర్గారామ్, బొంబాయికి చెందిన మహదేవగోవింద రనడే, గోపాలకృష్ణ గోఖలే, బెహరాంజీ మలబారి, మద్రాసుకి చెందిన వీరేశలింగంపంతులు, వెంకటరత్నంనాయుడు లాంటి వారు సంఘ సంస్కర్తలలో ప్రముఖంగా ఎన్నదగినవారు. వీరు స్త్రీ విద్యకొరకు అభివృద్ధి నిరోధక ఫ్యూడల్ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారు.

ఇంతకుముందు ప్రస్తావించినట్లు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందాలని కోరుకొనలేదు. బ్రిటిష్‌వారు దానిని త్రుంచివేసేందుకు ఎంతగా ప్రయత్నించినప్పటికీ పెట్టుబడిదారీ విధానం అనివార్యమైన చారిత్రక అవసరంగా అభివృద్ధి చెందింది. కాని భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం

అభివృద్ధి స్వతంత్రంగా జరగలేదు. మొదటి భారత పారిశ్రామికవేత్తలు బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలతో తేయాకు తోటలలో, బట్టలమిల్లులు; జూట్ మిల్లులు వగైరాలలో భాగస్వాములు కాగలిగారు. ఆ తరువాత భారతపెట్టుబడి దారులు బొంబాయిలో బట్టల మిల్లులు నెలకొల్పారు. క్రమంగా భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందడం ప్రారంభమయింది. బ్రిటిష్ పెట్టుబడితో ఘర్షణ అనివార్యమయింది. భారత దేశంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధితో బూర్జువాలు, కార్మికుల మధ్యతరగతి క్రింది తరగతులుగా భారతీయులు విభజింపబడ్డారు. తేయాకు తోటల పెంపకం, బట్టలమిల్లులు, బొగ్గగనులలో స్త్రీలను కూడా కూలీలుగా నియమించడం ప్రారంభమయింది. ఆ విధంగా స్త్రీ, పురుషుల శ్రామికసేన అభివృద్ధి చెందింది.

మొదటి రైతాంగ తిరుగుబాటు, వ్యవసాయ కార్మిక ఉద్యమాల నుండి శ్రామిక మహిళలు పురుషులతో పాటు ఉద్యమాలలో పాల్గొంటున్నారు. కాని ప్రత్యేక మహిళా కార్మిక ఉద్యమాలు ప్రారంభం కాలేదు. ఆనాటి సమాజం ఫ్యూడల్ సాంప్రదాయాలు, ఆచారాలు బాగా వేళ్ళు తన్నుకుపోయిన సమాజం, కాబట్టి సమాజాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న అనాగరికమైన ఫ్యూడల్ మూఢాచారాలను ఆచారాలను, సాంప్రదాయాలను తొలగించడం అప్పటి తక్షణావసరం. జాతీయ భావాలతో, వలసవాద భావాలతో ప్రేరణపొంది ముందుకు వచ్చిన మేథావులు వాటికి వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకు వచ్చారు.

19వ శతాబ్దం పునరుజ్జీవన ఉద్యమానికి కేంద్రం అప్పటి బ్రిటిష్ పాలనలో భారతదేశానికి రాజధానియైన కలకత్తా. అక్కడనుండే పునరుజ్జీవన ఉద్యమ వైతాళికుడు రాజారామ్మోహన్‌రాయ్ ఫ్యూడల్ సాంప్రదాయాలకు, మూఢాచారాలకు వ్యతిరేకంగా విప్లవశంఖం పూరించారు. ఆయన 1814లో కలకత్తా వచ్చారు. ఆ మరుసటి సంవత్సరం అన్నిరకాల సాంఘిక సంస్కరణలను చేపట్టేందుకు ఆత్మీయసభను స్థాపించారు. ఆయన ప్రత్యేక కృషికారణంగానే సతీసహగమనం చట్టపరంగా రద్దుచేయబడింది.

అంతకు ముందు 1795లో, 1804లో అమానుషమైన శిశుహత్యల్ని నిరోధించేందుకు రెండు చట్టాలు చేయబడ్డాయి. కాని సంఘసంస్కర్తలు ఈ సమస్యపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే వరకు ఈ చట్టాలు నిరుపయోగంగా వుండి పోయాయి.

రామ్మోహన్‌రాయ్ లాంటి సంస్కర్తలు స్త్రీల యొక్క సాంఘిక అసమానతను గుర్తించక పోలేదు. వారు మానవతా దృక్పథం ప్రేరణతో సంఘ సంస్కరణను చేపట్టారు. వారు స్త్రీపురుష సంబంధాలను ఈ దృక్పథంతోనే చేపట్టారు. గనుక

సతీసహగమనాన్ని నిషేధించడంతో తృప్తిపడలేదు. బహు భార్యత్వానికి, కులీనా విధానానికి వ్యతిరేకంగా ప్రచారం సాగించారు. కట్న కానుకలకు బాలికలను అమ్ముకొనడానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారు. ఆత్మీయసభ యొక్క లక్ష్యం మధ్యయుగాల నాటి సాంప్రదాయాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యాన్ని రగుల్కొల్పడం ద్వారకానాథ్, ఠాగూర్, ప్రసన్నకుమార్ ఠాగూర్, నంద కిషోర్ బోస్, వైద్యనాథ్ ముఖోపాధ్యాయ, దివాన్ మేటీచంద్ ఈ సభలో ప్రముఖులు.

రామ్మోహన్‌రాయ్ నాయకత్వంలో ఈ సభ బెంగాల్ సంస్కరణకు ముసాయిదాను రూపొందించింది. సమకాలీన సమాజం ఎదుర్కొనే అన్ని సమస్యలను ఈ సభ చర్చించింది. విగ్రహారాధనలాంటి సమస్యలను చర్చించి ప్రజాభిప్రాయ సేకరణ చేసింది. 1819 మే 9నాటి ఆత్మీయసభ సమావేశాల్ని గురించి కలకత్తా పత్రిక మే 18 సంచిక ఇలా వ్రాసింది. "ఆత్మీయసభ కులాల విభేదాలలో గల అసమంజసత్వాన్ని ఆహారంపై విధించే షరతులను గురించి స్వేచ్ఛగా చర్చించింది. బాలవితంతువులు జీవితాంతం బ్రహ్మచర్యంగడపవలసిన ఆవశ్యకత బహుభార్యత్వం, సతీసహగమనం లాంటి సంప్రదాయాలు తీవ్ర నిరసనకు గురయ్యాయి. అలాగే విగ్రహారాధకుల్లు మూఢనమ్మకాలతో చేసే ఉత్సవాలు తీవ్ర నిరసనకు గురయ్యాయి..."

ఈ విధంగా అప్పటి మేథావులు సమగ్రమైన సంస్కరణల కార్యకలాపాల్లు చేపట్టారు. హిందూ కాలేజీ (1817), కలకత్తా పాఠశాల పుస్తక సమాజం ( 1817) కలకత్తా పాఠశాల సంఘం (1818), బిషప్ కాలేజి (1820), గౌడీయ సమాజ్ (1823), సంస్కృత కళాశాల (1824), అకడమిక్ అసోసియేషన్ (1828)సాధారణ జ్ఞానోదయ సభ (1836) బాలికల సంఘం (1820), స్థానిక మహిళా విద్యకొరకు మహిళా సమాజం (1824) లాంటివి. ఆనాటి విద్యాసాంస్కృతిక సంఘాలలో కొన్ని మాత్రమే. ఈ కాలంలో డీరోజియో స్థాపించిన 'యువబెంగాల్' నిర్వహించిన అభివృద్ధికరమైన పాత్ర ప్రత్యేకంగా పేర్కొనదగినది. తారాచంద్ చక్రవర్తి, దక్షిణ రంజన్ ముఖోపాధ్యాయ, కృష్ణమోహన్ బందోపాధ్యాయ, రాధానాథ్ సిక్దార్, ప్యారీచంద్ మిత్రా మొదలగువారు హెన్రీలూయీస్ డీరోజియో స్థాపించిన 'యువబెంగాల్' ప్రముఖ ప్రతినిధులు వీరంతా కూడా స్త్రీ విద్యకొరకు, విస్తృతమైన సామాజిక సంస్కరణల కొరకు కృషి చేశారు. సరళమైన బెంగాలీలో 'మాసిక్‌పత్రో' అనే మాసపత్రికను నడిపారు. ఈ పత్రిక సాధారణ గృహిణుల ఆదరణ పొందింది. బాలబాలికల విద్య పరిమితంగాక స్త్రీల సాంఘిక హక్కుల కొరకు కాలంచెల్లి పోయిన భావాలకు వ్యతిరేకంగా అన్నిరకాల దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. అలాగే దేవేంద్రనాథ్‌ఠాగూర్‌చే స్థాపించబడిన 'తత్వబోధిని సభ' స్త్రీ విద్య కొరకు మహిళ సాంఘిక హక్కుల కొరకు కృషి చేసింది.

19వ శతాబ్దపు పూర్వార్థ భాగంలో స్త్రీ విద్య కొరకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు నామమాత్రమైనవే. స్వచ్ఛంద సంస్థలు, మిషనరీలు గణనీయమైన కృషి చేశాయి. 1817లో 'పాఠశాల సమాజం' స్థాపనతో బెంగాల్‌లో సహవిద్య ప్రవేశపెట్టబడింది. చాలా పాఠశాలలు ఈ విధానాన్ని అనుసరించాయి. బ్రిటిష్ మిషన్ చొరవతో స్త్రీ విద్య కొరకు 'బాలికల సంఘం స్థాపించబడింది. ఆ సంస్థ అప్పటి సంఘ సంస్కర్తల సహకారంతో చాలా బాలికల పాఠశాలలు నెలకొల్పింది. 1821లో బ్రిటిష్‌వారి విదేశీ పాఠశాల సభ్యులు 'మిస్‌కుక్' అనే విద్యావేత్తను భారతదేశానికి పంపించారు. భారతదేశంలో స్త్రీ విద్య విషయంలో ఆమె గణనీయమైన కృషి చేశారు.

భారతదేశంలో బ్రిటిషు వలస పాలనను పదిలపరచేందుకు మిషనరీ సంస్థలు ప్రచారం చేశాయి. ఆ సంస్థలు వాటి ప్రయోజనాల రీత్యా పాఠశాలలు ప్రారంభించాయి. డేవిడ్ హారే, బెతూన్‌లాంటి మేథావంతులైన విద్యావేత్తలు కలకత్తాలో స్థిరపడి పాశ్చాత్యసాహిత్యాన్ని, సైన్సును ప్రవేశపెట్టి ప్రచారం చేసేందుకు అంకితమయ్యారు. వారి అసలు ఉద్దేశ్యాలు ఏమైనప్పటికీ భారతదేశంలో ఇంగ్లీషు చదువు ద్వారా పునరుజ్జీవన ఉద్యమవ్యాప్తికి గేట్లు పూర్తిగా తెరవబడ్డాయి. 19వ శతాబ్దంలో మిషనరీలు స్త్రీ విద్యకొరకు చేసిన కృషి గణనీయమైంది.

ఆ తరువాత విద్యావంతులైన భారతీయ మహిళలతో కలిసి మిషనరీ సంస్థలు సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు చేపట్టాయి. ప్రముఖ మేధావులు, కవయిత్రులు తోరూదత్, ఆరూదత్, సంఘసేవకురాలు పండిత్ రాంబాయ్ క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. క్రైస్తవమతం, ఇంగ్లీషు చదువు వ్యాప్తి చెందడంతో ఉన్నత వర్గాలకు చెందిన మహిళలు ముందుకు వచ్చి అంతర్జాతీయ సంస్థలో భాగంగా యువ మహిళా క్రైస్తవ సంఘాన్ని స్థాపించారు. ఈ సంస్థ మతపరమైన పరిమితమైన ఆశయాల కొరకు పనిచేసినప్పటికీ స్త్రీ విద్య, మహిళాభ్యున్నతి, సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు చేపట్టింది.

మహిళా విద్యావ్యాప్తికి మహిళలలో సాంఘిక, సాంస్కృతిక దృక్పథాన్ని పెంపొందించేందుకు బ్రహ్మసమాజం, ప్రత్యేకంగా పేర్కొనదగిన కృషి చేసింది. వంగ మహిళా విద్యాలయం (తరువాత యిది బెతూన్ స్కూలులో కలిసిపోయింది) బ్రహ్మ బాలికా విద్యాలయం, విక్టోరియా కళాశాల స్థాపించబడ్డాయి. అది విద్య, సాహిత్య సాంస్కృతిక ,సాంఘిక రంగాలలో మహిళలు ముందుకు వస్తున్న కాలం. కాని ఈ అభివృద్ధి ఉన్నత మధ్యతరగతులకు పరిమితమైంది. అయినప్పటికీ భారతదేశంలో మహిళాభ్యున్నతి పథంలో యిదొక మైలురాయి.

పునరుజ్జీవన యుగంలో రామ్మోహన్‌రాయ్ తరువాత సంఘ సంస్కరణకై తీవ్రంగా కృషి చేసినవారు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ (1820-91) ఆయన ఇలా అన్నారు. "... సంస్కరణ రంగంలో వితంతు వివాహాలు చాలా ముఖ్యమైనవి. నా జీవిత

కాలంలో ఇంతకంటే చేయదగిన పని మరొకటి లేదు. అందుకు నా సర్వస్వం అర్పిస్తాను. అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి భయపడను..."

విద్యాసాగర్ విద్యావంతుడు దయామయుడు, వితంతువుల బాధలపట్ల ఆయన ఎలా స్పందించాడో ఎంతగా చలించిపోయాడో ఆయన రచనలు స్పష్టం చేస్తాయి. వితంతు వివాహాలపై ఆయన రచనలు చూసి సమకాలీన సాంప్రదాయవాదులు భగ్గుమన్నారు. సర్వస్వం ఎదురొడ్డి ఆయనను ఢీకొన్నారు. అసంగతమైన వాదనలతో నీచమైన పదజాలంతో విష ప్రచారాలు చేశారు. సంఘం నుండి ఆయనను వెలివేయడానికి ప్రయత్నించారు. కాని ఆయన అంచంచలంగా నిలబడ్డారు. సమాజంలోని అభివృద్ధికర శక్తుల మద్దతు పొందగలిగారు. ఫలితంగా 1856లో వితంతు పునర్వివాహ చట్టం చేయబడింది.

విద్యాసాగర్ బహుభార్యత్వానికి బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు. స్త్రీ విద్యకై ఎనలేని సేవచేశారు. బెతూన్‌తో కలిసి బెతూన్‌స్కూలు అభివృద్ధికి సెక్రటరీగా కృషి చేశారు. బెంగాల్ వ్యాకరణ పాఠ్యగ్రంథాలు రచించారు. సమకాలీన సమాజంలో విద్యాసాగర్ పేరెన్నికగన్నవాడు. సమాజంలో స్త్రీల స్థానాన్ని గుర్తించి వారికి సాంఘిక హక్కులు కల్పించడంలో ఆయన చేసిన కృషి మరువరానిది. ఈ సామాజిక చైతన్యం ఆనాటి రచయితలైన మైకేల్ మధుసూదన్‌దత్, బకించంద్ర ఛటోపాధ్యాయ, రవీంద్రనాథ్ ఠాగూర్, వారి సహచరుల రచనలలో ప్రతిఫలించింది. తరతరాలుగా స్త్రీలపై సాగుతున్న వివక్షతను వ్యతిరేకిస్తూ ఠాగూర్ చేసిన రచనలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి.

19వ శతాబ్దపు పునరుజ్జీవన ఉద్యమంలో మహిళాభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్తలు, పురుషులు. మహిళాభ్యున్నతికి సంఘాలు నిర్మించారు. వారంతా మేధావి వర్గానికి చెందినవారు. విద్యావంతులైన మహిళలు, ప్రధానంగా సంస్కర్తల కుటుంబాలకు చెందినవారు, వారి బంధువుల, స్నేహితుల కుటుంబాలకు చెందినవారు. సంఘ సంస్కరణ కార్యకలాపాలలో పాల్గొనేవారు. క్రమంగా వారి సంఖ్య పెరిగింది. మొదట స్త్రీల సమస్యలను బెంగాల్‌లోని ఆర్యసమాజం, బొంబాయిలోని ప్రార్థనాసమాజం చేపట్టాయి. ఈ సంస్థలు సంస్కరణవాద పునరుద్ధరణవాద ధోరణులు గల సంఘాలు.

తరువాత బ్రహ్మసమాజం గూడా, దేవేంద్రనాథ్ ఠాగూర్, కేశవచంద్రసేన్‌ల నాయకత్వంలో ఆది బ్రహ్మసమాజం, భారత బ్రహ్మసమాజం అనే రెండు సంస్థలుగా చీలిపోయింది. బ్రహ్మసమాజం స్త్రీ విద్య కొరకు విద్యాసంస్థలను స్థాపించింది. మహిళల కొరకు 'బామబోధిని' (1865) అనే పత్రిక నిర్వహించేది. మహిళల కొరకు బ్రాహ్మికసమాజం (1865) అనే సంఘాన్ని నడిపింది. బ్రహ్మసమాజంలో సిద్ధాంత విభేదాలు కొనసాగాయి. అది మరలా నవవిధాన్ బ్రహ్మసమాజం, సాధారణ బ్రహ్మసమాజాలుగా చీలిపోయాయి. ఆర్యనారీ సమాజం, వంగమహిళా సమాజాలను

స్థాపించాయి. అవి విధానాలలో పునరుజ్జీవన సంస్కరణ విధానాలను ప్రచారం చేశాయి. కాని వారంతా కూడా వారి దృక్పథాల కనుకూలమైన రీతిలో స్త్రీ విద్య కొరకు, వారి చట్టపరమైన హక్కుల కొరకు, సాంఘిక హక్కుల కొరకు నిర్విరామంగా కృషిచేశారు..

బ్రహ్మ సమాజంలోని విద్యా వంతులైన స్త్రీలు ప్రత్యేకించి ఠాగూర్ కుటుంబానికి చెందినవారు సంఘ సేవలో చురుకుగా పాల్గొన్నారు. దేవేంద్రనాథ్ ఠాగూర్ కుమార్తె కలకత్తాలో మహిళల దివ్యజ్ఞాన సమాజం (1882) శక్తి సమితి (1836)ని స్థాపించింది. వీటిలో మొదటిది మతపరమైన చర్చల ద్వారాను, రెండవది మహిళలు చేతివృత్తులతో చేసిన వస్తువుల ప్రదర్శనలను నిర్వహించడం ద్వారాను స్త్రీలను సమీకరించేవి.

19వ శతాబ్దం ద్వితీయార్థం భాగంలో సంస్కరణ పునరుజ్జీవన వాదాలు కలగాపులగంగా కలిసిపోయాయి. జాతీయవాదం యొక్క నూతన దశలో మత ధోరణులు అతిశయించాయి. బకించంద్రుని ఆనంద మఠంలోను, సమకాలీన సాహిత్యకారుల రచనలలోను ఇవి ప్రతిఫలించాయి. ఆర్య సమాజం, రామకృష్ణ మిషన్, దివ్యజ్ఞాన సమాజము లాంటి సంస్థలు పునరుద్ధరణ వాదాన్ని ప్రచారం చేశాయి. స్త్రీలను హిందూ మతతత్వంతో కలిపి ప్రశంసించేందుకు ప్రయత్నించాయి. రామకృష్ణ స్త్రీని ఆధ్యాత్మిక తత్వంతో దర్శించి యిలా అన్నారు: "స్త్రీలను మాతృమూర్తియొక్క ప్రతినిధులుగా ఆరాధించాను. ప్రతి స్త్రీమూర్తి నాకు విశ్వమాత దర్శనమిస్తుంది".

వివేకానందుని శిష్యురాలైన సిస్టర్ నివేదిత మహిళలకు ఆదర్శంగా సతీసావిత్రిని పేర్కొన్నది. స్త్రీలు గృహిణీ ధర్మాలను పాటించాలని చెప్పింది. "భారత దేశంలో భారతీయ కుటుంబంలోని పవిత్రత, మాధుర్యము ఒక ఉన్నతమైన సంస్కృతిగా పరిణతి చెందింది. గృహిణిగా ధర్మాలు నిర్వర్తించడం మతపరమైన క్రతువులాంటిది. మాతృత్వం పరిణితికై కనేకల".

సామాజిక దాస్యం నుండి స్త్రీలను విముక్తులనుచేసి, వారికి పురుషులతో సమానమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక హక్కులను సాధించాలనే శాస్త్రీయమైన ఆలోచనా విధానానికి సిస్టర్ నివేదిత ఆలోచనలకు పొంతనేలేదు.

1905 నాటి స్వదేశీ ఉద్యమంలోను బెంగాల్ విభజనను వ్యతిరేకించిన ఉద్యమంలోను పునరుద్ధరణవాద ధోరణులు వున్నాయి. కాంగ్రెస్ వార్షిక సదస్సులు నిర్వహించిన పారిశ్రామిక సదస్సులలో మహిళా విభాగాలు నెలకొల్పబడినప్పటికి 'హిందూ మేళా' కూడా పునరుద్ధరింపబడింది.

1905లో అలాంటి ఒక ప్రదర్శనను ప్రముఖ పారిశ్రామిక కుటుంబానికి చెందిన లేడీ దోరబ్‌తాతా అధ్యక్షత వహించారు. ఆ విధంగా భారతదేశ మార్కెట్‌పై భారతీయ పెట్టుబడిదారుల ఆకాంక్షలు, కొత్తగా ముందుకి వచ్చిన జాతీయవాద భావాలు, సంపన్న వర్గాల చొరవతో సాగించిన మహిళాభ్యుదయ కార్యకలాపాలు కలగాపులగంగా

కలిసిపోయాయి. స్త్రీలు ఇళ్ళ పరిమితులుదాటి బయటికి వస్తూనే విదేశీవస్తు బహిష్కరణ ఉద్యమం, రాఖీ బంధన్, ఆరాధన్ లాంటి కార్యక్రమాలలో భాగస్వాములయ్యారు.

బ్రహ్మ సమాజానికి చెందిన స్వర్ణ కుమారిదేవి కుమార్తె అయిన సరళాదేవి చౌదురాణి మహిళా సంఘాల ఏర్పాటుకి చొరవ తీసుకొన్నది. స్వర్ణ కుమారిదేవి యొక్క మరొక కుమార్తె హిరణ్మయిదేవి మహిళాశిల్ప సమితిని స్థాపించి 1906 నుండి 1908 వరకు చేతివృత్తుల ద్వారా మహిళలు తయారు చేసిన వస్తువుల, ప్రదర్శనలను నిర్వహించింది. కె.సి. సేన్ కుమార్తె మరియు కూచ్ బీహార్ మహారాజ భార్య అయిన సునితిదేవి మరొక మహిళా సమితిని స్థాపించింది. అలాగే బ్రహ్మ సమాజానికి చెందిన ప్రఖ్యాతిగాంచిన సరోజ్ నళిని పశ్చిమ బెంగాల్‌లోని చాలా జిల్లాల్లో మహిళా సమితులను స్థాపించింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ భార్య మరియు ప్రముఖ సంఘ సేవకులు సరళారాయ్ చెల్లెలు అయిన అబలాబోస్ నారీశిక్షా సమితిని, కలకత్తాలో వితంతు ఆశ్రమాన్ని స్థాపించారు. స్థానికంగా స్థాపించబడిన ఈ సంఘాలు ప్రయోజనం చేతి వృత్తుల ద్వారా మహిళాభ్యుదయం సాధించడమే అయినప్పటికి అంతర్గతంగా జాతీయ భావాల ప్రచారం ఈ అన్ని సంస్థలు చేపట్టాయి.

1875లో బొంబాయిలో దయానంద సరస్వతిచే స్థాపించబడిన ఆర్యసమాజం మహిళలలో విద్యావ్యాప్తికి కృషి చేసింది. నిరాశా నిస్పృహలకు గురయిన వితంతువులకు ఉదారంగా చాలా సంస్థలను నడిపింది. ఆర్యసమాజం యొక్క ఆశయాలు ప్రాచీనమైన వేదాలలో చెప్పబడిన ఆదర్శాలను పునరుద్ధరించేవి. అయినప్పటికీ ఆర్యసమాజం స్త్రీలలో విద్యావ్యాప్తి చేసేందుకు వితంతువులకు పునర్వివాహాలు జరిపేందుకు బాల్యవివాహాలను నిరోధించేందుకు చాలా కృషి చేసింది. అంతేగాక కట్నాలకు వ్యతిరేకంగా బహుభార్యత్వానికి వ్యతిరేకంగా కృషి చేసింది. ఆర్యసమాజానికి ఉత్తర భారతదేశంలో కూడా విస్తృతమైన నిర్మాణం ఉన్నది. కొందరు మహారాష్ట్ర, గుజరాతీ పార్శీ సంస్కర్తలు మహిళాభ్యున్నతికి విశేషమైన కృషి చేశారు.

బ్రహ్మసమాజం ఆశయాలతో ప్రేరణపొందిన గోవిందరనడే, ఆర్.జి.బండార్కర్, ఎన్.జి. చంద్రావర్కర్ బొంబాయిలో ప్రార్థనా సమాజాన్ని స్థాపించారు. ప్రార్థనా సమాజం మతపరమైన సంస్థ అయినప్పటికి సంఘ సంస్కరణ కార్యకలాపలను కూడా చేపట్టింది. ఈ సంఘం స్త్రీ విద్యకొరకు స్త్రీలయొక్క సాంఘిక పరమైన, చట్టపరమైన హక్కుల కొరకు కూడా పనిచేసింది. విష్ణుశాస్త్రి పండిట్ వితంతు పునర్వివాహ సంఘాన్నిస్థాపించాడు. రనడే కూడా ఈ సంఘంలో చేరాడు. ఆయన వితంతువులకు పునర్వివాహాలు జరపాలని, వివాహం విషయంలో స్త్రీలకు, పురుషులకు వారి జీవిత భాగస్వామిని ఎన్నుకొనే స్వేచ్ఛ వుండాలని ప్రచారం చేశారు. కన్సెంటు బిల్లుకి

వయోపరిమితి విషయంలో ప్రజాభిప్రాయాన్ని కూడగట్టేందుకు కృషి చేశారు. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించబడిన తరువాత 1887లో సంఘం సంస్కరణలకు వేదికగా వుండే నేషనల్ సోషల్ కాన్ఫరెన్స్ స్థాపించబడింది. కాని జాతీయవాదులలో అగ్రగామిగా వున్న బాలగంగాధర్ తిలక్ స్త్రీ విద్యని, కన్సెంటు బిల్లుని వ్యతిరేకించారు. ఇవి మన సంస్కృతీ సాంప్రదాయాలకు వ్యతిరేకమైనవని, పాశ్చాత్య సాంప్రదాయాలకు అనుకూలమైనవని భావించారు. ఈ పునరుద్ధరణ వాద ధోరణుల ప్రభావం మహిళా ఉద్యమాలు, మహిళాసంఘాలపై కూడా పడింది. రామాబాయి రనడే స్థాపించిన హిందూ మహిళా సాంఘిక సాంస్కృతిక సంఘం, గుజరాత్ స్త్రీ మండల్ లాంటివి ఈ కోవకు చెందినవి.

పార్సీ కుటుంబంలో పుట్టిన బెహరాంజీ మలబారీ ప్రముఖ సంఘసేవకులు. దయారాం గిడుండాల్(గుజరాత్) రామాబాయి రనడే(మహారాష్ట్ర)తో కలిసి సేవాసదన్ అనే మహిళా సంఘాన్ని స్థాపించారు. ఈ సంస్థ హిందూ పునరుద్ధరణ వాదంతో ప్రేరణపొందిన దైనప్పటికి స్త్రీ విద్య కొరకు, స్త్రీలకు చట్టపరమైన హక్కులు కొరకు సంస్కరణలు చేపట్టింది. మలబారీ వితంతు పునర్వివాహాల కొరకు పనిచేశారు. బాల్యవివాహాలను వ్యతిరేకించారు. ఆయన మహిళా హక్కుల చట్టపరమైన గుర్తింపుకొరకు ప్రచారం చేసేందుకు ఇంగ్లండ్ వెళ్ళారు. సంఘ సంస్కరణ కొరకు, మహిళా సంక్షేమం కొరకు 1871లో ఇంగ్లండ్‌లో మేరీకార్పెంటల్ నాయకత్వంలో 'ది నేషనల్ ఇండియన్ అసోసియేషన్ స్థాపించబడింది. మలబారీ ఈ సంస్థ ద్వారా కన్సెంటు బిల్లు కొరకు కృషి చేశారు.

థండేకేష్కర్ కార్వే స్త్రీ విద్య కొరకు ఒకపాఠశాలను ప్రారంభించాడు. ఆ తరువాత బొంబాయిలో భారతీయ మహిళా విశ్వ విద్యాలయాన్ని స్థాపించారు. బాలవితంతువులకు స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేశారు. స్త్రీ విద్యకొరకు చాలా తీవ్రంగా కృషిచేసిన సంఘసంస్కర్త గోపాలకృష్ణ గోఖలే. సంఘ సంస్కరణలు చేపట్టేందుకు ఆయన 'సర్వెంట్స్' ఆఫ్ ఇండియా అనే సంఘాన్ని స్థాపించాడు.

కందుకూరి వీరేశలింగం, వెంకటరత్నం నాయుడు దక్షిణాదిన ప్రఖ్యాతిగాంచిన సంఘసంస్కర్తలు వీరేశలింగం తన జీవితాన్ని స్త్రీ విద్యకొరకు, వివాహసంస్కరణల కొరకు అంకితం చేశారు. వెంకటరత్నం మద్రాసు బ్రహ్మసమాజంలో సభ్యులు. ఆయన పండిత శివనాథశాస్త్రి శిష్యులు. దక్షిణభారతదేశంలో దేవదాసీ విధానాన్ని రద్దు చేయించేందుకు ప్రత్యేక కృషి చేశారు.

19వ శతాబ్దాంతానికి స్త్రీ విద్య కొరకు, స్త్రీలకు చట్టపరమైన హక్కుల కొరకు భారతదేశంలోని వివిధప్రాంతాల సంఘ సంస్కర్తల ద్వారా ఉద్యమాలు దేశ వ్యాప్తంగా విస్తరించాయి. కాని ఈ ఉద్యమాలు, సంఘసంస్కరణ కార్యకలాపాలు సంపన్న వర్గాలకు,

మధ్యతరగతి వారికి పరిమితమయ్యాయి. సాంఘికచైతన్యపు తొలిదశలోని వైతాళికులంతా పురుషులే. విద్యాపరంగానూ సంఘపరంగానూ చైతన్యవంతులయ్యేందుకు స్త్రీలకు పరిమితమైన అవకాశాలున్నందున సంఘసంస్కర్తలుగా స్త్రీలలో చాలా కొద్దిమంది మాత్రమే ముందుకు రాగలిగారు. అలాంటి వారిలో ప్రముఖులు స్వర్ణకుమారిదేవి, సరళాదేవి చౌదురాణి. అలాగే పండిత రామాబాయి ప్రఖ్యాతిగాంచిన సంఘసేవకురాలు. ఆమె మైసూరుకి చెందిన ప్రఖ్యాత సంఘసంస్కర్త అనంతశాస్త్రి కుమార్తె. మహిళల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ఆమె భారతదేశమంతటా పర్యటించారు. ఆమె కలకత్తా విశ్వవిద్యాలయం నుండి సంస్కృతంలో పట్టభద్రురాలైంది. 'సరస్వతి'అనే బిరుదును పొందింది. మహిళాభ్యుదయం కొరకు బొంబాయిలో, పూనాలో మహిళా సమాజాలను స్థాపించింది. స్త్రీలకు విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆమె హంటర్ కమీషన్‌కి విజ్ఞప్తి చేసింది. భారతీయ స్త్రీలకు వైద్యం అందుబాటులోనికి తీసికొని వచ్చేందుకు ఆమె స్థాపించిన సంఘాన్ని 1895లో లేడీ ఢఫరిన్ ప్రారంభించింది. ఆమె శారదాసదన్‌ని కూడా స్థాపించింది. మహిళాసంఘ సంస్కర్తలలో ఇంకా పేర్కొనదగిన వారు రామాబాయి రడే (బొంబాయి), ఆనందబాయి జోషి (పూనా), ఫ్రాన్సెస్కా షాహరాబ్జీ ( పార్సీ స్త్రీ), దక్షిణరాష్ట్రాలకు చెందిన ఆనీ జగన్నాథన్, రుక్మాబాయ్.

ఆ విధంగా మహిళాభ్యున్నతికి చేపట్టబడిన ఉద్యమాలు స్త్రీ విద్యకి, వారి చట్టపరమైన హక్కుల కొరకు పరిమితమయ్యాయి. వితంతు వివాహాలకు, బహుభార్యత్వం, బాల్యవివాహాల లాంటి దురాచారాలకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేశాయి. కాని పునరుజ్జీవన ఉద్యమ కాంతులు కొన్ని రంగాలకే పరిమితం కాలేదు. పునరుజ్జీవన ఉద్యమ భావాలు జాతీయోద్యమ భావాలతో సంబంధం లేకుండా వేరుగా లేవు. పునరుజ్జీవన ఉద్యమం, జాతీయోద్యమం చేయి చేయి కలిపి పురోగమించారు. అలాగే మహిళా ఉద్యమంతో సంబంధం లేకుండా విడిగా లేవు. స్త్రీల హక్కుల కొరకు ప్రజాభిప్రాయాన్ని కూడగట్టి బ్రిటిష్ పాలకులను డిమాండ్ చేయవలసి వచ్చింది. జాతీయోద్యమ నాయకులు కూడా మహిళల ఓటుహక్కు కొరకు, చట్టపరమైన హక్కుల కొరకు పోరాడారు. మహిళాసంఘాలు మొదట స్థానిక సంఘాలుగా ప్రారంభమయ్యాయి. క్రమంగా జాతీయ సంఘాలుగా అభివృద్ధి చెందాయి.

5

# జాతీయోద్యమ యుగం

19వ శతాబ్దం ద్వితీయార్థం నుంచి బూర్జువా ఉదార వైఖరి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ బూర్జువా వర్గం, అప్పుడప్పుడే వెలుగులోకి వస్తున్న మేథావులు కూడా జాతీయ వాద నవ చైతన్యంతో ఉత్తేజితులయ్యారు.

జాతీయ వాద భావోద్వేగం సమకాలీన సాహిత్యంలో ప్రకటితమయింది. బెంగాలీ కవులు, నవలా రచయితలు, నాటక కర్తలు, ప్రముఖంగా ముందంజ వేశారు. జాతీయ భావం వ్యక్తమంటే 'వందే మాతరం' గీతాన్ని 1878లో బకించంద్ర ఛటోపాధ్యాయ రచించారు. అనేక నవలలు కూడా ఆయన కలం నుంచి జాలు వారాయి. నాడు జరిగిన హిందూమేలా, సత్యేంద్రనాథ్ ఠాగూర్ తదితరులు రచించిన గేయాల ద్వారా జాతీయ ఉద్యమ ఉత్తేజిత భావాన్ని ప్రముఖంగా ప్రకటింపచేసింది. రంగనాథ్ బందోపాధ్యాయ రచించిన "స్వతంత్రం లేని జీవన మెవరికి కావాలి, ఎవరికి కావాలి" అనే ప్రముఖ గేయం యువత మనసులను ఆకట్టుకుని ప్రభావితం చేసింది. మాతృభూమిని ఆరాధిస్తూ 'వంగరాజ్యమా అపారవనరుల నిధుల వంగరాజ్యమా' అంటూ మైఖేల్ మధుసూదన దత్తు ఒక కవిత రచించారు. దీనబంధు మిత్ర రచించిన "నీల్ దర్పణ్" నాటకం బ్రిటిష్ వారి మనసులలో అనేక భయాలను కలిగించింది. చివరకు 1876లో నాటక ప్రదర్శనల నియంత్రణ చట్టాన్ని అమలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న పత్రికలు సైతం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేక భావము ప్రజలలో రేకెత్తించబడటం చూసి 1878లో ప్రెస్‌చట్టం అమలు చేసి పత్రికలను అణచివేశారు.

అయితే ప్రజావాణిని అణచివేసేందుకు బ్రిటిష్ పాలకులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. యావత్ భారతదేశంలో జాతీయోద్యమం పెల్లుబికింది. ఈలోగా యూరోపియన్లకు మంజూరు చేసిన ప్రత్యేక అధికారాలు, హక్కులను తొలగించేందుకు ఉద్దేశించి ఇల్బర్ట్ బిల్లు వివాదం ( ఒకకేసు సందర్భంగా బ్రిటిష్ న్యాయమూర్తులు విచారణ జరుపుతున్న బిల్లు) జాతీయ వాద మనోభావాలను మరింత రెచ్చగొట్టింది. ఈ మనోభావాలకు రూపం కల్పించేందుకుగాన 1878లో సురేంద్రనాథ్ బెనర్జీ నాయకత్వాన కలకత్తాలో భారతీయ సంఘాన్ని ఏర్పాటు చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ 1885లో బొంబాయిలో అవతరించింది. వాస్తవానికి, పదవీ విరమణ చేసిన బ్రిటిష్ అధికారి, ఉలెన్ ఆక్టేవిందన్ హ్యూమ్ జాతీయ కాంగ్రెస్ అవతరణకు స్వయంగా దోహదం చేశారు. బ్రిటిష్ పాలకులపై భారతీయులు తిరుగుబాటు చేయకుండా వారిని సంతృప్తి పరచాలని బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఈ కారణంగా హ్యూమ్, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దౌత్యం నెరపి, భారతీయుల దృష్టిలో ప్రగతి కాముకుడిగా నిలిచిపోయాడు. అయితే చరిత్రను తమ దుష్టపన్నాగాలకు అనుగుణంగా సామ్రాజ్యవాద పాలకులు మలచలేకపోయారన్న విషయం చరిత్ర నిరూపించింది. జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి, మిత వాద, అతివాద భావాలు వ్యక్తం చేసే వార్గాలుగా చీలిపోయింది.

భారతీయ బూర్జువాలు, మేధావులు, సంఘ సంస్కర్తల నాయకత్వాన గల భారతజాతీయ కాంగ్రెస్, తన వడిలోకి మహిళలను ఆకర్షించింది. ఈ కారణంగా భారతీయ మహిళలను ఆకర్షించింది. ఈ కారణంగా భారతీయ మహిళలను ఉద్ధరించి, పురుషులతో సమాన స్థాయిలో పని కల్పించకపోతే, రాజకీయంగా ఓటు హక్కు కోసం జరుపుతున్న పోరాటం వృధా అవుతుందన్న విషయాన్ని రాజకీయ సంస్కరణ వాదులు మరచిపోరాదని భారతజాతీయ కాంగ్రెస్ ప్రథమ మహాసభలలో బ్రిటిష్ అధికారి హ్యూమ్ హెచ్చరించారు. కాంగ్రెస్ సారధ్యం మహాత్మా గాంధీ స్వీకరించిన తరువాత "మహిళలకు పిలుపునిస్తూ పురుషుల వలె మహిళలకు కూడా స్వతంత్ర్య హక్కు వుందని స్పష్టం చేశారు. జాతిలో సగ భాగం స్త్రీలున్నారని, వారు లేనిదే స్వతంత్ర ఉద్యమం లేదని" గాంధీజీ అన్నారు. కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలన్నిటా మహిళలు పాల్గొనే అవకాశం గాంధీజీ కల్పించారు. మహిళలకు సాంఘిక, చట్టపరమైన హక్కులు, ఓటు హక్కు కావాలంటూ సాగిస్తున్న ఉద్యమానికి జాతీయ కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది.

సమాజంలోని విద్యావంతులైన వర్గాల నుంచి మహిళలు వచ్చి కాంగ్రెస్‌లో చేరసాగారు. 1889లో బొంబాయిలో జరిగిన అయిదవ కాంగ్రెస్ మహాసభలలో అయిదుగురు మహిళా ప్రతినిధులు కిడంబిని గంగూరి, స్వర్ణకుమారి, ఘోషాల్, పండిత రమాబాయి, విద్యాగౌరి నీలకంఠ, శ్రీమతి నికస్బా పాల్గొన్నారు. మహిళా ఉద్యమం, జాతీయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న ప్రముఖ మహిళలలో మేడమ్ కామా,

అనీబిసెంట్, మార్గరెట్ కజిన్, సరోజినినాయుడు ఉన్నారు. అనిబిసెంట్, సరోజి నాయుడు తరువాత 1917, 1925లలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులయ్యారు కూడా.

బెంగాల్‌లో 1905లో ప్రారంభమయిన విభజన వ్యతిరేక మహోద్యమం యావత్‌జాతిని జాగృతం చేసింది. మహోత్తుంగ సాగర తరంగాలవలె ఉధృతమవుతున్న జాతీయోద్యమాన్ని ముఖ్యంగా 'లాల్, బాల్, పాల్ త్రయం (లాలా లజపతిరాయ్, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్) నాయకత్వంలోని తీవ్రవాద ఉద్యమాన్ని అణచివేయడానికి అప్పటి వైస్రాయ్ లార్డ్ కర్జన్ బెంగాల్ విభజన ఆయుధాన్ని ప్రయోగింప యత్నించాడు. లాల్, బాల్, పాల్‌ల తీవ్రవాద ఉద్యమంలో అరబిందోఘోష్, భూపేందరనాథ దత్తా, రసబిహారీబోస్ తదితరులు కూడా చేరారు.

బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం తీవ్రగతిన వ్యాపించి జాతి అంతరాత్మను మేలుకొలిపింది. మహిళలు, పురుషుల ఐక్యతా చిహ్నంగా 'రాఖీబంధన్ పాటించారు. కుటుంబాలు నిరసన చిహ్నంగా ఇళ్ళలో వంటలు మానేశాయి. వేలాది మంది ప్రజలు పాల్గొనిన నిరసన ప్రదర్శనలో రవీంద్రనాథ ఠాగూర్ పాల్గొని తాను కూర్చిన దేశ భక్తి గేయం "జీవన సమయంలో, భావనలో కలసి మెలసి కదలాలి బెంగాలీ సోదర సోదరీమణులంతా!. ఐక్యతా రథంపై వారంతా పయనించాలి ఓ దేవా!" అంటూ పాడి ఉత్తేజపరిచారు. ఠాగూర్‌తోబాటు ప్రముఖ సాహితీవేత్తలు డి.ఎల్. రాయ్, అతుల్ ప్రసద్‌సేన్, రజనీ కాంతసేన్, సత్యేంద్రనాథ్ దత్తా, ముకుందదాస్, క్షిరోదె ప్రసాద్ విద్యాభినోదె అనేక దేశభక్తి గేయాలు, పద్యాలు, నాటకాలు రచించారు.

"స్వరాజ్-స్వదేశీ-జాతీయ విద్య" అనే నినాదాలతో చరిత్రాత్మకమయిన బహిష్కరణోద్యమం యావత్ భారతదేశమంతటా వ్యాపించింది. ముఖ్యంగా బెంగాల్, మహారాష్ట్ర, పంజాబ్‌లలో ఈ ఉద్యమం బలపడింది. చేతిగాజులు బద్దలుకొట్టి బ్రిటిష్ వస్తువులను, వస్త్రాలను తగులబెట్టి, బ్రిటిష్ గాజు పాత్రలను తుత్తునియలు చేసి మహిళలు సైతం ఉద్యమంలోకి దూకారు. స్వదేశీ వస్తువులపై మక్కువ పెరిగింది. రజనీకాంతసేన్ వ్రాసిన "మాతృభూమి పండించిన పత్తితో నేసిన ముతకనూలు వస్త్రాలకు స్వాగతం పలకండి సోదరులారా" అనే గేయం మార్మోగింది. పురుషులు, స్త్రీలు స్వదేశీమార్కులను నిర్వహించారు. అనేక పరిశ్రమలు స్వదేశీ పరిజ్ఞానంతో ప్రారంభించారు. పి.సి. రామ్ బెంగాల్ కెమికల్స్‌ను, జంషెడ్జి తాతా ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పారు. స్వదేశీ ఉద్యమం విదేశీ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారత్ పెట్టుబడిదారీ వర్గం జరుపుతున్న పోరాటంలో భాగమే. విదేశీ వస్తువుల బహిష్కరణోద్యమం విద్యారంగానికీ పాకింది. జాతీయ విద్యామండలిని నెలకొల్పారు. ఈ మండలి క్రమేపి జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో పరివర్తన చెందింది.

# సిస్టర్ నివేదితగా ఖ్యాతిగడించిన మార్గరెట్

నోబుల్, సరళాదేవి, మేడమ్ బికాజి రుస్తుమ్, కె.ఆర్.కామా వంటి ప్రముఖ మహిళలు సైతం అనేక విధాలుగా విప్లవోద్యమానికి దోహదం చేశారు. ప్రముఖ పార్శీ మహిళా విప్లవోద్యమ నాయకురాలు మేడమ్ కామా విదేశాలలో పర్యటించి భారత్‌స్వతంత్ర ఉద్యమం గురించి ప్రచారం చేసింది. విప్లవోద్యమ కార్యకర్తలకు విదేశాల నుంచి ఆయుధాలు సరఫరా చేసేందుకు విశేష కృషి చేసింది. 1907 ఆగస్టులో స్టట్‌గార్ట్ (జర్మని)లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు కాంగ్రెసుకు హాజరయి అక్కడే కామ్రేడ్ లెనిన్‌ను కలుసుకుంది. భారతదేశంలో బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రసంగించి వందేమాతరం నినాదంగల భారతజాతీయ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించింది. విదేశీగడ్డపై భారతజాతీయ త్రివర్ణపతాకం ఎగురవేసిన తొలి భారతీయ మహిళ ఆమె. విప్లవోద్యమం క్రమక్రమంగా భారతదేశమంతటా విస్తరించింది. బెంగాల్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కింగ్స్ ఫోర్డ్‌ను తుపాకీ గుళ్ళతో కాల్చి చంపయత్నించిన అమరవీరుడు ఖుదిరామ్‌బోస్‌ను ఉరితీయగా, అతని సహచరుడు ప్రఫుల్ల చాకి ఆత్మహత్య చేసుకొన్నాడు బెంగాల్, పంజాబ్, మహారాష్ట్రలలో విప్లవకారులు సంఘటితం కాసాగారు.

ఒకవైపు 1905లో రష్యాలో చెలరేగిన తొలి విప్లవం అంతర్జాతీయంగా కలకలం సృష్టించగా, మరో వైపు బెంగాల్‌లో విభజన వ్యతిరేకోద్యమం కొత్తమలుపు తిరిగింది. కాంగ్రెస్‌లోనే అభిప్రాయ భేదాలు పొడచూపాయి. మధ్యే మార్గం అనుసరించే ఆలోచనలు చేస్తున్నవారికి, కొందరు నిరసనగా గళమెత్తారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుంచి రాయితీలు కోరుతున్నవారు తమ బాణీ మార్చి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలంటూ నినదించారు. భారతీయ బూర్జువాలు ముందడుగు వేశారు. శ్రామికవర్గం సంఘటితం కాసాగింది. 1908లో బాలగంగాధర్ తిలక్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా జౌళి కార్మికులు చారిత్రాత్మకమైన సమ్మె చేశారు. స్పందించిన కార్మికలోకానికి, రష్యా నుంచి లెనిన్ జేజేలు పలికారు. నాటినుండి భారతదేశంలోని కార్మిక వర్గం, కర్షకులతో కలిసి, భారతీయ బూర్జువాల నాయకత్వంలోని కాంగ్రెస్ నిర్వహిస్తున్న జాతీయోద్యము, తీవ్రవాదుల విప్లవోద్యమాలతో బాటు, ప్రజా ఉద్యమాలు, వర్గపోరాటాలు నిర్వహిస్తూ వచ్చింది.

పాలనా సంస్కరణల ఎర చూపి స్వాతంత్రోద్యమ కెరటాలకు అడ్డుకట్ట వేయడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో భాగంగా 1909లో మింటో - మార్లే సంస్కరణలను ప్రకటించారు. 1911లో బెంగాల్ విభజన ప్రతిపాదన ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్‌లో అంతర్గతంగా రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో విప్లవభావాలతో ఉత్తేజితులయిన శ్రామికులు, కర్షకులు,

సామాన్యులు, మధ్యతరగతివారు, మేధావులు కలిసి విప్లవోద్యమాలనో, తీవ్రవాద ఉద్యమాలనో నిర్వహించ ప్రారంభించారు. గదర్ పార్టీ వంటి రహస్య సంస్థలు, ఇతర భారతీయ విప్లవకారుల గ్రూపులూ ఏర్పడ్డాయి. బెంగాల్‌లో 'అనుశీలన్', 'జుగాంతర్' పార్టీలు బహుళ ప్రచారంలోకి వచ్చి ప్రజలపై పట్టు సాధించాయి. ఈ విప్లవోద్యమాలలో మహిళలు చురుగ్గా పాల్గొనడం ప్రశంసనీయమని చెప్పాలి. అనేక మంది మహిళలు, గృహిణిలసైతం, ఈ విప్లవ పార్టీల రహస్య కార్యకలాపాలకు శాయశక్తులా సహాయపడ్డారు. మహిళలు, పురుషులతో కలిసి, కర్రసాము, బాకుల ప్రయోగం, రివాల్వర్ల కాల్చడంలో శిక్షణ పొందారు. సాయుధ విప్లవం నిర్వహించాలని, సైనికులంతా తిరుగుబాటు ప్రోత్సహించాలని విప్లవకారులు అభిలషించారు.

ప్రథమ ప్రపంచ యుద్ధ (1914-1918) సమయంలో రాజకీయ పరిస్థితులు శీఘ్రగతిన అనేక మార్పులు చెందాయి. యుద్ధానికి, నిర్బంధ నియామకం, అధిక పన్నుల విధింపును భారతీయులు నిరసించారు. దక్షిణాఫ్రికాలో అహింసా ఉద్యమానికి నాయకత్వం వహించి భారతదేశం తిరిగివచ్చిన గాంధీజి, భారత జాతీయ కాంగ్రెస్ సారధ్యం చేపట్టారు. ఈ లోగా ఇంగ్లాండ్ దేశానికి చెందిన థియోసాఫిస్టు అనిబిసెంట్ భారతదేశం వచ్చి 1907 లో థియోసాఫికల్‌సొసైటీ అధ్యక్షులయ్యారు. భారతదేశంలో జాతీయోద్యమానికి మద్దతు పలకడమే గాక, మహిళల హక్కుల్ని ఉద్యమాన్ని గట్టిగా సమర్థించింది.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనా పరిధికి లోబడి హోమ్‌రూల్ ఉద్యమానికి అనిబిసెంట్ పిలుపునిచ్చింది. తిలక్ వంటి అనేకమంది ప్రముఖులు బిసెంట్ ఏర్పాటు చేసిన హోమ్‌రూల్ లీగ్‌లో చేరారు. 1917లో ఆమె భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలయింది కూడా. 1917లో రష్యాలో సంభవించిన సోషలిస్టు విప్లవం ప్రపంచ చరిత్ర గతినే మార్చి వేసింది. ఆ విప్లవం తరువాత ప్రపంచ నాగరికత దృష్టి సోషలిజమ్ వైపుకు మళ్ళిందని లెనిన్ అన్నారు. క్రమక్రమంగా మార్క్సిజమ్ సిద్ధాంతం, ఆలోచనా విధానం భారతదేశంలో కూడా తన ప్రాబల్యాన్ని చూపింది. ఫలితంగా భారతీయ కార్మికవర్గ పార్టీగా కమ్యూనిస్టు పార్టీ 1921లో అవతరించింది.

ఈ లోగా 1920లో కార్మిక వర్గానికి అఖిలభారత సంస్థ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడింది. వివిధ రాష్ట్రాలలో రైతులకు కూడా సంఘాలు ఏర్పడ్డాయి. అవన్నీ కలిసి 1936లో అఖిలభారత కిసాన్ సభగా రూపొందాయి.

యుద్ధానంతరం తలెత్తిన ఆర్థిక సంక్షోభం సమాజంలోని బడుగువర్గాలకు చెందిన కార్మిక వర్గం, కార్మికులు, మధ్యతరగతి వారి జీవితాలపై విపరీత ప్రభావం చూపింది. తమ కోర్కెల సాధనకు కార్మికులు, కర్షకులు పోరాటాలు నిర్వహించ ప్రారంభించారు. బొంబాయిలో 1918 డిసెంబర్‌లో జరిగిన సమ్మెలో అనేకమంది మహిళా కార్మికులతో

సహా 1,25,000 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సమ్మెతో పోరాటాల ఎడ ఆకర్షితులయిన కార్మిక, కర్షక, మధ్యతరగతికి చెందిన మహిళలు అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి పాల్గొన్నారు.

మహిళలకు సైతం ఓటుహక్కు ఇవ్వాలంటూ 1917లోనే ఉద్యమం ఆరంభమయింది. అదే సంవత్సరం సరోజినినాయుడు, మార్గరేట్ కజిన్స్ (కార్యదర్శి) నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం మాంటేగ్ - ఛెమ్స్‌ఫర్డ్ మిషన్(సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ఫర్ ఇండియా మరియు వైస్రాయి) స్త్రీలకు విద్యావకాశాలు ఆరోగ్య, ప్రసూతి సంరక్షణ కల్పించాలని, ఓటుహక్కు కల్పించాలని కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి 14మంది మహిళలు ఈ ప్రతినిధి వర్గంలో పాల్గొన్నారు. ఓటుహక్కును విస్తరించి ప్రజలకు నేరుగా లభించేట్లు చూడాలని, ఓటుహక్కును విస్తరించే సమయంలో 'మహిళలు' కూడా మనుషులే! అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని, వారిని ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనర్హులుగా భావించకుండా పురుషులవలె ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని ఆ వినతి పత్రంలో డిమాండ్ చేశారు.

మహిళలకు విద్యావకాశాలు, నైపుణ్యంలో శిక్షణ, సాంఘిక సంక్షేమం కల్పించాలని డిమాండ్ చేశారు. కాని మాంటేగ్ వారి డిమాండ్లను అంగీకరించలేదు. దీంతో, మహిళల డిమాండ్ల సాధనకు వివిధ ప్రాంతాలలో ఆందోళనలు చేసి, ఆ డిమాండ్లకు విస్తృత ప్రచారం చేశారు. ఈ డిమాండ్లకు భారత జాతీయ కాంగ్రెస్ మద్దతు తెలిపి, మహిళల హక్కులకు జాతీయ ఆమోదముద్ర వేసింది. అనిబిసెంట్ అధ్యక్షతన 1917లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశం మహిళా ప్రతినిధి వర్గం మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ మిషన్‌కు సమర్పించినవినతి పత్రాన్ని సమర్థిస్తూ ఈ విధంగా తీర్మానం చేసింది. "లింగ బేధం" కారణంగా మహిళలను అనర్హులుగా చేయరాదు, ఓటుహక్కుకు సంబంధించి, వివిధ సంస్థలకు ఎన్నిక కావడం జరిగింది. పురుషులకు వర్తింపచేసే అర్హత-పరీక్షలు మహిళలకు సైతం వర్తింపచేయాలి. మీరు పార్లమెంట్‌కు సమర్పించే ఓటుహక్కు ముసాయిదా బిల్లును మహిళల హక్కు విషయమై స్పష్టమైన పదజాలంతోపేర్కొని, భారతీయులలో అర్థభాగమైన మహిళలను, ఓటుహక్కు సంఘం ఇష్టాయిష్టాలకు వదలకుండా చూడండి."

1919లో ఓటు హక్కు గురించి పరిశీలన జరిపేందుకు వచ్చిన సౌత్ బరో కమీషన్, అనిబిసెంట్ వచ్చినప్పుడు సరోజినీ నాయుడు మరో మహిళా ప్రతినిధి వర్గాన్ని తోడ్కొని, కమీషన్‌ను కలుసుకుని మహిళలకు సమానంగా ఓటు హక్కు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఆకమీషన్ మళ్ళీ ఈడిమాండ్లను త్రోసిపుచ్చింది. అయితే మహిళల సంఘటిత శక్తిని కమీషన్ ప్రశంసించింది. మహిళలకూ ఓటు హక్కు కల్పించవలసిందేనని కమీషన్ పార్లమెంట్‌కు సిఫారసు చేయకపోయినా, తన వైఖరిని మార్చుకుని ఈ అంశం, స్థానిక విషయంగా భావించి భారతీయ శాసన కర్తలకు వదలి వేయవలసిందని సలహా ఇచ్చింది.

ఈ సంఘటన తరువాత ఒక్కొక్క రాష్ట్రము మహిళలకు ఓటు హక్కు క్రమేపీ కల్గించాయి. 1921లో మద్రాస్ శాసన మండలి ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ముందంజ వేసింది. 1929నాటికి భారత దేశంలో అన్నిరాష్ట్రాలు, పురుషులతో సమానంగా, మహిళలకు ఓటు హక్కు కల్పించాయి. మహిళల ఓటు హక్కు ఉద్యమ సారధి మార్గరెట్ కజిన్స్ మహిళలకు ఓటు హక్కు లభించడంతో అమితోత్సాహంతో మహిళలను అభినందించారు. "మహిళలకు ఓటుహక్కు కల్పించి, భారతీయ పురుషులు గొప్ప విజ్ఞతను, రాజనీతిజ్ఞతను, ప్రదర్శించి, ప్రజాస్వామ్య విలువలను అవగాహన చేసుకుని, మహిళల ఆశయాలను సానుభూతి దృక్కోణంనుండి వీక్షించి, రాజకీయ చరిత్రలో మున్నెన్నడూ లేని విధంగా ధైర్యసాహసాలను ప్రదర్శించి చరిత్రాత్మకమయిన నిర్ణయం తీసుకున్నారు". అని ఆమె ప్రశంసించారు.

అనీబిసెంట్ వలె మార్గరెట్ కజిన్స్ కూడా ఐర్లాండ్ నుండి వచ్చిన వారే. ఆమె ఐర్లాండ్‌లో మహిళల ఓటుహక్కుల సంఘం స్థాపించారు. 1915లో భారత దేశం వచ్చి, అనిబిసెంట్ సంస్కరణోద్యమాలకు చేయూతగా నిలిచారు. 1916లో పూణెలోగల ఇండియన్ ఉమెన్స్ యూనివర్శిటీ అసోసియేషన్‌లో సభ్యురాలై మహిళల విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమించారు. మార్గరెట్ కజిన్స్ ప్రేరణతో 1917లో దిఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్ ఏర్పడింది. ఈ సంస్థకు అనిబిసెంట్ తొలి అధ్యక్షురాలు కాగా మార్గరెట్ కజిన్స్ కార్యదర్శి. 1926లో ఆలిండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ ఏర్పడేంత వరకూ మహిళలహక్కులు, డిమాండ్స్ చర్చించేందుకు ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్ కేంద్రస్థానంగా ఉండేది. ఆలిండియా ఉమెన్స్‌కాన్ఫరెన్స్ శాఖలు శ్రీనగర్, మద్రాస్, కాలికట్, తంజావూర్, విజయవాడ, బొంబాయిలలో ఏర్పడి క్రమేపి భారత దేశ మంతటా విస్తరించాయి.

మాంటేగ్-ఛెమ్స్ ఫర్డ్ మిషన్ వైఫల్యం చెందడంతో 1919లో కొత్త గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టాన్ని పాస్ చేశారు. ఇది భారత దేశ మంతటా నిరసనోద్యమానికి కారణమైంది. రౌలట్ చట్టంగా పిలువబడే ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ భారతీయులు ఉవ్వెత్తున ఆగ్రహాన్ని ప్రదర్శిస్తూ విరుచుకుపడ్డారు. దీనికి తోడు ఖిలాఫత్ ఉద్యమం భారతీయ ముస్లింలను రెచ్చగొట్టింది. బ్రిటీష్ సామ్రాజ్యవాద ధోరణికి వ్యతిరేకంగా హిందువులు, ముస్లింలు సంయుక్తంగా పోరాటం ప్రారంభించారు. 1919ఏప్రిల్ 13వ తేదీన పంజాబ్‌లోని జలియన్ వాలాబాగ్‌లో సమావేశమైన వేలాది మంది భారతీయులు, ముస్లింలను, జనరల్ డయ్యర్ ఆదేశాలపై, బ్రిటన్ సైన్యం కాల్చిచంపింది. ఈ దారుణ మారణకాండలో అమాయకులైన స్త్రీలు, పురుషులు, పిల్లలు అనేకులు తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన జరిగిన వెంటనే సైనిక శాసనం అమలు చేశారు. బ్రిటిష్ సైనికులు స్త్రీ, పురుషులను విచక్షణా రహితంగా లాఠీలతో మోదారు. చివరకు

స్త్రీల శీలాన్ని కూడా హరించారు. దీంతో భారత దేశమంతా తిరుగుబాటు చేసింది. రబీంద్రనాథ్ ఠాగూర్, తనకు బ్రిటిష్ పాలకులు మెచ్చి ఇచ్చిన నైట్ హుడ్‌ను బ్రిటిష్ సైనికుల అరాచక చర్యలకు నిరసనగా త్యజించాడు. యుద్ధం తరువాత తలెత్తిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో కార్మికులు, కర్షకులు, విద్యార్థులు ఉద్యమాలు నిర్వహించారు. బ్రిటిష్ ప్రభుత్వం 'విభజించు పాలించు' అనే సూత్రం ఆధారంగా ప్రజలలో అనైక్యత ప్రోత్సహించింది. చివరకు విఫలమయింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో భారతీయులు, ముస్లింలు సంఘటితమయ్యారు. 1920లో ఒక పక్క ఆలీ సోదరులు మౌలానా మహ్మద్ ఆలి, మౌలానా షౌకత్ ఆలీ నాయకత్వంలో ఖిలాఫత్ ఉద్యమం, మరో వైపు గాంధీజి నాయకత్వాన అహింస, సహాయనిరాకరణ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.

సహాయ నిరాకరణోద్యమంలో ఈదిగువ నినాదాలు ప్రధానమయినవి. (1) ప్రభుత్వ పురస్కారాలు, బిరుదులు బహిష్కరణ (2) బ్రిటిష్‌పాలనా బహిష్కరణ, (3) ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల బహిష్కరణ (4) బ్రిటిష్ కోర్టుల బహిష్కరణ (5) సైనికుల రిక్రూట్‌మెంట్‌కు నిరసన (6) కౌన్సిల్ బహిష్కరణ (7) బ్రిటన్ వస్తువుల బహిష్కరణ

సహాయ నిరాకరణోద్యమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. బెంగాల్‌లో మహిళా జాతీయోద్యమ కార్యకర్తలు బెంగాల్ ప్రావెన్షియల్ కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగమయిన మహిళా కర్మసమాజ్ పతాకం క్రింద సంఘటితమై సమావేశాలు నిర్వహించి సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రచారం చేశారు. కార్యకర్తలను చేర్చుకున్నారు. మహిళలు తమ గాజులను తీసివేశారు. విదేశీ చీరలను అగ్ని కీలలకు ఆహుతి చేశారు. దేశ బంధు చిత్తరంజన్‌దాస్‌సతీమణి బసంతీదేవి, సోదరి ఊర్మిళాదేవి జ్యోతింద్రమోహన్ సెన్ గుప్త సతీమణి నెల్లీసెన్ గుప్త, మోహిని దేవి, జ్యోతిర్మయి గంగూలి లావణ్య ప్రోవచందీ తదితరులతో కలిసి బెంగాల్ మహిళా ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. గాంధీజీ సతీమణి కస్తూర్‌బా గాంధీ, లాలా లజపతిరాయ్ సతీమణి రాధాదేవి కూడా ఉద్యమంలో భాగస్వాములయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ మాతృమూర్తి శ్రీమతి మోతీలాల్ నెహ్రూ ఈ ఉద్యమాన్ని బలపరిచి అతి సాహసోపేతమయిన చర్య తీసుకుంది. గౌహతి, అస్సామ్‌లలో అనేకమంది మహిళా వలంటీర్లను చేర్చుకున్నారు, పంజాబ్, సింధ్ మహిళలు సైతం వెనుకంజవేయలేదు. ఖిలాపత్ ఉద్యమ నాయకులు ముహమ్మద్ ఆలి, సౌకత్ ఆలిల మాతృమూర్తి, ముస్లిం మహిళల సంఘ ముఖ్యనాయకురాలు, ఖిలాఫత్ ఉద్యమ కార్యకర్త అయిన బాయి అమ్మన్ (అబది బానో బేగమ్ )పేరు ఈ సందర్భంగా పేర్కొనదగ్గది. బొంబాయిలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ పర్యటనకు నిరసనగా మహిళలు సమావేశాలు జరిపారు. మహిళా ఉద్యమాలకు

లక్నో కూడా కేంద్రంగా మారింది. అక్కడ మహిళలు ఖద్దరు రక్షణార్థం సమావేశాలు నిర్వహించారు. శ్రీమతి అబ్దుల్ కాదిర్ అధ్యక్షతన,మహిళల కార్యక్రమాలను నిర్వహణకు ఒక కమిటీ ఏర్పడింది. అత్యధిక సంఖ్యలో కాకపోయినా అన్ని రాష్ట్రాలకు చెందిన మహిళలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు.

ఈ రాజకీయ ఉద్యమంతో బాటు, ఉన్నత వర్గాలకు చెందిన అత్యున్నత మహిళా నాయకులు మహిళలకు విద్యా,సాంఘిక న్యాయపరమైన హక్కులుసాధించేందుకు తమ పోరాటం కొనసాగించారు. అఖిల భారత మహిళల కాన్ఫరెన్స్ (ఏ.ఐ.డబ్లు.సి) 1929లో పూణేలో జరిగింది. బరోడా మహారాణి చిమ్నాబాయి గైక్వార్ అధ్యక్షులుగా, మార్గరెట్ కజిన్స్ కార్యదర్శిగా ఎన్నికయిన ఈ సమావేశంలో సరోజిని నాయుడు, కమలాదేవి ఛటోపాధ్యయ, రేణుకా రాయ్, రాజ్‌కుమారి అమృత్‌కౌల్, రామేశ్వరి నెహ్రూ, బేగమ హమీద్ అలీ, డ్యాక్టర్ ముత్తులక్ష్మి రెడ్డి వంటి మహిళా ప్రముఖులు పాల్గొన్నారు. ప్రాథమిక విద్య, కళాశాల, వయోజన విద్యకు సంబంధించిన అనేక విద్యా విషయాలపై ఈ కాన్ఫరెన్స్ తీర్మానాలు ఆమోదించింది. విద్యాభ్యాసానికి ఆటంకంగా నిలిచిన బాల్య వివాహాలను ఖండిస్తూను, శాసనసభ పరిశీలనకు రానున్న "అనుమతి వయసు"(ఏజ్ ఆఫ్ కన్సెంట్)పై సర్ హరిసింగ్ గౌర్ ప్రతిపాదించిన బిల్లుకు మద్దతు తెలుపుతూను, తీర్మానాలు అమోదించింది. మహిళలు, పిల్లల సంక్షేమం, అభ్యున్నతి ధ్యేయం తమ లక్ష్యాలు, ఉద్దేశ్యాలు అవి రాజకీయ ఉద్దేశాలతో తమ సంస్థ స్థాపించలేదని, ఏ.ఐ.డబ్లు.సి ఆదినుంచి ప్రకటిస్తూ వచ్చింది. బాల్యవివాహాలు, బహు భార్యత్వం, పరదా పద్ధతి, కట్నం, విధవ పునర్ వివాహం, మహిళలకు ఆస్తి హక్కు వంటిఅంశాలపై ఏ.ఐ.డబ్ల్యు.సి. దృష్టి కేంద్రీకరించి, వాటికి తగు శాసనాలు రూపొందించేందుకు ఉద్యమాలు, పోరాటాలు, సమావేశాల ద్వారా రంగం సిద్ధం చేస్తోంది. ఏ.ఐ.డబ్ల్యు.సి అవతరించకముందు, కొంతమంది మహిళా నాయకులు 1917నుంచే మహిళలకు ఓటు హక్కు ఉద్యమాన్ని ప్రోత్సహించారు. రాజకీయాలకు తాము దూరమని, మహిళల సాంఘిక ప్రగతికే పని చేస్తామని ఏ.ఐ.డబ్ల్యు.సి తొలుత ప్రకటించినా, ఆనాడు దేశాన్ని పాలిస్తున్నది బ్రిటిష్ ప్రభుత్వం కనుక, భారతీయ మహిళలకు హక్కులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని ఆ ప్రభుత్వానికి నచ్చచెప్పి, తెలియపరచేందుకుగాను, ఏ.ఐ.డబ్ల్యు.సి రాజకీయాలలోకి దిగివలసి వచ్చిన పరిస్థితులను ఆనాటి వలస భారత దేశం కల్పించింది.

లండన్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాలకు తమ ప్రతినిధులను ఆహ్వానించాలని 1928లో ఏ.ఐ.డబ్ల్యు.సి.డిమాండ్ చేస్తూ, తమ ప్రతినిధులుగా సరోజినీనాయుడు, డ్యాక్టర్ ముత్తు లక్ష్మి రెడ్డి, రామేశ్వరి నెహ్రూ పేర్లను సూచించింది. కాని బ్రిటిష్ ప్రభుత్వం వారి డిమాండ్లను అంగీకరించేందుకు తిరస్కరించింది. రెండవ రౌండ్ టేబుల్

సమావేశానికి సరోజిని నాయుడు పేరు ప్రతినిధి వర్గంలో చేర్చినా, మహిళల ప్రతినిధిగా మాత్రం కాదు. ఏది ఏమైనా, సరోజిని నాయుడు 1. మహిళలకు వయోజన ఓటు హక్కు కావాలని, 2. సంయుక్త ఓటర్ల జాబితా రూపొందించాలని, 3. మహిళలకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించరాదని కోరుతూ, మహిళల తరపున ఒక వినతి పత్రం బ్రిటిష్ ప్రభుత్వానికి సమర్పించింది.

మహిళలకు సంబంధించిన సంస్కరణల ప్రతిపాదనలు బ్రిటిష్ పార్లమెంటు ముందుకు చర్చకు రానున్నందున, పార్లమెంటు జాయింట్ సెలెక్ట్ కమిటీకి తమ అభిప్రాయాలుతెలిపేందుకు ముగ్గురు సభ్యుల ప్రతినిధి వర్గాన్ని పంపవలసిందిగా ఒక దశలో ఏ.ఐ.డబ్ల్యు.సి.ని ప్రభుత్వం కోరింది బేగమ్ హమీద అలీ. రాజ్‌కుమారి అమృత్ కౌర్ ,డాక్టర్ ముత్తు లక్ష్మిరెడ్డి లండను వెళ్ళి జాయింట్ సెలెక్ట్ కమిటీకి తమ అభిప్రాయాలు తెలియజేశారు. అక్కడ వారు బ్రిటిష్ మహిళల సంఘం, మహిళల అంతర్జాతీయ అలయన్స్ ప్రతినిధులను కలుసుకున్నారు. ఆ తరువాత ఐక్యరాజ్యసమితి నుంచి ఏ.ఐ.డబ్ల్యు.సి.కి అనధికార ప్రతిపత్తి లభించింది. సమితి సహాయ సహకారాలతో పని చేయడం ప్రారంభించింది.

జాయింట్ సెలెక్ట్ కమిటీ వద్దకువెళ్ళి విజ్ఞాపన పత్రం సమర్పించిన మహిళా ప్రతినిధి వర్గానికి బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి నిరాశ, విసుగు కలిగించింది. మహిళలు కోరిన డిమాండ్ల పట్ల, భారతీయులను విభజించే ఆమోదించిన కమ్యూనల్ అవార్డ్ ఎడల బ్రిటిష్ ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరితో మహిళా ప్రతినిధి వర్గానికి బ్రిటిష్ ప్రభుత్వం పై గల భ్రమలు తొలగిపోయాయి. క్రమేపీ, భారత దేశంలోని స్వాతంత్ర్య ఉద్యమానికి మహిళా నాయకులు చేరువకాసాగారు. 1930లో రౌండ్ టేబుల్ సమావేశం విఫలమయిన తరువాత గాంధీజీ నాయకత్వంలో ప్రారంభమయిన ఉప్పు సత్యాగ్రహంలో అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

రాజకీయ రంగం తీవ్ర గతిన అనేక మార్పులకు లోనయింది. జాతీయ కాంగ్రెస్ చేపట్టిన జాతీయోద్యమంతో పాటు, విప్లవకారుల తీవ్రవాద ఉద్యమం, కమ్యూనిస్టు కార్యకలపాలు, సిద్ధాంతం భారతదేశమంతటా వ్యాపించింది. బ్రిటిష్ పాలకులు ఈ మూకుమ్మడి తిరుగుబాటుతో బెంబేలెత్తి కమ్యూనిస్టులపై తమ దమననీతిని, అణచివేత ధోరణిని ప్రదర్శించసాగారు. 1924లో కాన్పూర్ బొల్షివిక్ కుట్ర కేసు మోపారు. 1925లో విప్లవ కారులయిన టెర్రరిస్టులపై కాకోరి కుట్రకేసు మోపారు. రామ్‌ప్రసాద్ బిస్మిల్, రోషన్ లాల్, అష్ఫాఖుల్లా, రాజేన్ లహరి అనే నలుగురు విప్లవకారులను ఉరి తీశారు. బెంగాల్‌లో దక్షిణేశ్వర్ బాంబుకేసులో అనేకమంది విప్లవ కారులను అరెస్టు చేశారు.

నూతన సంస్కరణల నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వం సైమన్ కమీషన్ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. కాని భారత దేశంలో సైమన్ కమీషన్కు నిరసన నినాదాలు ఎదురయ్యాయి. "సైమన్ కమీషన్ను బహిష్కరించండి", "సైమన్ గో బ్యాక్" అనే నినాదాలతో దేశమంతటా ప్రజలు ఉద్యమించారు. బొంబాయి, బెంగాల్లలో శ్రామికవర్గ ఉద్యమం తిరిగి ప్రజ్వరిల్లింది. 1928లో బొంబాయిలో గిర్నికామ్గార్ యూనియన్ సుదీర్ఘ సమ్మె, బెంగాల్లో రైల్వే, జూట్మిల్ సమ్మె లక్షలాది మంది కార్మికులను వర్గ పోరాటాలలోకి ఆకర్షించాయి. 1929లో కమ్యూనిస్టులను అణచివేసేందుకై బ్రిటిష్ ప్రభుత్వం చారిత్రాత్మకమయిన మీరట్ కుట్ర కేసును భారత కమ్యూనిస్టు పార్టీ సంస్థాపకులలో ఒకరైన ముజఫర్ అహ్మద్ తో సహా అనేకమంది కమ్యూనిస్టు నాయకులపై మోపింది. 1929లోనే లాహోర్ కుట్ర కేసు ప్రారంభించారు. భగత్సింగ్, బటుకేశ్వర్ దత్, జతీన్ దాస్లు ఇతర ఖైదీలు, రాజకీయ నిర్బంధితుల గౌరవ మర్యాదలు కాపాడేందుకు, నిరాహార దీక్ష ప్రారంభించారు. నిరాహార దీక్షలోనే జతీన్ దాస్ 63 రోజుల తరువాత మృతి చెందడంతో, ప్రభుత్వం డిటెన్యూల డిమాండ్లకు తలొగ్గక తప్పలేదు. జతీన్దాస్ తరువాత 1931 మార్చి 23న బ్రిటిష్ పాలకులు భగత్ సింగ్ను ఉరి తీయడంతో, సింగ్ అమరత్వం పొందాడు.

నివురుగప్పిన నిప్పులా గల ఈ రాజకీయ నేపథ్యంలో 1929 డిసెంబర్లో జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వాతంత్ర్యం తీర్మానాన్ని ఆమోదించింది. 1930 జనవరి 26న దేశమంతటా త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించి సంపూర్ణ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతామని ప్రతినబూనింది.

1930 ఏప్రిల్లో గాంధీజీ చారిత్రాత్మక మయిన ఉప్పు సత్యాగ్రహాన్ని, 'దండియాత్ర' ను ప్రారంభించారు. వేలాది మంది స్త్రీ, పురుషులు ఈ పౌరసహాయంతో నిరాకరణోద్యమంలో పాల్గొని బ్రిటిష్ సైనికుల దమనకాండకు, హింసాకాడకు గురయ్యారు. పౌరసహాయ నిరాకరణ ఉద్యమంలో మహిళలు పాల్గొనడం విశేషం. గాంధీజిని అరెస్టు చేశారు. ఆయనకుడి భుజంగా వ్యవహరించే సరోజిని నాయకుడుకూడా ఆ యన మార్గాన్నే ఎంచుకుంది. బసంతీదేవి, మోహినిదేవి, ఊర్మిళాదేవి, జ్యోతిర్మయి గంగూలి, మణిబెన్ పటేల్, హేమ ప్రావీ మజుందార్,హంసామెహతా, సుచేతా కృపలాని, కమలాదేవి చటోపాధ్యాయ తదితర మహిళా నాయకులు , వేలాది మంది మహిళా

కార్యకర్తలు ఈ పౌర సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. బొంబాయి, గుజరాత్, బెంగాల్లలో మహిళా సంఘాల సంఖ్య పెరిగింది. పౌర సహాయక నిరాకరణ ఉద్యమం నిమిత్తం బెంగాల్లో లేడీస్ పికెటింగ్ బోర్డ్, నారీ సత్యాగ్రహకమిటీ, నిఖిల్ జాతీయ నారీ సంఘం, రాష్ట్రీయ మహిళా సంఘ వంటి అనేక మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. అయితే ఈ సంస్థలన్ని చట్టవిరుద్ధ సంస్థలుగా బ్రిటిష్ ప్రభుత్వం

ప్రకటించింది. సుభాస్ చంద్రబోస్ సహకారంతో లతికా ఘోష్, మహిళా రాష్ట్రీయ సంఘం స్థాపించింది. ఊర్మిలాదేవి, మోహినిదేవి, జ్యోతిర్మయి గంగూలి, హేమప్రోభదాస్‌గుప్తా, ఆషాలతదాస్, చిమన్ ప్రతిభాదేవి తదితర ప్రముఖులు నారి సత్యాగ్రహ కమిటి నిర్వాహకులుగా వ్యవహరించారు. లేడీస్ పికెటింగ్ బోర్డ్‌ను బెంగాల్ ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ శాఖగా బెంగాల్ మహిళలు ఏర్పాటు చేశారు. సభలు, ఊరేగింపులు, విదేశీ వస్తువులు వాడకం బహిష్కరణకు, వాడకం వద్దని పికెటింగ్, ఖద్దరు వడికి నేయవలసిందిగాను, తదితర కార్యక్రమాలను చేపట్టడం, ప్రచారం చేయడం ఈ బోర్డు ముఖ్య విధులు, పౌర హక్కుల సహాయ నిరాకరణ ఉద్యమానికి సంబంధించి బెంగాల్‌లో అనేక మహిళా సదస్సులు, సమావేశాలు జరిగాయి. ఊర్మిళాదేవి అధ్యక్షతన కామిల్లాలో జరిగిన ఒక సమావేశంలో ఈ దిగువ అంశాలపై తీర్మానాలు ఆమోదించారు.

1. మహిళా సమితుల ఏర్పాటు ఆవశ్యకత అభ్యర్థన
2. విదేశీ వస్తువుల బహిష్కరణను ప్రోత్సహించడం
3. హిందూ-ముస్లిమ్ ఐక్యతను నెలకొల్పడం
4. అస్పృశ్యతా నివారణ, పరదా పద్ధతిపై పోరాటం
5: జైళ్ళలో ఇంకా మగ్గుతున్న డిటెన్యూల బహిరంగ విచారణకు డిమాండ్
6. కాంగ్రెస్ ఉద్యమాలకు స్త్రీల మద్దతు అభ్యర్థన

ఈ విధంగా దేశ భక్తితో ఉత్తేజితులయిన వేలాదిమంది మహిళలు అన్ని కట్టుబాట్లను తెంచుకొని, నడివీధులలోకి వచ్చి నిర్భయింగా స్వతంత్రం కోసం పోరాడారు. 1930-31 మధ్య జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో సుమారు 20 వేల మంది మహిళలు అరెస్టయి జైళ్ళపాలయ్యారు. ఈ ఉద్యమంలో అరెస్టయిన ప్రతి ఆరుగురిలో ఒకరు మహిళ ఉన్నట్లు నమోదయింది. అయితే బ్రిటిష్ పోలీసుల నిర్దాక్షిణ్య, నిరంకుశ దమనకాండ స్త్రీ, పురుషులనే విచక్షణా జ్ఞానాన్ని మరపించింది. కొన్ని సందర్భాలలో వారు మహిళల ఎడ నీత బాహ్యంగా, పశువులలా క్రూరంగా వ్యవహరించారు. 1933 మార్చి 15న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన బులిటిన్‌లో ఈవిధంగా పేర్కొన్నారుః

"అన్ని ప్రావిన్షియల్ ప్రభుత్వాలలో మహిళలంటే గౌరవభావం లోపించినట్లయింది. దూషణలు, మహిళలను కొట్టడం, చివరకు శీలహననం వంటి దుష్కృత్యాలను మరో మాట లేకుండా, అనుమతించారు.

అయితే పురుషలతో బాటు స్త్రీలు సైతం స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో వీర మహిళలవలె విజృంభించారు. పౌర సహాయ నిరాకరణ ఉద్యమం ఉపసంహరించుకున్న

తరువాత గాంధీజి ఇలా అన్నారు. "స్వతంత్ర పోరాటంలో మహిళల పాత్ర సువర్ణాక్షరాలలో లిఖించదగ్గది"

పౌర సహాయ నిరాకరణోద్యమంతో బాటు బెంగాల్‌లోని విప్లవ కారులు ఉద్యమించారు. సూర్యసెన్(మాస్టర్‌దా) నాయకత్వంలో 1930 ఏప్రిల్ 8న విప్లవకారులు చిట్టాగాంగ్ ఆయుధాగారాన్ని ముట్టడించి చేజిక్కించుకున్నారు. చిట్టగాంగ్‌కు బానిస పాలన నుంచి విముక్తి కలిగినట్లు ప్రకటించారు. చిట్టగాంగ్ విముక్తి విప్లవ కారులు, బ్రిటీష్ సైన్యాల మధ్య అతి తీవ్రంగా జరిగిన యుద్ధంలో 12 మంది విప్లవ కారులు, వంద మంది బ్రిటిష్ సైనికులు హతులయ్యారు. విప్లవ కారులు జలాలాబాద్ రేంజికి వైదొలగారు. రెండు సంవత్సరాల తరువాత 1932 సెప్టెంబర్ 24న ప్రీతిలత పోద్దార్ అనే సాహస యువతి, ఎనిమిది మంది కుర్రవాళ్ళతో కలసి పహార్‌తోలి వద్దగల చిట్టగాంగ్ రైల్వే యూరోపియన్ క్లబ్‌పై దాడిచేశారు. ఈ దాడిలో ఒక యూరోపియన్ మహిళ తుపాకి కాల్పులో మరణించింది. బ్రిటిష్ సైనికుల నిర్బంధం బారిన పడకుండా ఉండేందుకు ప్రీతిలత తన వద్ద దాచుకున్న పొటాషియమ్‌సైనైడ్ అనే రసాయనాన్ని మింగి క్లబ్‌కు పదిగజాల దూరంలో ప్రాణాలు విడిచింది. ఈ రకంగా ఈ ఉద్యమంలో అమరత్వం పొందిన తొలి మహిళగా ప్రీతిలత చిరస్మరణీయరాలయింది. చిట్టగాంగ్ విప్లవ కారుల దళంలో కల్పనాదత్త తదితర బాలికలు సైతం సభ్యులే. విప్లవోద్యమాలు బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలకు కార్చిచ్చువలె వ్యాపించాయి. విప్లవ దళ సభ్యులపై బ్రిటిష్ ప్రభుత్వం మున్నెన్నడూ లేని విధంగా దమనకాండను ప్రయోగించింది. సూర్యసేన్(మాస్టర్‌దా)ను 1934 జనవరి 12న ఉరితీశారు. ప్రజల హృదయాలలో మాస్టర్‌దా అమరవీరుడిగా చిరస్థాయిగా నిలచిపోయాడు. ఈ ఉద్యమంలో అమరవీరులయిన బినయ్-బాదల్-దినేష్ త్రయాన్ని తదితరులను స్వేచ్ఛా కాముకులయిన ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారు. జైళ్ళలో నిరాయుధులుగా మగ్గుతున్న విప్లవ యోధులపై ఇంగ్లీష్ జైయిలర్లు తుపాకి గుళ్ళ వర్షం కురిపించి తమ ప్రతాపం చాటుకున్నారు. వేలాది మంది కార్యకర్తలను జైళ్ళలో కుక్కి, అనేక మందిని అండమాన్ సెల్యులర్ జైళ్ళకు పంపించారు.

ఈ విప్లవయోధుల దళంలో శాంతి ఘోష్, సునితా దత్త, కల్పనాదత్త, బీనాబాస్(భౌమిక్) వంటి వీరోచిత మహిళలు సభ్యులుగా, ప్రత్యక్షకార్యాచరణలో పాల్గొని దీర్ఘకాలం జైలు శిక్ష అనుభవించారు. వీరుకాక విప్లవోద్యమంలో బెంగాల్ అంతటా ప్రముఖ పాత్ర వహించిన మహిళలలో లీలారాజ్, ఉజ్జల మజుందార్, కమలాఛటర్జీ (ముఖర్జీ) సుహాసిని గంగోలీ, ఇందుసుధాఘోష్, కమలాదాస్ గుప్త తదితర వందలాది సంఖ్యలో మహిళలు పాల్గొని ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆనాడు విప్లవ శంఖం పూరించిన అనేక మంది మహిళలు, స్వతంత్ర్యానికి పూర్వం, తరువాత మహిళలు చేపట్టిన ప్రజాస్వామ్య ఉద్యమాలలో పాల్గొన్నారు.

20వ దశాబ్దపు రెండవ, మూడవ దశకాలలో అంటే స్వతంత్ర్యోద్యమం మంచి ఉధృతంగా ఉన్నదశలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో కొన్ని సందర్భాలలో రాజీ పడుతూ, మరి కొన్ని సందర్భాలలో పోరాట ధోరణిలో ఉండే జాతీయ కాంగ్రెస్‌లోని మితవాద, అతివాద వర్గాలు, విప్లవ వాదుల తీవ్రవాద ఉద్యమం, కమ్యూనిస్టుల, ఇతర వామపక్షాల నాయకత్వంలో కార్మికుల, కర్షకుల, స్వేదం చిందించి శ్రమించే శ్రమజీవుల (కాంగ్రెస్ నాయకత్వాన జరుగుతున్న జాతీయ ఉద్యమాలలో వీరూ భాగస్వాములే) వర్గపోరాటం, అనే మూడు వైఖరులు పటిష్టంగా కానవచ్చాయి. 1930ల తొలిదినాలలో ఉప్పు సత్యాగ్రహం, చిట్టిగాంగ్ ఆయుధా గార దాడి, ఇతర విప్లవోద్యమాలు, కమ్యూనిస్టు నాయకులు ముజఫర్ అహ్మద్ తదితరులపై మోపిన మీరట్ కుట్ర కేసులో, వారికి జీవిత ఖైదు లేదా దీర్ఘకాలిక జైలు శిక్ష వంటి సన్నివేశాలు కానవచ్చాయి.

ఈ ఉద్యమాలన్నిటిలో కూడా, మహిళలు పాల్గొనడం విశేషం, ప్రశంసనీయం. గమనించి గుర్తించవలసిన అంశం మరొకటి ఏమిటంటే, విద్యార్థుల రంగప్రవేశం, సహాయ నిరాకరణ ఉద్యమంలో విద్యార్థులు మూకుమ్మడిగా పాల్గొన్నారు. జాతీయ కాంగ్రెస్‌లో అంతర్గతంగా, బాహ్యంగా వామపక్షశక్తులు ఎదగడం, రాజీ విధానాలను వ్యతిరేకించడంతో, విద్యార్థి ఉద్యమాలు వామపక్ష ధోరణిలో రూపుదిద్దుకున్నాయి. వారు బ్రిటిష్ సామ్రాజ్యవాద శక్తులంతో రాజీపడటానికి ససేమిరా అంగీకరించలేదు. కాంగ్రెస్‌లోని వామపక్ష నాయకులుగానే ఉంటూ 1938లో కాంగ్రెస్ అధ్యక్షులైన, తరువాత ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించిన సుభాష్ చంద్ర బోస్, తదితర విప్లవోద్యమ నాయకులు, కమ్యూనిస్టు పార్టీని, విద్యార్థులను అమితంగా ప్రభావితం చేశారు. 1936లో విద్యార్థుల స్వంత సంస్థగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య అవతరించింది. ఈ ఉద్యమంలో బెంగాల్ విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించారు.

అండమాన్ ఖైదీలను విడుదల చేయవలసిందని, వారిని స్వదేశానికి పంపించి వేయవలసిందని, డిమాండ్ చేస్తు విద్యార్థులు 1937-38లో అతి బలమైన విస్తారమైన ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ ఉద్యమ సమయంలో (1937-40)లో అనేకమంది విద్యార్థినులు సైతం సమావేశాలు, ప్రదర్శనలలో పాల్గొన్నారు. బెంగాల్ నుంచి కనక్‌దాస్‌గుప్తా (ముఖర్జీ), పంజాబ్ నుంచి పెరిన్ బరువా (రమేశ్‌చంద్ర), బొంబాయి నుంచి నర్గిస్ బాట్లీవాలా వంటి ప్రముఖ విద్యార్థినులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేష్ ఆధ్వర్యంలో 1940 జనవరిలో లక్నోలో అఖిల భారత విద్యార్థినుల సదస్సును వారు నిర్వహించారు. సరోజిని నాయుడు ముఖ్య అతిధిగా, రేణురాయ్ (చక్రవర్తి) అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినుల నిర్దిష్టమైన సమస్యలతోబాటు ఈ సమావేశం మహిళా ఉద్యమానికి సంబంధించిన అనేక సమస్యలను చర్చించి తీర్మానాలు

ఆమోదించింది. చట్టం విషయంలో స్త్రీ, పురుషులకు సమానత్వం, వివాహ,విడాకుల చట్టానికి సంబంధించి సమానదృష్టి, సాంఘిక, రాజకీయ రంగాలలో మహిళల ఎడ వివ చూపరాదని డిమాండ్ చేస్తూ తీర్మానాలు ఆమోదించారు. ఈ సదస్సు ఫలితంగా బెంగాల్ పంజాబ్, బొంబాయి రాష్ట్రాలలో విద్యార్థి సమాఖ్యకు అనుబంధ సంస్థలుగా, విద్యార్థిను సంఘాలు ఏర్పడ్డాయి. బెంగాల్‌లో కళాశాల, యూనివర్శిటీ విద్యార్థినులతో తొ విద్యార్థినుల కమిటీ ఏర్పడింది. కనక్‌దాస్ గుప్తా (ముఖర్జి) కార్యదర్శిగా, శాంతి సర్కా కల్యాణి ముఖర్జి (కుమార మంగళం) బినూఘోష్, ప్రీతిలహరి, ఆనిమా బెనర్జి, ఉమాఘోష్ గీతా బెనర్జి, శోభామజుందార్ (గంగూలి) సభ్యులుగా కమిటీ ఏర్పడి బెంగాల్ అంతట విద్యార్థినుల సంఘాలు ఏర్పాటు చేశారు.

తరువాత, రెండవ ప్రపంచ యుద్ధానంతరం, సాంఘిక పరిస్థితులు స్థితిగతుల తీవ్రమైన మార్పులకు గురైనాయి. విశ్వవిద్యాలయాలూ, కళాశాలలోని విద్యార్థి కలసిమెలసి స్వేచ్ఛగా సంచరించి ఉద్యమాలు నిర్వహించగలిగారు. సంఘాలు ఏర్పా చేయగలిగారు. సాంఘిక అసమానతలు చాలా వరకు వైదొలగాయి. ఈ పరిమాణ సాధించేందుకు ఉద్యమ నాయకులు అహర్నిశలూ శ్రమించవలసి వచ్చింది. విద్యార్థిను ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్న క్రియాశీల కార్యకర్తలు తరువాత మహిళలు నిర్వహించి ప్రజాస్వామ్యయుత ప్రజా ఉద్యమాలలో చేరారు.

ఈ సమయంలో జరిగిన అన్ని కర్షక కార్మిక ఉద్యమాలలో మహిళా కార్మికుల కర్షకులు పాల్గొనడాన్ని గమనించవచ్చు. సుందరీబాయి (మహారాష్ట్ర), సంతో కుమారి దేవి, ప్రోవాబతిదాస్ గుప్తా, డాక్టర్ మైత్రేయి బోస్, బేగమ్ సకీనా ఫరూ సుల్తానా, సుధారే, లావణ్య, ప్రోవాదేవి (బెంగాల్) ట్రేడ్‌యూనియన్, కిసాన్ ఉద్యమాల ప్రముఖ మహిళా నాయకులుగా ఖ్యాతి గడించారు.

ఈ దశలో, కార్మికుల పార్టీ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ మహిళా విమోచన ఉద్యమాన్ని చేపట్టి నిర్వహించింది. ఈ ఉద్యమానికి కార్యాచరణ పథకం రూపొంది కమ్యూనిస్టు పార్టీ 1930లో ముసాయిదా ప్రకటించింది. ఈ ముసాయిదాలో 'మహి విమోచన' విభాగం క్రింద ఈ క్రిందవిధంగా ప్రకటించింది. " స్వేదం చిందించి శ్రమిం భారతీయ మహిళలు అర్థబానిసత్వంతో మగ్గుతున్నారు. శాసనపరంగా, ఆర్థికం సాంస్కృతికంగా అసమానతలు, ఫ్యూడలిజం మనుగడ వల్ల రెండు రకాల భారాల మోస్తూ కుంగిపోతున్నారు. శ్రామిక వర్గ స్త్రీలు తమ భవితవ్యాన్ని నిర్ధారించుకు హక్కులు ఉపయోగించుకోలేక సతమతమవుతున్నారు. అనేక జిల్లాలలో పరద ముసుగులో బలవంతంగా జీవితాలను వెళ్ళదీస్తున్నారు. ప్రజా సమస్యలకు సంబంధించి విషయాలలో పాలుపంచుకునే అవకాశం లేక, తమ సాటి వారిని కూడా కలుసుకోలే వీధిలోకి అడుగిడలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నారు. అయితే మహిళా కార్మికుల శ్రమదోపి

## 6

# ప్రజాతంత్ర మహిళా ఉద్యమం అభివృద్ధి

1939 సెప్టెంబర్‌లో రెండవ ప్రపంచ యుద్ధం సంభవించడంతో యూ ప్రపంచంలో అనేక తీవ్ర మార్పులు చోటు చేసుకున్నాయి. హిట్లర్ నాయకత్వాన మూర్ఖ ఫాసిస్టు శక్తులు యూరప్‌లోని దేశాలను ఒకటొకటిగా కబళించసాగా భారతదేశంలో బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులు, ఇతర వామపక్ష శక్తులపై దమన కా సాగించాయి. చివరకు కాంగ్రెస్‌ను సైతం వదలలేదు. బ్రిటిష్ ప్రభుత్వం 'అత్యవ పరిస్థితి'ని ప్రకటించి నిర్దాక్షిణ్యంగా అరెస్టులు చేయడం, అణిచివేత కార్యక్ర కొనసాగించింది.

1941 జూన్ 22న హిట్లర్ ఫాసిస్టు దళాలు సోవియట్ రష్యాపై దాడి చేశా సోషలిజానికి పెట్టని కోటగా నిలిచిన సోవియట్ రష్యా ముట్టడికి గురవటం సామ్రాజ్యవాద సంగ్రామం ప్రజా సంగ్రామంగా రూపాంతరం చెందింది. యూ ప్రపంచంలోని స్వేచ్ఛా కాముకులయిన ప్రజలు సోవియట్ యూనియన్‌కు అం నిలిచారు. డిసెంబరు 7వ తేదీన జపాన్ ఇంగ్లండ్ అమెరికాలపై యుద్ధం ప్రకటించి యూరప్ హిట్లర్ నాయకత్వాన గల జర్మనీ చేజిక్కినట్లే ఆగ్నేయాసియాపై జపాన్ సాధించింది.

ఫాసిస్టు శక్తుల ప్రమాదం నుంచి, మానవత్వాన్ని, నాగరికతను కాపాడేందుకు యావత్ ప్రగతి కాముక ప్రపంచం పోరాడింది. సోవియట్ యూనియన్ ఫాసిస్ట్ శక్తులకు బలి కాకుండా రక్షించుకొనేందుకు కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వంలో సోవియట్ మహిళలు, పురుషులు సాహసోపేతంగా పోరాడారు. వివిధ దేశాలలోని స్వేచ్ఛా కాముక ప్రజలు ఫాసిస్టు వ్యతిరేక కూటమిలో సంఘటితంగా నిలిచారు.

ఈ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించడంతో బాటు జైళ్ళలోని కాంగ్రెస్ వారిని వదలవలసి వచ్చింది. చర్చలకై బ్రిటిష్ కాబినెట్ 'క్రిప్స్‌మిషన్'ను భారతదేశం పంపింది. కాని క్రిప్స్ రాయబారం విఫలమయింది. 1942 ఆగస్టు 8వ తేదీన గాంధీజి 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని ప్రకటించారు. క్విట్ ఇండియా ఉద్యమం, ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమం సమానంగా ఉవ్వెత్తున సాగాయి.

ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమంతో భారత దేశంలో రక్షణ ఉద్యమమనే కొత్త దశ ప్రారంభమయింది. "హమ్ భారత్ కే నౌజవాన్ సోవియట్ కే సాథ్ హై" (భారత దేశ యావత్ యువత సోవియట్ యూనియన్‌కు అండగా నిలుస్తుంది) అనే నినాదం మారు మ్రోగింది. జపనీయుల ఫాసిస్టు దాడి నుంచి దేశాన్ని రక్షించుకోవాలనే ఉత్ప్రేరణ అందరిలో కలిగింది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మూకుమ్మడిగా పాల్గొనడం ఈ ఉద్యమ విశేషం. 1941లో రంగూన్, ఆ తరువాత మద్రాసు, సిలోన్, చిట్టగాంగ్, నౌఖాలి, అస్సాం, మణిపూర్, కలకత్తాలపై జపాన్ బాంబులు వేసింది. ఈ యుద్ధంతో ఖజానా కరిగిపోయి ఆర్థిక దాహంతో నోరు పిడసు కట్టుకుపోయిన సామ్రాజ్యవాద బ్రిటిష్ ప్రభుత్వం, పట్టణాలు, పల్లెలలోని ప్రజలను పీడించి, వారి నెత్తురు జలగలాగా పీల్చి వేసింది. మానవ కల్పితమైన కరువు కాటకాలతో అల్లాడుతున్న వేలాది మంది స్త్రీ, పురుషులు, పిల్లలు, కర్షకులు, కార్మికులు గ్రామ సీమలలో తినడానికి తిండి లేక క్షుద్బాధతో అలమటిస్తూ, కలకత్తా నగరం చేరి, యాచకులై ప్రాణాలు కోల్పోయారు. అతి దారుణమైన ఈ బెంగాల్ కరువుకి కనీసం 35 లక్షల మంది బలి అయి పోయారు.

లక్షలాది మంది జనం ఆకలి చావుల బారిన పడకుండా రక్షించేందుకు, ఫాసిస్టు దురాక్రమణ నుంచి దేశాన్ని రక్షించుకొనేందుకు ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ప్రారంభమయింది. ఆనాడు నెలకొన్న దారుణ కరువు పరిస్థితులను తెలుపుతూ మానవతా దృష్టితో చేసిన విన్నపాలకు మనసు కరిగి, అన్ని వర్గాల వారు కదిలి వచ్చారు. దేశ భక్తితో స్వదేశ రక్షణకు తరలివచ్చారు. స్వీయ రక్షణ, కమిటీలు ప్రాథమిక వైద్య కేంద్రాలు, విమాన దాడుల నుంచి రక్షణకు, పౌర రక్షణకు, సహాయ, పునరావాసానికి స్వచ్ఛందంగా కమిటీలు ఏర్పాటు చేసుకున్నారు. చివరకు సాంస్కృతిక రంగం కూడా స్పందించి ప్రజా కళల ఉద్యమాలను నిర్వహించింది. సోవియట్ యూనియన్ మిత్రులు, ఫాసిస్టు వ్యతిరేక

రచయితల సంఘం, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఏర్పడ్డాయి. ప్రజా కళా ప్రదర్శనలు, నాటకాలు, నాట్య బృందాలు, గాయక బృందాలతో ప్రజా ఉద్యమాలు మిళితమయి పని చేశాయి.

సోవియట్ యూనియన్, చైనా మహిళల చరిత్రాత్మక, ధీరోదాత్త పాత్ర యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. వారు భారతీయ మహిళలకు సైతం ప్రేరకులుగా నిలిచారు. భారతదేశంలో మహిళల ఉద్యమాన్ని సామ్యవాద సిద్ధాంతం ప్రభావితం చేసింది. ఫాసిస్టు ధోరణులను వ్యతిరేకించేందుకు ప్రారంభమయిన అంతర్జాతీయ మహిళా ఉద్యమానికి సోవియట్ మహిళలు సారథ్యం వహించి 1941లో సోవియట్ మహిళా కమిటీ ఏర్పాటు చేశారు. ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమం ద్వారా అంతర్జాతీయ మహిళా సంఘాల ఏర్పాటుకు సోవియట్ మహిళా కమిటీ నాందిపలికింది. 1945లో పారిస్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళల కాన్ఫరెన్స్‌లో 40 దేశాల నుంచి 181 మహిళా సంఘాలకు చెందిన 850 మంది మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ డెమొక్రటిక్ ఫెడరేషన్ (డబ్ల్యు.ఐ.డి.ఎఫ్) ఆవిర్భావానికి అవకాశం కల్పించింది. "ఈ సంస్థ సభ్యులు సోషలిస్టులూ, కమ్యూనిస్టులూ, కాథలిక్కులూ, ప్రొటెస్టెంట్లు, ముస్లింలూ, యూదులూ, కార్మికులూ, కర్షకులూ, మధ్యతరగతివారూ, మేథావి వర్గానికి చెందిన వారా అని ఎవరూ ప్రశ్నించరు. ఈ సంస్థ సభ్యురాలయిన మహిళ ఎవరైనా, ఏ తరగతికి చెందినదైనా, ఎవరికీ ఇబ్బంది లేదు. ఆమెకు మాదొకటే విన్నపం. ప్రజాస్వామ్యాన్ని రక్షించండి. ప్రపంచశాంతి కాపాడండి. ఫాసిజమ్, సామ్రాజ్యవాద శక్తులపై పోరాడండి" అని డబ్లు.ఐ.డి.ఎఫ్. ఒక ప్రకటన చేసింది.

శ్రమజీవులయిన మహిళలందరిని కూడ దీసి ప్రజాస్వామ్య, ప్రజాబాహుళ్య సంఘాలు ఏర్పరచటానికి భారతకమ్యూనిస్టు పార్టీ ఉద్యమించింది. అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలు కార్మికుల, కర్షకుల వర్గ పోరాటాలలోను, స్వతంత్ర ఉద్యమంలోనూ పాల్గొంటూ వచ్చినా, వారికి సంఘటితమైన సంస్థగాని సరైన వేదికగాని అంతవరకూ లేదు. సంఘ సంస్కరణకు, సంక్షేమ కార్యక్రమాలకు నడుంకట్టి సంఘసేవకులు రంగంలో దిగిన ఉన్నత వర్గాల మహిళా సంఘం ఎ.ఐ.డబ్ల్యు.సి. కాంగ్రెస్ మద్దతుతో పని చేసినా, వారివర్గ పరిమితుల కారణంగా, అట్టడుగు వర్గాల మహిళల దరికి చేరలేక పోయిందన్న విషయం లోగడే ప్రస్తావించాం. ఈ సంఘం మహిళలకు విద్య, సాంఘిక, చట్టపరమైన హక్కుల కోసం విస్తారంగా కృషి చేసింది. బాల్య వివాహాలు, బహు భార్యాత్వం, పరదా విధానం, వరకట్నం తదితర దురాచారాల నిర్మూలనకు ఎ.ఐ.డబ్ల్యు.సి. చేసిన ప్రచారం, ఈ అంశాలపై శాసనాల రూపకల్పనకు దోహదం చేసింది. కాంగ్రెస్ మహిళా సంఘాలు, ఇతర ప్రాంతీయ సంఘాలు, స్థానిక సంఘాలు కాంగ్రెస్ నాయకత్వంలో సంఘటితమయి, స్వతంత్రోద్యమంలోకి అనేక మంది మహిళలు పాల్గొనేలా ప్రేరేపించాయి.

అయితే ఈ మహిళా సంఘాలు ఉన్నత వర్గాలకు చెందినవి, కాంగ్రెస్ నాయకత్వంలో ఉన్నవి కావటం, సమాజం అట్టడుగున గల శ్రమజీవులయిన మహిళలు దూరంగా ఉండటంతో, ప్రజా బాహుళ్య సంఘాలు కాలేక పోయాయి.

రెండవ ప్రపంచ యుద్ధం నేపథ్యంలో, నలభయిలో మాత్రమే, కార్మికులు, కర్షకులు, మధ్య తరగతికి చెందిన శ్రమజీవులయిన మహిళలతో, కమ్యూనిస్టు పార్టీ ప్రోత్సాహంతో, ప్రజా సంఘాలు ఏర్పడ్డాయి. ఈ మహిళా సంఘాల ఏర్పాటులో భారతకమ్యూనిస్టు పార్టీకి చెందిన మహిళా కార్యకర్తలు ప్రముఖ పాత్ర వహించారు. ఈ విధంగా దేశంలోని అనేక ప్రాంతాలలో విస్తృతస్థాయిలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. ఫాసిస్టు దురాక్రమణ నుంచి దేశానికి రక్షణ, స్వాతంత్ర్య సాధనకు కృషి, కరువు, ఆకలి బాధల నుంచి ప్రజలను కాపాడటం వంటి కార్యక్రమాలు ఈ మహిళా సంఘాలు చేపట్టాయి.

అవిభక్త బెంగాల్, అస్సాం, త్రిపుర, ఆంధ్ర, మద్రాస్, మలబార్, ట్రావన్కూర్, కొచ్చిన్(కేరళ), తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్‌లలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. మహిళా ఆత్మరక్ష సమితి (బెంగాల్) ఈ మహిళా సంఘాలలో ప్రముఖమయిన సంస్థ. మహిళా ఆత్మ రక్ష సమితి (మార్స్) వెనుకకార్మిక, కర్షక, మధ్య తరగతి వర్గాల శ్రమజీవులయిన మహిళలు అధీనమయిన శక్తి అయినా, దేశ రక్షణకు, కరువు నివారణ, సహాయక చర్యలకు అంకితమయిన అన్ని వర్గాల, రంగాల మహిళలకు, దేశభక్తితో కూడిన విస్తృత వేదికగా రూపొందింది.

మహిళా ఆత్మరక్షణ సమితి అవతరణకు పూర్వం, ప్రముఖ పాత్రికేయురాలు శ్రీమతి ఎలారీడ్, కన్వీనర్‌గా 1942 ఏప్రిల్‌లో కలకత్తా మహిళల ఆత్మరక్షణ సంఘం ఏర్పడింది. జ్యోతిర్మయి గంగూలి, సకినా బేగమ్, రేణు చక్రవర్తి, సుధారాయ్, మణికుంతల సెన్, నజిమునిస్సా అహ్మద్, బీట్రిస్ పెరాన్(వై.డబ్ల్యు.సి.ఏ.) అపర్ణా సెన్(ఎ.ఐ.డబ్ల్యు.సి.) ఫూల్‌రేను దత్తా (గుహా) (ఐ.డబ్ల్యు.ఆర్.ఎస్.ఎస్.) ఈ కమిటీ సభ్యులు. ఆత్మరక్షణ, ఫాసిస్టు వ్యతిరేక ప్రభావం ప్రధాన లక్ష్యాలుగా ఈ కమిటీ కలకత్తాలోను, జిల్లాలలోను, మహిళా సంఘాలు ఏర్పరచి విస్తృత కార్యక్రమాలు చేపట్టింది. తరువాత సమితి తొలి సమావేశాలు 1943 మే 7,8 తేదీలలో కలకత్తా ఓవర్టూన్ హాలులో జరిగాయి. ఈ సమావేశాలలో ఇందిరాదేవి చౌధురాణి, అధ్యక్షురాలిగా, ఎలారీడ్ కార్యదర్శిగా బెంగాల్ ప్రావిన్షియల్ మహిళా ఆత్మరక్షణ సమితి అవతరించింది. నెల్లిసెన్‌గుప్తా, రాణి మహలనబీస్, జ్యోతిర్మయి గంగూలి, ఆర్య బాలాదేవి, తదితర ప్రముఖ మహిళలు, కాంగ్రెస్‌వాదులు ఈ సమితికి తరువాత అధ్యక్షులుగా వ్యవహరించారు. కాంగ్రెస్ మహిళా నాయకులు మోహినీదేవి, లావణ్య ప్రావచంద తదితరులు ఈ సమితి కార్యక్రమాలకు ముగ్ధురాలయిన సరోజినాయుడు తన అండదండలను ప్రకటించింది. ముస్లిమ్‌లీగ్ మహిళా నాయకులు శ్రీమతి మోమిన్,

:హజాదిబేగమ్, సబేదా ఖాటూన్, తదితరులు సైతం ఈ సమితి కార్యకలాపాల ఎడ ఆకర్షితులయ్యారు. హిందూ మహాసభ మహిళలు కూడా సమితికి చేదోడు వాదోడుగా )లచారు. మహిళా సమితి విస్తృత వేదికగా అన్ని రంగాలకు చెందిన మహిళల్ను, రాజకీయ, మత భేదాలతో నిమిత్తం లేకుండా, సంఘటితమయ్యారు. అయితే ఈ సమితి వెనుక ప్రధాన శక్తి గ్రామాలలోని, పట్టణాలలోని శ్రామిక వర్గ మహిళలు. వీరందరినీ సమీకరించడంలో కమ్యూనిస్టు పార్టీలోని మహిళా సభ్యులు నాయకత్వం వహించి ప్రధాన పాత్ర వహించారు. ఈ మహిళా సమితి నిర్వాహకులుగా కమ్యూనిస్టు మహిళా నాయకులు కమలా ఛటర్జీ, రేణు చక్రవర్తి, మణికుంతలసెన్, జ్యూఫిల్ రాయ్, కనక్ ముఖర్జీ తదితరులు వ్యవహరించారు. జిల్లాలో నాయకులుగా మనోరమబాల, జ్యోతి చక్రవర్తి, జ్యోతి దేవి, నివేదిత నాథ్, హిరన్‌బాల రాయ్, ముక్తకుమార్, పుష్పఘోష్‌సంధ్య చటోపాధ్యాయ, అనిలాదేవి, లావణ్య మిత్ర, బేలా లహ్రి, నాజి మున్నిసా అహ్మద్, పంకజ్ ఆచార్య, మాధురిదాస్ గుప్త, గీతా ముఖర్జీ, సాధన పత్ర, ప్రమీలా పత్ర, బిభకోనర్, రజియాబేగమ్, మక్సుడా బేగమ్, షహమున్నిసా, అనుపమ బగ్చి లిలీ డే, ప్రతిభా గంగూలి, కమలాదాస్, భీమాదేవి, చారుషీలా ఘోష్ తదితరులు వ్యవహరించారు.

ఫాసిస్టు దురాక్రమణ నుండి దేశాన్ని రక్షించేందుకు, కరువు కాటకాలకు గురైన మహిళలకు సహాయం, పునరావాసం కల్పనకు, అనాథలు, పిల్లల సంరక్షణకూ, మహిళా సమితి వివిధ సంస్థల సహకారంతో ఉద్యమం, ప్రచారం సాగించింది. కాంగ్రెస్ మహిళా సంఘం, ముస్లిమ్ మహిళా సమితి హిందూ మహాసభ మహిళా సమితి, ఆలిండియా ఉమన్స్ కాన్ఫరెన్స్(ఎ.ఐ.డబ్ల్యు.సి), యంగ్ ఉమన్స్ క్రిస్టియన్ అసోసియేషన్( వై.డబ్ల్యు.సి.ఎ.) వంటి సంస్థలు మహిళా సమితికి చేదోడు వాదోడుగా నిలిచాయి. ఈ ఉద్యమ సమయంలో బెంగాల్‌కు చెందిన మహిళా సమితి అతి పెద్దది. 1943లో సమితి నిర్వహించిన తొలి సమావేశ సమయంలో దాని సభ్యత్వ సంఖ్య 22,000. అవిభక్త బెంగాల్‌లో 28 జిల్లాలో శాఖలతో ఏడాది సమయంలో దాని సభ్యత్వం సంఖ్య 43,000కు చేరింది. మహిళా సమితి (మార్స్) అప్పటి కార్యదర్శి ఎలారీడ్ 1945లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా కాన్ఫరెన్స్‌కు ప్రతినిధిగా హాజరయ్యారు. తదనంతరం బెంగాల్ మహిళా సమితి అంతర్జాతీయ మహిళా ప్రజాస్వామ్య సమాఖ్య అనుబంధ సంస్థగా నమోదు చేసుకుంది.

కార్మికుల, కర్షకుల వర్గ పోరాటాలు, స్వతంత్ర్యోద్యమం, సామాజిక, చట్టపరమైన హక్కుల కోసం గత మహిళా సంఘాలు నిర్వహించిన ఉద్యమాల బాటనే నేటి మహిళా ఉద్యమాలు, సంస్థలు అనుసరించాయి. శ్రామిక మహిళా లోకాన్ని తమతో నడిపించడంలో మహిళా సంఘాలు కృతకృత్యులవడంతో, ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం ఉన్నత శిఖరాలకు చేరుకుంది.

కార్మిక, కర్షక ఉద్యమాలతో, సంఘటితంగా, ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం
ఏతమవడం ఒక విశేషంగా పరిగణించవచ్చు. 1930 లగాయతు బెంగాల్‌లోను, ఇతర
ప్రాంతాలలోను కర్షక ఉద్యమాలు వెల్లువ సాగింది. ఈ ఉద్యమాలన్నిటిలో మహిళలు
అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాలువలపై పన్ను విధించినందుకు నిరసనగా బర్ద్వాన్
ఇతర జిల్లాలలో 1936లో రైతులు పెద్ద ఉద్యమాలు నిర్వహించారు. ఆ తరువాత
...న పంటలో మూడింట ఒక వంతు సాగు చేసిన రైతు కివ్వాలంటూ ఉత్తర
బెంగాల్‌లోని, జల్పాయిగురి, రంగపూర్, దినాజ్‌పూర్‌లలో తెభాగా ఉద్యమం
ప్రారంభమయింది. మైమెన్‌సింగ్ జిల్లాలో టంకా వ్యతిరేక ఉద్యమం జరిగింది. ఈ
ఉద్యమాలన్నిటిలోను మహిళలు ధైర్య సాహసాలతో పాల్గొని, తరువాత మహిళా సమితి
శాఖలు ఏర్పరచుకున్నాయి.

1945లో మళ్ళీ తెభాగా ఉద్యమం బెంగాల్ అంతటా విస్తరించింది. మహిళా
సమితి సభ్యులు అందరూ చురుగ్గా పాల్గొన్నారు. దినాజ్‌పూర్ జిల్లాలోని ఖాన్‌పూర్,
...బందర్‌లలో ఉద్యమ కారులయిన రైతు మహిళలపై పోలీసు కాల్పులు జరగడంతో
...గ ఉద్యమం, ప్రపంచ యుద్ధం తరువాత, కొత్త పుంతలు తొక్కింది.

స్వాతంత్ర్యానికి పూర్వమ్ము, తరువాత ఇతర రాష్ట్రాలలో మహిళలు రైతు ఉద్యమాలలో
...న్నారు. ఉద్యమం తీవ్ర తరం చేసిన నలుగురు సాహసోపేతమయిన రైతులు
...1లో ఉరికంబమెక్కి అమర వీరులయ్యారు: మలబార్ మహిళలు మూకుమ్మడిగాను,
...గాణా పోరాటంలో ఆంధ్ర మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. కమ్యూనిస్టుల
నాయకత్వంలో ఏర్పడిన మహిళా సంఘాలు ప్రారంభం నుంచి రైతు ఉద్యమాలలో
...ంటూ వచ్చాయి. బెంగాల్ మహిళా సమితి, ఇతర రాష్ట్రాల మహిళా సమితులు
...కోద్యమాలలో పాలు పంచుకున్నాయి. 1943 నుంచి బెంగాల్ మహిళా సమితి
...నార మిల్లుల కార్మికుల ప్రచారం, ఇతర కార్మికోద్యమాలలో పాల్గొంది. ఇదే
...యంలో జరిగిన తేయాకు తోటలు, గనులలో పనిచేసే మహిళా కార్మికుల
...మాలు గమనార్హం. బొంబాయి జౌళి మిల్లులలోని మహిళా కార్మికులు తమ
...ండ్ల సాధన కోసం సుదీర్ఘ పోరాటం నిర్వహించారు. దక్షిణ భారతదేశంలో జరిగిన
...సమ్మెలోను, కోయంబత్తూరులో జరిగిన జౌళిమిల్లుల సమ్మెలోను మహిళలు
అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ విధంగా, స్వాతంత్రానికి పూర్వం, రెండవ ప్రపంచ యుద్ధం నుంచి,
ప్రజాస్వామ్య మహిళా ఉద్యమాలు, మహిళా సంస్థలు, కార్మిక కర్షక ఉద్యమాలలో
...ంటూ వచ్చాయి. ఈ కారణంగా బెంగాల్ మహిళా సమితి, దేశంలోని ఇతర మహిళా
సంఘాలు పటిష్టమైన పునాదులు వేసుకున్నాయంటూ ఆశ్చర్య పడనవసరం లేదు.

క్విట్టిండియా ఉద్యమం తరువాత, స్వతంత్రానికి ముందు, యుద్ధం ముగిసిన సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐ.ఎన్.ఎ.) నిర్భయంగా సాయుధ సంఘర్షణలకు దిగడం, అవి క్రమేపి బొంబాయి, కరాచిలలో గల రాయల్ ఇండియన్ నేవీకి వ్యాప్తి చెందడం జరిగింది. యుద్ధానంతరం, స్వతంత్రానికి పూర్వం రోజులన్నీ ప్రజా ఉద్యమాలు, తిరుగుబాటు ఉద్యమాలతో నిండిపోయాయి. బెంగాల్ ట్రావెన్కూర్‌లోని పున్నాప్రావయలార్‌లలో తెభాగా ఉద్యమం, హైద్రాబాద్ రాష్ట్రంలో తెలంగాణా ఉద్యమం రాచరిక పాలనలో గల కాశ్మీర్, డెంకనాల్, హైదరాబాద్ రాష్ట్రాలలో ప్రజా ఉద్యమాలు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు కుదిపివేసి భయకంపితులను చేశాయి. ఈ ఉద్యమాలన్నిటిలో మహిళలు సాహసోపేతమయిన పాత్ర నిర్వహించడం విశేషం. మాతంగిణి హజ్రా (మిడ్నపూర్-బెంగాల్) కనకలతా బారువా, భోగేశ్వరి ఫూకానా, కుమాలియోగ్ (అస్సామ్) క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసి అమర వీరు లంటారు. రాయల్ ఇండియన్ నేవీ ఉద్యమంలో బొంబాయి కమ్యూనిస్టు నాయకురాలు కమల్ థోండే, బెంగాల్ తెభాగా ఉద్యమంలో జసోదారాణి సర్కార్, కౌసల్య కమ్రాని (దినాజ్‌పూర్ మహిళా నాయకులు) ప్రాణత్యాగం చేసి అమరులయ్యారు.

స్వాతంత్ర్య తీరం చేరుకునేందుకు, మేము ఆటుపోటులకు గురై ముళ్ళబాటలో సుదీర్ఘ పయనం సాగించవలసి వచ్చింది. 1947 ఆగస్టులో స్వాతంత్ర్య ఫలం చవిచూసినా, దేశ విభజన దుష్ఫలితాలను సైతం భరించవల్సి వచ్చింది. ఈ మధుర స్మృతులు, చేదు అనుభవాల మధ్య మేము చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభించాం.

దేశ విభజన ప్రజా ఉద్యమాలకు, ప్రజా సంఘాలకు గొడ్డలి పెట్టులా పరిణమించింది. దేశంతో పాటు సంస్థలూ రెండుగా చీలిపోయాయి. బెంగాల్, పంజాబ్‌లలోని సంస్థలూ విభజనకు గురయి చెల్లా చెదురయ్యాయి. బెంగాల్ మహిళా సమితి తూర్పు బెంగాల్ (ప్రస్తుత బంగ్లాదేశ్), పశ్చిమ బెంగాల్ ప్రాంతాల వారీగా చీలిపోయింది. ఆ తరువాత బెంగాల్ మహిళా ఆత్మరక్షణ సమితి పశ్చిమ బెంగాల్ మహిళా సమితిగా రూపాంతరం చెందింది. యుద్ధానంతరం ఆత్మరక్షణతో పనిలేదు కాబట్టి ఆ పదాన్ని తొలగించి కేవలం మహిళా సమితిగా వ్యవహరించసాగారు. అయితే 1970లో సైద్ధాంతిక పరమైన విభేదాల కారణంగా పశ్చిమ బెంగాల్ మహిళా సమితి మళ్ళీ చీలిపోయింది. సి.పి.ఐ. రాజకీయ నాయకత్వంలోని సంస్థ పశ్చిమ వంగ మహిళా సమితిగానూ, సి.పి.ఐ(మార్క్సిస్టు) నాయకత్వంలోని అతి పెద్ద మహిళా సంస్థ పశ్చిమబంగ గణతాంత్రిక్ మహిళా సమితిగానూ రూపాంతరం చెందాయి. ఆ తరువాత పశ్చిమబంగ గణతాంత్రిక్ మహిళా సమితి ఆలిండియా డెమోక్రటిక్ ఉమన్స్ అసోసియేషన్స్ ఏ.ఐ.డబ్లు.ఎ.గాను, పశ్చిమబంగ మహిళా సమితి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్‌గాను మార్పు చెందాయి.

దేశ స్వాతంత్ర్యం తరువాత ఆవిర్భవించిన ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం కొత్త పోరాట ఉద్యమాలలో అడుగిడింది. బూర్జువా, భూస్వామ్య వర్గాలకు చెందిన కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకున్న వెంటనే శ్రామిక వర్గాలపై దాడులు ప్రారంభించింది. 1948లో భారత కమ్యూనిస్టుపార్టీని నిషేధించడంతో విస్తృతంగా ప్రజా పోరాటాలు ప్రారంభమయ్యాయి. తెభాగా ఉద్యమం గ్రామ సీమలలోను, నూలుమిల్లులు, గనుల కార్మికుల ఉద్యమాలు పట్టణాలలోను ఉధృతమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక చర్యలు, అత్యాచారాలు పెరగడంతో, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. మహిళా సమితి కార్యకర్తలపై దాడులు జరిగాయి. రాజకీయ ఖైదీలను జైళ్ళ నుంచి విడుదల చేయాలంటూ మహిళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న మహిళలపై పోలీసులు నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపారు. ఫలితంగా నలుగురు క్రియాశీల సభ్యులు లతికాసెన్, ప్రతిమా గంగూలి, అమియాదత్త, గీతా సర్కార్ ప్రాణాలు కోల్పోయి అమరవీరులయ్యారు. పశ్చిమబెంగాల్ గ్రామాలలో 24 పరగణాల జిల్లాల్లో, హుగ్లీ, హీరాలలో తెభాగా ఉద్యమంలో అనేక మంది మహిళలు ప్రాణత్యాగం చేశారు. డోంగాజారీ, చందన్‌పురి, సంకారిల్, మహిలా,దుబ్‌సిరివెరి, కాక్ ద్వీప్ గ్రామాలలో ఉద్యమం తీవ్రతరం చేసి ప్రాణత్యాగం చేసిన మహిళలలో అహల్య, బతీషి, సూర్యమణి, సంతుబాల, ముక్తకేశి, దీపి, బాల, పుష్పబాల, చండిబాల, మనోరమ, సుధాబాల, జశోదాయాలు, తదితరులున్నారు. ఈ ఉద్యమంలో పోలీసుల చేతిలో హతులయిన 75 మంది ఉద్యమకారులలో 25 మంది మహిళలే.

అంతేకాక అనేక మంది మహిళా నాయకులను, కార్యకర్తలను విచారణ లేకుండా దీర్ఘకాలం జైళ్ళలోనే మగ్గేలా చేశారు. కార్మికులూ, కర్షకులు,మధ్య తరగతి వారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, గృహిణులు ఒకరేమిటి అన్ని రంగాలకు చెందిన మహిళలు కారాగారవాస శిక్ష అనుభవించారు. అరెస్టులను తప్పించుకొని, అకుంఠిత దీక్షతో కార్యక్రమాలు నిర్వహించేందుకు అనేక మందిమహిళా నాయకులు అజ్ఞాత ప్రదేశాలకు తరలిపోయారు. ఇతర సంస్థలతోబాటు మహిళా ఆత్మరక్షణ సమితిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధించింది. చివరకు కోర్టులో హెబియస్ కార్పస్ కేసులు, అనేక ప్రజావుద్యమాల వత్తిడులు కారణంగా 1952లో మొదటి సార్వత్రిక ఎన్నికలకు ముందు, ప్రభుత్వం రాజకీయ ఖైదీలను జైళ్ళ నుంచి విడుదల చేసి, భారత కమ్యూనిస్టు పార్టీ, తదితర సంస్థలపై విధించిన నిషేధాన్ని రద్దు చేసింది. స్వతంత్ర్యం లభించిన అనంతరం కాంగ్రెస్ నాయకత్వానగల ఏ.ఐ.డబ్ల్యు.సి. వంటి మహిళా సంస్థలు, ఉన్నత వర్గాలకు చెందిన మహిళా సంస్థలు, కాంగ్రెస్‌ను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సమర్థించడం సహజమైన విషయం. బూర్జువా-భూస్వామ్య వర్గాల ప్రతినిధులే ప్రభుత్వాన్ని నడిపిస్తూ ఈ మహిళా సంస్థలకు సైతం నాయకత్వం వహిస్తున్నారు కాబట్టి, వర్గ సమర్థన

పాత్రోచితం. ఈ మహిళా సంస్థలు తమ కార్యకలాపాలను, నిర్మాణాత్మక సంఘ సేవా కార్యకలాపాలకు, మహిళల హక్కుల కోసం ఉద్యమాలు, ప్రచార కార్యక్రమాలకు పరిమితం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వంతో సహకారాన్ని కొనసాగించాయి. మహిళా ఆత్మరక్షణ సమితి (మార్స్) ఇతర మహిళా సంస్థలు మాత్రం. ఇతర ప్రజాస్వామ్య ప్రజాసంస్థలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో పాల్గొన్నాయి.

50వ దశకం నుంచి భారతదేశంలో మహిళల ప్రజాస్వామ్య ఉద్యమాలు అంతర్జాతీయ సంబంధాలు నెలకొల్పుకున్నాయి. భారతదేశం నుంచి మహిళా ప్రతినిధుల బృందాలు సోవియట్ యూనియన్, చైనా, యూరోప్, ఆసియా దేశాలను సందర్శించాయి. ఆనాటి నుండి భారతదేశపు మహిళా ప్రతినిధి వర్గాలు అనేక ప్రపంచ శాంతి సదస్సులలో పాల్గొంటూ వచ్చాయి.

జూన్ 1952లో రేణు చక్రవర్తి, తదితరులు బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ శాంతి మండలి సమావేశాలలో పాల్గొన్నారు. అదే సంవత్సరం పశ్చిమబెంగాల్ మహిళా ఆత్మరక్షణ సమితి సభ్యులు మంజుశ్రీ ఛటర్జీ, పంకజ్ ఆచార్య పెకింగ్‌లో జరిగిన ఆసియా శాంతి సమావేశాలలో పాల్గొన్నారు. 1952లో వియన్నాలోను, 1953లో హెల్సింకిలోను జరిగిన సమావేశాలకు భారత మహిళా ప్రతినిధి వర్గాలు హాజరయ్యాయి. 1953 జూన్ 5-10 తేదీలలో కోపెన్ హెగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా కాంగ్రెస్‌కు 26 మంది ప్రతినిధులతో భారత మహిళా ప్రతినిధి వర్గం అప్పటి కాంగ్రెస్ ఎం.పి. యాన్ మస్కార్న్ నాయకత్వాన హాజరయింది. పార్లమెంటు సభ్యురాలు రేణు చక్రవర్తి పుష్పమాయి బాసు, అనుస్వాబాయి జ్ఞానచంద్, హజ్రీబేగమ్, అంజలి ముఖర్జీ, పంకజ్ ఆచార్య తదితరులు ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులు. ఈ మహిళా కాంగ్రెస్, మహిళల డిమాండ్లతో కూడిన అంతర్జాతీయ ఛార్టర్‌ను ఆమోదించింది.

ఈ అంతర్జాతీయ సమావేశం తరువాత, మహిళా ఆత్మరక్షణ సమితికి చెందిన 'మార్స్' మహిళా నాయకులు అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడంలో కృతకృత్యులయ్యారు. తరువాత ఈ సంఘమే నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్‌గా అవతరించింది.

కోపెన్ హెగన్ సమావేశం తరువాత, భారతదేశంలోని వివిధ మహిళా సంఘాల ప్రతినిధులతో కూడిన అఖిల భారత మహిళా సమన్వయ సంఘం అనుస్వాబాయి జ్ఞానచంద్, హజ్రాబేగమ్ సంయుక్త కన్వీనర్లుగా ఏర్పడింది. ఈ సమన్వయ సంఘ కన్వీనర్లు 1954 జూన్ 4 నుంచి 7వ తేదీ వరకు కలకత్తాలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ నిర్వహించ ప్రతిపాదించి, ఆ సమావేశ క్రింది ఉద్దేశాలతో కూడిన విజ్ఞాన పత్రాన్ని విడుదల చేశారు.

1. శాంతి, స్వాతంత్ర్య పరిరక్షణ, 2. మహిళా హక్కులకై శాసనాలు, 3. మహిళలకు ఉపాధి కల్పన, 4. కర్షక మహిళల హక్కులు, మాతా శిశు సంక్షేమం ఈ సమావేశ ధ్యేయాలని కన్వీనర్లు ప్రకటించారు. ఎట్టకేలకు కలకత్తాలోని యూనివర్శిటీ ఇన్స్టిట్యూట్ హాల్‌లో అఖిల భారత మహిళా కాంగ్రెస్ సమావేశాలు జరిపారు. అనేక మహిళా సంస్థలకు చెందిన 870 మంది ప్రతినిధులు హాజరయ్యారు. డబ్ల్యు.ఐ.డి.ఎఫ్. ప్రతినిధులు, బ్రిటన్ నుంచి డోర రస్సెల్, ఆస్ట్రేలియానుంచి బేయిటీ రెయిలీ, భారతదేశంలో వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. హైదరాబాద్ ఆంధ్ర మహిళా సంఘం, అస్సాం నవజీవన సంఘం, గణ తాంత్రిక నారి సంఘం, అస్సాం మహిళా సభ, ప్రగతి మహిళా సంఘం బీహార్ జనవాది మహిళా సంఘం, జంషెడ్‌పూర్ మహిళా సేవా సమితి,మోఘిర్ కిసాన్ మహిళా సమితి, ఒరిస్సా నారిమోంగల్ సమితి, ఢిల్లీజన్ వాది మహిళా సమాజ్, మహిళా మోంగల్ పరిషత్, విజయనగర్ మహిళా సమితి, పంజాబ్ స్త్రీ సంఘ, జనవాది మహిళా సంఘ్ (బలియా), లక్నో సమితి, బెనారెస్ మహిళా సమితి, కాన్పూర్ మహిళా వికాస్ మండల్, అలీగర్ బహనోకి సేవా సమితి, త్రిపుర నారి సమితి, పశ్చిమ బెంగాల్ మహిళా ఆత్మరక్షణ సమితి, మరో 18 రాష్ట్రస్థాయి మహిళా సంఘాలు ఈ సమావేశాలలో పాల్గొన్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి మహిళా ప్రతినిధులు ప్రత్యేకంగా తమంత తాము బయలు దేరి వచ్చారు. ఏ.ఐ.డబ్ల్యు.సి. సభ్యులు కూడా వ్యక్తిగత హెూదాలో పాల్గొన్నారు. ఫాసిస్టు వ్యతిరేక సోవియట్ మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు నీనాపపోవా, చైనా వుమన్స్ డెమక్రటిక్ ఫెడరేషన్ ఆనాటి అధ్యక్షులు మేడమ్ సన్ యట్‌సెన్, బ్రిటన్, తూర్పు జర్మని, బ్రిటిష్ గయానా, స్వీడన్, సిలోన్ దేశాల మహిళా సంఘాల నుంచి శుభాకాంక్షల సందేశాలు అందాయి. భారతదేశ ప్రముఖులు రామేశ్వరి నెహ్రూ, అమృత్‌కౌర్ (ఆరోగ్య శాఖ మంత్రి) శారద బెన్ మెహతీ, పండిట్ సుందర్‌లాల్, డాక్టర్ జ్ఞాన్‌చంద్ మహిళా కాంగ్రెస్‌కు అభినందనలు తెలియచేశారు.

ఆలిండియా ఉమన్స్ కాంగ్రెస్ నుంచి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) ఏర్పడింది. ఈ అఖిల భారత సంస్థకు తొలి దశలో దేశంలోని 43 మహిళా సంస్థలు అనుబంధం చేసుకున్నాయి. ఆ తరువాత అను బంధ సంఘాల సంఖ్య క్రమేపి పెరిగింది. ఈ సంస్థకు పుష్పమాయి బాసు అధ్యక్షులు కాగా, అరుణ అసఫ్ అలి, సుధారే, పిరోజీ వాడియా, రేణు చక్రవర్తి, బిమన్ ప్రతివాదేవి, డాక్టర్ లక్ష్మి సహగల్, కె.ఆర్.గౌరి, ఉపాధ్యక్షులుగా, అనుస్సా జ్ఞాన్‌చంద్, హజ్రా బేగమ్ సంయుక్త కార్యదర్శులుగా సాదత్‌బానో కిచ్‌లూ కోశాధికారిగా ఎన్నికయ్యారు. వివిధ రాష్ట్రాల నుంచి మహిళా ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా, కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

"స్త్రీ, పురుషులకు సమాన హక్కులు, పూర్తి సాంఘిక న్యాయం అనే సూత్రాల ఆధారంగా, సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా భారత మహిళల సంపూర్ణ విమోచనకు

సమాఖ్య కృషి చేయాలి. భౌతికంగా, మానసికంగా, మహిళా వికాసానికి, తల్లిగా స్త్రీల హక్కులను పరిరక్షిస్తూ, శిశు సంరక్షణ ధ్యేయంగా, మహిళలందరకు ఆనందకరమైన మాతృత్వ స్థాయిని కల్పించి గౌరవించేందుకు సమాఖ్య కృషి చేయాలి." అంటూ భారత మహిళల జాతీయ సమాఖ్య (ఎన్.ఎఫ్.డబ్ల్యు.ఐ.) తన నియమ నిబంధనావళి పత్రంలో పేర్కొంది. (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమన్ నిబంధావళి 1954)

1953లో కోపెన్ హాగన్‌లో జరిగిన ప్రపంచ మహిళా కాంగ్రెస్ సమావేశాల తరువాత, 1955 జూలై 7-10 తేదీలలో స్విట్జర్‌లాండ్‌లో జరిగిన మదర్స్ కాన్ఫరెన్స్, 1961 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, స్వర్ణోత్సవాలు, అంతర్జాతీయ మహిళా ఉద్యమంలో ముఖ్య ఘట్టాలు.

ప్రపంచ తల్లుల మహాసభకు 69 దేశాల నుంచి రెండు వేల మంది మహిళా ప్రతినిధులు హాజరయ్యారు. భారతదేశం నుంచి 47మంది ప్రతినిధులతో అతిపెద్ద ప్రతినిధి వర్గం ఈ మహాసభలకు హాజరయింది. ఈ ప్రతినిధులలో ఎన్.ఎఫ్.టి.డబ్ల్యు. మార్క్స్ సంస్థలకు చెందిన రేణు చక్రవర్తి, మైత్రేయిదేవి, మణికుంతలాసేన్, గీతా ముఖర్జీ, ముక్తకుమార్, సుధారే తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి ప్రధాన ధ్యేయంగా ఈ ప్రపంచ తల్లుల మహాసభ జరిగింది. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ శాంతికి పాటు పడవలసిందని, తద్వారా శిశు సంతతి ప్రాణాలను కాపాడవలసిందని ఈ సమావేశం ప్రపంచ వ్యాప్తంగా మాతృమూర్తులకు విజ్ఞప్తి చేసింది.

1960లో డబ్ల్యు.ఐ.డి.ఎఫ్. ఆధ్వర్యంలో వివిధ దేశాలలో మార్చి 8 స్వర్ణోత్సవాలను జరుపుకొని, 1910 నుంచి అంతర్జాతీయ మహిళా సంవత్సర విశిష్టతను స్మరించుకున్నారు. భారతదేశంలో ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు. 'మార్స్' సంస్థలు సైతం వివిధ కార్యక్రమాలు 1960 ఏప్రిల్ 9 నుంచి 12 వరకు మూడు రోజుల పాటు కలకత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహించాయి. ఇలా వివిధ కార్యక్రమాలు, ఉద్యమాలు భారతదేశంలోని ప్రజాస్వామ్య మహిళా సంఘాలు నిర్వహించి, ప్రపంచ శాంతికి, మహిళల హక్కులకు అంతర్జాతీయ మహిళా సంస్థలు నిర్వహిస్తున్న ఉద్యమాలతో తదాత్మ్యం చెందాయి.

ఎ.ఐ.డబ్ల్యు.సి. తరువాత మహిళా సంఘాలలో అఖిల భారత స్థాయి ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యుకి లభించింది. మధ్య యుగం నాటి ఫ్యూడల్ అణచివేత విధానం, మహిళల ఎడ సాంఘిక వివక్షతపై పోరాటం జరిపే బదులు, మహిళలకు విద్య, ఓటు హక్కు, సాంఘిక, చట్టపరమైన హక్కుల వంటి బూర్జువా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం జరిపే కాంగ్రెస్ నాయకులు, ఉన్నత వర్గాలకు చెందిన సంఘ సంస్కర్తలూ ఎ.ఐ.డబ్ల్యు.సి. అవతరణకు ఆద్యులు కాగా, సమాజంలో పరివర్తన, స్త్రీ, పురుషుల మధ్య వాస్తవమైన సమానత్వం, ప్రగతితో కూడిన ఆశయాల సాధన వంటి లక్ష్యాలతో ఎన్.ఎఫ్.డబ్ల్యు. ఆవిర్భావానికి కమ్యూనిస్టు పార్టీ దోహదం చేసింది.

అన్ని వర్గాలకూ చెందిన మహిళలను విస్తృతంగా ఆకర్షించేందుకే ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు. సోషలిస్టు భావాలు గల తన నియమ నిబంధనలను, ఉద్దేశ్యాలు, లక్ష్యాల పత్రాన్ని ప్రకటించింది. ఆది నుంచి ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు.ఐ. ఉమన్స్ ఇంటర్నేషనల్ డెమోక్రటిక్ ఫెడరేషన్ (డబ్ల్యు.ఐ.డి.ఎఫ్.)కు అనుబంధంగా నిలిచింది.

కొద్ది కాలం తరువాత అంతర్జాతీయ, జాతీయ రంగాలలో కొత్త పరిణామాలు సంభవించాయి. ప్రపంచ కమ్యూనిస్టు శిబిరంలో సైద్ధాంతిక విభేదాలు తలెత్తాయి. దీంతో శిబిరం చెల్లాచెదురై, విభజనకు దారి తీసింది. 1956లో జరిగిన ఇరవయ్యవ కాంగ్రెస్ తరువాత సోవియట్ యూనియన్‌లో అనేక మార్పులు సంభవించాయి. భారత కమ్యూనిస్టు పార్టీలో సైద్ధాంతిక విభేదాలు తలెత్తాయి. 1964లో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయింది.

అదే సంవత్సరం జరిగిన ఏడవ కాంగ్రెస్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తన కొత్త పార్టీ కార్యక్రమం ప్రకటించగా, సి.పి.ఐ. కాంగ్రెస్‌తోను, కాంగ్రెస్ ప్రభుత్వంతోను రాజీ పడి, వారి విధానాలను సమర్థించసాగింది. ఈ సైద్ధాంతిక విభేదాల ప్రభావం ప్రజా సంఘాల మీద కూడా పడింది. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు. (డబ్ల్యు.ఐ.డి.ఎఫ్. అనుబంధ సంస్థ) కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో చేతులు కలిపింది.. దాని అనుబంధ సంస్థలూ అన్ని రాష్ట్రాలలోనూ సైద్ధాంతిక విభేదాలతో చీలిపోయాయి.

1970లో పశ్చిమ బంగ మహిళా సమితి, పశ్చిమ బంగ గణతంత్రిక మహిళా సమితి, పశ్చిమ బంగ మహిళా సమితిగా చీలిపోయాయి. సి.పి.ఎం. నాయకత్వాన పశ్చిమ బంగ గణతాంత్రిక మహిళా సమితి. కార్మికుల, కర్షకుల, ఇతర ప్రజాస్వామ్య ఉద్యమాలను, బూర్జువాలు, భూస్వాములు గల కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలను సాగించింది. పశ్చిమ బంగ మహిళా సమితి ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు.డి. అనుబంధంగా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వంతో సహకరించసాగాయి. దోపిడీకి గురవుతున్న యావత్ ప్రజానీకంతో సహా, మహిళా విమోచనే లక్ష్యంగా ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం కొత్త పుంతలు తొక్కసాగింది. సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన మార్పుల ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందనే దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగింది.

1940 నుంచి ప్రజాస్వామ్య మహిళా ఉద్యమాలు దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి.

త్రిపురలో మహారాజాలు, వారి సామంతులూ అధికార గణం సాగిస్తున్న ఫ్యూడల్ దమన నీతిని వ్యతిరేకిస్తూ గిరిజన మహిళలు మూకుమ్మడిగా పోరాట పంథా నవలంబించారు. తితేన్ వేక్ బేగార్ విధానం అనే కట్టు బానిస తనాన్ని వ్యతిరేకిస్తూ జరిపిన పోరాటంలో అనేక మంది గిరిజనులు పాలకుల, భూస్వాముల క్రూరాతి క్రూరమైన చిత్ర హింసలకు గురికావలసి వచ్చింది. ఉపజాతి గణముక్తి పరివార్ ఖోవాలో "పద్మ బిల్ అనే చరిత్రాత్మక

పోరాటం సాగించింది. ఈ చరిత్రాత్మక పోరాటంలో గిరిజన మహిళా నాయ
కుమారి, మధుమతి, రూప శ్రీ ప్రాణత్యాగం చేసి అమరులయ్యారు

కమ్యూనిస్టుల నాయకత్వాన, ఉపజాతి గణముక్తి పరిషత్, త్రిపురలో మ సంఘాన్ని స్థాపించింది. దేశానికి స్వతంత్ర్యం సిద్ధించిన తరువాత, బెంగాల్ వి తరువాత, తూర్పు బెంగాల్ జిల్లాల నుంచి బెంగాలీ శరణార్థులు త్రిపురకు వలస రా జోరయింది. బెంగాలీ మహిళలు గిరిజన మహిళలతో చేరి, కుల, మత, వర్గ లేకుండా పటిష్టమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించారు. 1949లో త్రిపుర భారతదే విలీనమయింది. 1951లో త్రిపుర నారీ సమితి ఏర్పడింది. ఈ సమితి అధ్యక్షురాలిగా నవలక్ష్మీదేబ్ బర్మ, కార్యదర్శిగా కిరణ్ ప్రోవదేబ్ బర్మ వ్యవహరిం తరువాత మంగళేశ్వరిదేవి వర్మ అధ్యక్షురాలు కాగా ఇలా భట్టాచార్య కార్యదర్శి అయ మణిపురి, బెంగాలి, ఉపజాతికి చెందిన 50,000 మంది మహిళా సభ్యులతో నారీ స అతి పటిష్టమైన మహిళా సంఘంగా ఏర్పడి, 1981లో ఆవిర్భవించిన ఆలిండి డెమొక్రటిక్ ఉమన్స్ అసోసియేషన్‌లో విలీనమయింది.

అస్సామ్‌కు సంఘ సంస్కరణోద్యమాలు, స్వాతంత్ర్య ఉద్యమాలు సమర్థవం నిర్వహించిన విశిష్టత ఉంది. విభజనకు పూర్వం, అవిభక్త అస్సాంలో, కా నాయకత్వాన గల అస్సాం మహిళా సమితి సిల్హెక్, కబీర్ తదితర ప్రాంతాలలో చురు కార్యకలాపాలు నిర్వహించింది. 1940లో తొలి దినాలలో రెండవ ప్రపంచ సమయంలో, బెంగాల్ ఆత్మరక్ష సమితితో బాటు, సుర్మా లోయలో మరో మ ఆత్మరక్ష సమితి ప్రజల మద్దతుతో అవతరించింది. డాక్టర్ కల్యాణి మిత్ర, అంజలి శాంతాసెన్, అపర్ణపాల్ చౌధురి, ఆషితాసెన్ తదితరులు ఈ సంస్థ ఆవిర్భావానికి చేసిన వారిలో ఉన్నారు. స్వాతంత్ర్యానంతరం, అస్సాం విభజన తరువాత, మహి రైల్వే కార్మికుల ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలోను, రైతుల తెభాగ ఉద్యమం చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. 1970లలో, అస్సాం గణతాంత్రిక్ మహిళా స (ఎ.జి.ఎం.ఎస్.) ఏర్పడింది. దీనిలో అస్సామీయులు, బెంగాలు, గిరిజనులు కలిసి క పనిచేసే అన్ని జిల్లాలలో శాఖలు ఏర్పరచారు. ప్రస్తుతం ఏ.జి.ఎం.ఎస్. ఎ.ఐ.డి.డబ్ల్యు శాఖగా వ్యవహరిస్తోంది. ఎ.జి.ఎం.ఎస్. అధ్యక్షులుగా తుషితీ దేహోతియా, కార్యదర్శి ఖాతూన్ వ్యవహరిస్తున్నారు.

1940ల నుంచి వివిధ రాష్ట్రాలలో రాచరిక పాలనకు వ్యతిరేకంగా వెల్లువసాగింది. హైదరాబాద్‌లో నిజామ్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం ఆరంభమయ హైద్రాబాద్‌ను భారతదేశంలో విలీనం చేయాలంటూ జరిపిన పోరాటంలో మహిళ సహా అనేక మంది ప్రాణత్యాగం చేశారు. చావుకు వెరువకుండా, దేశము దేశ్‌పాండేలపై పోరటం సాగించారు. ఈ చారిత్రాత్మక తెలంగాణా పోరాటంలో వ

సంఖ్యలో మహిళలు, పురుషులు పాల్గొన్నారు. అనేక మంది అమరత్వం పొందారు. తెలంగాణా పోరాటంలో వీరోచితంగా పోరాడిన వీర మహిళ స్వరాజ్యం, తరువాత ప్రజాస్వామ్య మహిళా ఉద్యమాలలో అగ్రభాగాన నిలిచింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ విశాఖపట్నంపై బాంబులు వేసినప్పుడు, బెంగాల్‌లో వలె, అక్కడ రక్షణోద్యమం ప్రారంభమయి ప్రజా సంఘాల అవతరణకు అవకాశం కలిగింది. డాక్టర్ అచ్చమాంబ అధ్యక్షురాలిగా, సూర్యావతి, మోటూరు ఉదయం సంయుక్త కార్యదర్శులుగా 1943లో ఆంధ్రమహిళా సంఘం ఏర్పడింది. బెంగాల్ మహిళా ఆత్మ రక్షసమితి వలె, 20వేల మంది మహిళా సభ్యులతో ఆంధ్ర మహిళా సంఘం రంగంలోకి దుమికింది. ఈ సంఘం నాయకులు, కార్యకర్తలూ పోలీసుల చిత్ర హింసలకు గురై, జైళ్ళలో కాలం గడపవలసి వచ్చింది. కొంత కాలం ఈ సంఘం నిషేధానికి గురయినా తరువాత ప్రజా వత్తిడులకు ప్రభుత్వం నిషేధ ఉత్తరువులు ఉపసంహరించక తప్పలేదు. ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ. శాఖగా ఆంధ్ర మహిళా సంఘం తన చరిత్రాత్మక జ్యోతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ, పోరాటాలలో అగ్రగామిగా కొనసాగుతోంది.

రెండవ ప్రపంచ యుద్ధం జపనీయుల దాడి కాలంలో మల్బారు, ట్రావన్కూర్-కొచ్చిన్, మరియు దక్షిణ భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో మహిళా ఉద్యమం విస్తృతంగా వ్యాపించింది. ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమం, మహిళా సంస్థల ఏర్పాటుకు కార్యాచరణ పథకం రూపొందించేందుకు 1942లో మలబార్, ట్రావెన్కూర్-కొచ్చిన్ ప్రాంతాల మహిళా ప్రతినిధుల సమావేశం కాలికట్‌లో జరిగింది. విద్యారంగంలోనూ, సాంఘికంగానూ ముందంజ వేసిన కేరళ మహిళలు 1943లో కేరళ మహిళా సంఘం ఏర్పరచుకున్నారు. తంకమ్మ కృష్ణ పిళ్ళై, కమలాక్ష్మి, సరస్వతి, రాధమ్మ, తన్కచ్చి తదితర మహిళా నాయకులు మహిళా సంఘ ఏర్పాటుకు కృషి చేశారు. భూమిలోను, వేతనాలలోను పురుషులతో సమాన హక్కులు కావాలని, ఫ్యూడల్ దమన నీతికి వ్యతిరేకంగానూ పోరాడారు. రైతు ఉద్యమాలు వీరోచితంగా నిర్వహించి 1941లో ఉరి కంబమెక్కి ప్రాణత్యాగం చేసిన కయ్యూర్ కామ్రేడ్స్‌కు మరణ శిక్ష విధించినందుకు వ్యతిరేకంగా కేరళ మహిళా సమితి విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించింది. పునప్రా-వయలార్ కార్మికుల పోరాటంలో కేరళ పీచు కార్మికులయిన మహిళలు వేలాది సంఖ్యలోను, ఇతర వర్గాలకు చెందిన మహిళలు అత్యధిక సంఖ్యలోను పాల్గొన్నారు.

1956లో కేరళ రాష్ట్రం అవతరించిన తరువాత కె.ఆర్.గౌరి అధ్యక్షురాలిగా, సుశీలా గోపాలన్ కార్యదర్శిగా పటిష్టమైన కేరళ మహిళా సంఘం ఏర్పడింది.

ఇతర రాష్ట్రాలలోవలె, కేరళలో కూడా, కమ్యూనిస్టు పార్టీ, కమ్యూనిస్టు మహిళలే, మహిళా సంస్థ ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించారని వేరుగా చెప్పనవసరం లేదు. 1964లో

కమ్యూనిస్టు పార్టీ చీలిపోయినప్పుడు, కేరళ మహిళా సంఘంలోను సిద్ధాంతపర విభేదాలు తలెత్తాయి. కె.ఆర్.గౌరి, సుశీలా గోపాలన్‌ల నాయకత్వంలో కేరళమహిళా సమాఖ్య ఏర్పడింది. తరువాత 1981లో వచ్చిన ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ.కి శాఖగా మారి, కేరళ డెమోక్రటిక్ ఉమన్స్ అసోసియేషన్‌గా రూపాంతరం చెందింది.

తమిళనాడులో 1940లగాయతు ప్రాంతాల వారీగా మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. మహిళా ఉద్యమం, రైతుల, కార్మికుల (ముఖ్యంగా రైల్వే కార్మికుల వీరోచిత పోరాటం) ఉద్యమాలతో ముడిపడి ఉంది. తమిళనాడులోని గోల్డెన్ రాక్‌లో మొట్ట మొదటి మహిళా సంఘం 'గోల్డెన్ రాక్ మహిళా సంఘం' పేరిట ఏర్పడింది. రైతుల ఉద్యమ ఉధృతి, ప్రత్యేకంగా తంజావూర్ జిల్లాలో, ఆ ప్రాంతాలలో మహిళా సంఘాల ఏర్పాటుకు అవకాశం కలిగింది. తీయియల్ నాయకి అమ్మాళ్, కె.పి.జానకి అమ్మాళ్, షహజాది మహిళా ఉద్యమ వ్యాప్తిలో ప్రముఖ పాత్ర వహించారు. ఆ తరువాత పాపా ఉమానాథ్, మైథిలి శివరామన్ ఉద్యమంలో పాల్గొన్నారు. దక్షిణాదిని కుదిపివేసిన 1946 నాటి రైల్వే కార్మికుల సమ్మె చారిత్రాత్మక ప్రాధాన్యత సంతరించుకుంది. గోల్డెన్ రాక్ మహిళా సంఘ సభ్యులు ఈ సమ్మెలో వీరోచిత పాత్ర నిర్వహించారు. పాపా ఉమానాథ్ తల్లి లక్ష్మితో సహా 15 మంది మహిళలు అరెస్టయి జైళ్ళలో చిత్ర హింసలనుభవించారు. సేలమ్ జైలులో 23 మంది ఖైదీలను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపినందుకు నిరసనగా, రైల్వే సమ్మెలో అరెస్టయిన మహిళలు జైలులో నిరాహార దీక్ష ప్రారంభించారు. 1950 మార్చి 11న, అంటే నిరాహార దీక్ష ప్రారంభించిన 23వ రోజున లక్ష్మి జైలులో మృతి చెందింది. జైలులో ప్రాణ త్యాగం చేసిన తొలి మహిళగా ఆమె దేశంలో చిరస్థాయిగా నిలిచి పోయింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు పూర్వం, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడుల కూటమితో గల మద్రాస్ ప్రెసిడెన్సీలో ఈ సంఘటన జరిగింది.

మహిళా సంఘాల మీద దాడులు జరుగుతున్నప్పటికీ, పట్టణాలు, పల్లెల్లో మహిళాసంఘాలు ఏర్పడసాగాయి. భూస్వాముల దోపిడీకి, క్రూరమయిన అస్పృశ్యతా దురాచారానికి గురైన బాధితులు ముందంజవేసి, తమిళనాడు మహిళా సంఘం ఏర్పరచుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సమాయంలో, సోవియట్ యూనియన్ విజయకేతనంతో, సోషలిస్టు భావాలు ప్రజ్వరిల్లి మహిళలను ప్రభావితం చేసి, చైతన్యవంతులను చేశాయి. సతీసహగమనం, బాల్య వివాహాలు వంటి దురాచారాలు, మహిళా విద్య, దేవదాసి విధానం రద్దు వంటి అంశాలు మహిళల కళ్ళు తెరిపించి, భవిష్యత్‌పై ఆశలు కల్పించాయి. నేడు తమిళనాడు మహిళా సంఘం ఏ.ఐ.డబ్ల్యు.ఏ.కి బలమయిన శాఖగా ఉంది.

మహారాష్ట్రలో గిర్నికామ్‌గార్ యూనియన్‌కు చెందిన శ్రామిక మహిళలు కార్మికోద్యమాలలో వీరోచిత పాత్ర నిర్వహించారు. 1940 తొలి దినాలలో బొంబాయిలో

చరిత్రాత్మకమయిన సమ్మె జరిగింది. మార్చి 3వ తేదీని 'ఎర్రబారిన ఆదివారం'గా ప్రకటించి మహిళా శ్రామికులు పోరాటంలో అగ్రభాగాన నిలచారు. మిల్లు కార్మికులకు యుద్ధ సమయంలో కరువుభత్యం చెల్లించాలంటూ 14 మిల్లులలోని నలభయి వేలమంది మహిళా కార్మికులు చరిత్రాత్మకమయిన సమ్మె చేసి కామ్‌గార్ మైదాన్‌లో సమావేశమయ్యారు. పోలీసుల దమనకాండ ననుభవించి అనేక మంది జైళ్ళపాలయ్యారు. జైళ్ళలో మగ్గుతున్న వారిని విడుదల చెయ్యాలంటూ ప్రముఖ కార్మిక నాయకురాలు సుందరిబాయి తదితరుల నాయకత్వాన మహిళా కార్మికులు ఉద్యమం నిర్వహించాలని అలా శ్రామిక మహిళలు అరుణపతాకం (లాల్ బావుటా) నీడన సంఘటితం అయ్యారు.

అదే సమయంలో మహారాష్ట్ర రైతులు, ఆదివాసీయులు మహిళోద్ధరణకు భారీ ఉద్యమాలు నిర్వహించారు. మహారాష్ట్రలో థానే, నాసిక్, ధునియా, చంద్రపూర్ జిల్లాల్లోని అడవులు, కొండలు ఆదివాసుల స్థావరాలు: బ్రిటిష్ పాలనలో వారు దుర్భర జీవితాన్ని అనుభవించి అనేక చిత్రహింసలకు గురయ్యారు. బానిసలకన్నా హీనంగా జీవితాలను గడపవలసి వచ్చింది. వీరిని కట్టు బానిసత్వం నుంచి, రుణ బాధల నుంచి విముక్తి చేసేందుకు అరుణ పతాకం క్రింద కిసాన్ సభ మహిళా సమితులు నిర్వహించిన చరిత్రాత్మక ఉద్యమంలో ఆదివాసి మహిళలు అసంఖ్యాకంగా పాల్గొన్నారు. థానే జిల్లాలోని వర్లి ఆదివాసిల పోరాటం వారిని రాజకీయంగా వెలుగులోకి తెచ్చింది. కట్టు బానిస తనం నుంచి రైతాంగాన్ని, వారి మహిళలనువిముక్తి చేసేందుకు ఆదివాసులు చరిత్రాత్మకమయిన పోరాటం నిర్వహించారు. వర్లి ఆదివాసి ఉద్యమానికి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు గోదావరి పరులేకర్ నాయకత్వం వహించారు. వర్లి ఆదివాసి మహిళలు కట్టు బానిసలుగానూ, బానిసలకు భార్యగానూ జీవితాన్ని గడిపేవారు. వర్లి ఆదివాసి మహిళలు అనేక పోరాటాలు సాగించి చైతన్యవంతులయ్యారు. కిసాన్ సభ, మహిళా సంఘాల ద్వారా సంఘటితమయ్యారు.

స్వాతంత్ర్యానికి పూర్వం మహిళలు రాయల్ ఇండియన్ నౌకా దళం ఉద్యమంలో వీరోచితపాత్ర నిర్వహించిన విషయం విదితమే. ఈ ఉద్యమంలో బొంబాయి కమ్యూనిస్టు నాయకురాలు కమలా ధోండే ప్రాణ త్యాగం చేసి అమరత్వం పొందింది. ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించిన మహారాష్ట్ర మహిళా నాయకులలో విమలా రణదివె, అహల్యా రంగ్నేకర్, ప్రోనా సావంత్ తదితరులున్నారు. ఆలిండియా డెమోక్రటిక్ ఉమన్స్ అసోసియేషన్‌కు మహారాష్ట్రలో శ్రామిక మహిళా సంఘ్ పేరిట పటిష్టమైన మహిళా సంఘ శాఖ ఉంది.

19వ శతాబ్దం నుంచి సంస్కరణోద్యమాలు, స్వాతంత్ర్యోద్యమాలు నిర్వహించిన ఘనతగల గుజరాత్, అనేక మంది మహిళలకు స్ఫూర్తినిచ్చింది. నేటికి అనేక మహిళా సంఘాలు ప్రభుత్వ, ప్రయివేటు ఆర్థిక సాయంతో సంఘ సంస్కరణోద్యమాలు,

నిర్మాణాత్మక కార్యక్రమ కేంద్రాల నిర్వహణలో చురుకుగా పాల్గొంటున్నాయి. స్వాతంత్ర్యం తరువాత కమ్యూనిస్టు మహిళా కార్యకర్తలు మహిళా సంఘాల ఏర్పాటులోను, ఉద్యమాల నిర్వహణలోను చురుకుగా పాల్గొనటం ప్రారంభించారు. ప్రస్తుతం నిరుబెన్ పటేల్ (కార్యదర్శి) తదితరుల నాయకత్వానగల జనవాది మహిళా సంఘం అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘశాఖగా పని చేస్తోంది.

ఉత్తర భారతదేశంలో ఆవిర్భవించిన మహిళా సంఘాలన్నిటిలో పంజాబ్ మహిళల ఆత్మరక్షణ సమితి అత్యంత గణనీయమైనది. 1943లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బెంగాల్ మహిళా ఆత్మరక్షణ సమితితోపాటు పంజాబ్ సమితి కూడా అవతరించింది. బీబి రఘువీర్ కౌర్ ప్రథమ అధ్యక్షురాలిగా, పూరన్ మెహతా కార్యదర్శిగా లాహెూర్ ప్రధాన కేంద్రంగా సమితి తన కార్యకలాపాలు సాగించింది. దేశ విభజనలో లాహెూర్ పాకిస్తాన్‌కు బదిలీ కావడంతో మహిళా సంస్థ కార్యకలాపాలు సైతం దెబ్బతిన్నాయి. తరువాత కమ్యూనిస్టు కార్యకర్తల చొరవతో మహిళా సంస్థ, ఉద్యమం వృద్ధి చెంది పంజాబ్ స్త్రీ సభగా రూపాంతరం చెంది రాజేంద్రకౌర్(కార్యదర్శి) తదితరుల నాయకత్వం క్రింద ఏ.ఐ.డి.డబ్లు.ఎ. శాఖగా పని చేయసాగింది.

ఇతర రాష్ట్రాలవలె ఉత్తరప్రదేశ్ సాంఘికంగా వెనుకబడిన రాష్ట్రంగా మిగిలి ఫ్యూడలిజమ్, మతతత్వం, కులతత్వాలకు బలమైన కోటగా ఉన్నప్పటికీ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ మహిళా కార్యకర్తలు హజ్రీబేగమ్, సురేందర్‌కౌర్ నాయకత్వంలో ప్రగతిశీల ఉద్యమం పటిష్టంగా నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీలో చీలిక మహిళా ఉద్యమానికి, సంఘానికి హాని కలిగించింది. అయితే ఆ సమయంలో సంఘ సంస్కరణోద్యమాలు అంత పటిష్టంగా లేనందున, స్వాతంత్రోద్యమ కాలంలో మహిళా ఉద్యమం బలహీనపడింది. అయితే 1857 సిపాయిల పితూరి ఉద్యమంలో ఝాన్సీ లక్ష్మీభాయి, బేగమ్ హజ్రత్ మహల్ వంటి మహిళల వీరోచిత పాత్ర చిరస్మరణీయంగా చరిత్ర పుటలలో నిక్షిప్తమయింది. అనేక మంది మహిళలు ఈ ఉద్యమంలో పాల్గొని వార్తాహరులుగా వేగులుగా తమవంతు కర్తవ్యం నిర్వహించి అనేక విప్లవకారులకు ఆశ్రయం యిచ్చి, అవసరమయితే పోరాటానికి సిద్ధమై ప్రసంశనీయ పాత్ర పోషించారు. ఈ ఉద్యమంలో పాల్గొని పోరాడిన కాన్పూరు వీరమహిళ అజెర్జాన్‌బీబిని

బ్రిటిష్ ఉరికంబమెక్కించారు.

అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం శాఖగా అజాద్ హింద్ ఫౌజ్‌లోని ఝాన్సీ బ్రిగేడ్ మాజీ కెప్టెన్ డాక్టర్ లక్ష్మి సెహగల్ (స్వామినాథన్) నాయకత్వంలో అతి పటిష్టమయిన మహిళా సంఘం జనవాది మహిళా సమితి పేరిట అవతరించింది. ప్రస్తుతం మహిళలకు సమానహక్కులు, అణచివేత నిరోధం వంటి కార్యక్రమాలు చేపట్టి ఈ మహిళా సంఘం చురుగ్గా కార్యకలాపాలు సాగిస్తోంది. కెప్టెన్ లక్ష్మి తరువాత సి.పి.ఎం:లో సభ్యురాలయింది.

ఈ విధంగా దేశంలోని మహిళోద్యమం అంచెలంచెలుగా వీరోచిత పోరాటాలు సాగిస్తూ కొత్త పుంతలు తొక్కసాగింది. దేశంలో కార్మికుల, కర్షకుల, మధ్యతరగతి వారు బూర్జువా-భూస్వాముల దౌర్జన్యాలను, కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార పార్టీ దమన నీతిని వ్యతిరేకిస్తూ నిర్వహించిన. పోరాటాలలో భాగంగా మహిళల ఉద్యమాలు వృద్ధి చెందాయి.

# 7

# సమాజ పరివర్తన దిశగా....

"..... దేశం భారత్, పాకిస్తాన్‌లుగా విభజనకు గురైంది. రాజకీయాధికారం 1947 ఆగస్టు 15న భారతదేశంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు బదిలీ చేశారు. ఈ రకంగా భారతదేశంలో బ్రిటిష్ రాజకీయ పరిపాలన శకం ముగిసి భారతదేశ బడా బూర్జువాల నాయకత్వాన రాజ్య పాలన ప్రారంభమైంది. విదేశీ సామ్రాజ్య వాదుల పాలన అంతమొందించే లక్ష్యంతో సార్వత్రిక జాతీయ సమైక్య ఫ్రంట్ చేపట్టిన భారతీయ విప్లవం తొలి ఘట్టం ముగిసింది"

(కార్యక్రమము, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు)1944)

ఈ విధంగా స్వేచ్ఛా భారతదేశంలో భారతీయ బూర్జువాలు అధికార వర్గంగా రూపాంతరం చెందారు. అయితే ఈ పరిణామం బూర్జువా విప్లవ లక్ష్యాలను నెరవేర్చలేకపోయింది. లక్ష్యం నెరవేరకపోగా పై పెచ్చు ఈ వర్గం ఒక వైపు విదేశీ సామ్రాజ్యవాదులతోను, మరో వైపు పెట్టుబడిదారీ పూర్వరంగం ఫ్యూడలిజమ్ తోను రాజీపడి ప్రజావిప్లవ వెల్లువకు అడ్డుకట్ట వేయాలని యత్నించింది. స్వాతంత్ర్యం తరువాత భారతదేశం బూర్జువా- భూస్వామ్య అధికార కీలు బొమ్మలా తయారైంది.

బ్రిటిష్ పాలకులకు మద్దతు పలికిన భూస్వాములకు కాంగ్రెస్ స్వాగత ద్వారాలు తెరిచింది. కాని బూర్జువా విప్లవ లక్ష్యాలను సాధించలేకపోయింది. ఫ్యూడల్, సెమీ ఫ్యూడల్ భూస్వామ్య విధానాన్ని రద్దు చేయలేదు. వ్యవసాయ కూలీలకు, పేద

రైతులకు భూమి పంపిణీ చేయలేదు. ప్రజల ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేసేందుకు బ్రిటిష్ పాలకులు సృష్టించిన అధికార గణం యధాతధంగా ఉంది. ఈ పరిస్థితులలో, సమాజంలో తీవ్రమైన పరివర్తన సంభవించే సూచనలు కానలేదు సరి కదా స్వేచ్ఛ భారతదేశ పాలకులైన బూర్జువా భూస్వామ్య ప్రభుత్వం ప్రజల ఆశలను వమ్ము చేసింది. వలస వాద, ఫ్యూడల్ విధానాల ద్వారా సంక్రమించిన వారసత్వం కొనసాగుతూనే ఉంది. కార్మికుల, కర్షకుల, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేసే పాలకుల మనస్తత్వంలో ఇసుమంతైనా మార్పు రాలేదు. ఫలితంగా మహిళల స్థితి గతులు యధాతధంగానే మిగిలిపోయాయి. వారు వర్గ దోపిడి బాధితులుగానే కొనసాగుతున్నారు. ఫ్యూడల్ వారసత్వ ఫలితాలయిన వెనుకబాటుతనం, మూఢాచారాలు అలవాట్లు, మతమౌఢ్యం, వారిని బందీలుగా చేశాయి. మతం, జాతి, కులం, లింగభేదం, జన్మస్థలం వంటి కారణాలపై ఏ పౌరుడి ఎడల రాజ్యం వివక్ష చూపరాదని భారత రాజ్యాంగనందలి, ప్రాథమిక హక్కులలోని 14వ అధికరణం నిర్దిష్టంగా పేర్కొన్నప్పటికీ, వివక్ష విధానం దారుణంగా కొనసాగుతోంది.

ఈ పరిస్థితిని సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శి ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఇలా అంచనా వేశారు. "యూరప్‌లోని బూర్జువా విప్లవాలు తమ పతాకాలపై కొన్ని నినాదాలు లిఖించాయి. సర్వజనీన ఉచిత ప్రాథమిక విద్య, శాస్త్రీయ పరిజ్ఞాన విస్తరణ, స్త్రీ పురుషులకు సమానత్వం సమాజంలోని అన్ని వర్గాల మధ్య అన్ని రకాల వివక్షల రద్దు వంటి నినాదాలతో యూరప్ విప్లవాలు కొనసాగాయి. ఈ నినాదాలు భారతదేశ పరిస్థితులకు అన్వయిస్తే కులాలమధ్య అసమానత్వం తొలగింపు, కటుంబ జీవితం, సంబంధాల ఆధునికీకరణ, భారతరాజ్యాంగ ఉద్దేశాలని విదితమవుతుంది. బెంగాల్‌లో సాంఘిక సాంస్కృతిక కోసం నడుం కట్టిన రాజారామమోహనరాయ్, ఆయన సహచరులు బూర్జువా విప్లవ పరిణామ విలువలను ఆమోదించారు.

"అయితే బూర్జువాల నాయకత్వంలో జరిగిన స్వతంత్రోద్యమ రాజకీయ నాయకత్వం బూర్జువా విప్లవ సూత్రాలను విలువలను గౌరవించి ఆమోదించటంలో విఫలం చెందింది. వాస్తవానికి బూర్జువాల ఆవిర్భావం, వృద్ధి, అధికార వర్గంలోకి మార్పు పెట్టుబడిదారీ సమాజ పూర్వ ప్రతినిధులతో క్రమేపి రాజీ పడినందునే సాధ్యమయింది." (జాతీయోద్యమం - సంఘసంస్కరణ - ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ - ఆలిండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ సావనీర్ - 1986)

ఈ విధంగా స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ నాయకత్వపాలనలో, మహిళల అధమస్థితికిగల కారణాలను రూపుమాపలేక పోయారు. దీనికి కారణం ఫ్యూడల్ భూస్వామ్య సంబంధాలలో మార్పు రాక పోవడమే. అయినా బ్రిటిష్ వలస పాలనకాలంలో పోల్చిచూస్తే అనేక కోణాలలో మహిళల స్థితిగతులతో మార్పు

ఉందన్న విషయం అంగీకరించక తప్పదు. స్వతంత్రం సిద్ధించిన నాటినుంచి మహిళలలో ఒక వర్గం గణనీయంగా ముందడుగు వేసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. విద్య, ఉపాధి, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో మహిళలు తమ మేధాశక్తితో పండితులుగా, రచయిత్రులుగా, కవులుగా, చిత్రకారులుగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించగలిగారు. అనేక వృత్తులలో సంస్థలలో పరిపాలకులుగా, రాజకీ వేత్తలుగా వందలాది మహిళలు గణతికెక్కారు. పార్లమెంట్ సభ్యులలో పదోవంతు మహిళలే. అలాగే రాష్ట్ర చట్టసభలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, బ్లాకులు, పంచాయితీలలో స్థానం సంపాదించారు.

అంతేకాక దేశ వ్యాప్తంగా మహిళలు వందలు, వేలు, లక్షల సంఖ్యలో సాంఘిక, రాజకీయ ఉద్యమాలలో పాల్గొంటున్నారు. మహిళల ప్రజాస్వామ్య ఉద్యమాలు శీఘ్రగతిన సాగుతున్నాయి. కేవలం తమ సాంఘిక, చట్టపరమైన హక్కులకోసమేగాక మహిళలు ప్రజాహక్కుల కోసం కూడా పోరాటం సాగిస్తున్నారు. అక్షరాస్యులు అయినా, నిరక్షరాస్యులయినా, ఉద్యోగులయినా, నిరుద్యోగులయినా, గృహిణులయినా, సంఘసేవకులయినా లక్షలాదిమంది మహిళలు తమ ఓటు హక్కు ఉపయోగించుకొని జాతి భవిష్యత్తును తీర్చి దిద్దటంలో ప్రముఖ పాత్ర వహించారు.

అయితే, స్వాతంత్ర్యం సాధించి నాలుగు దశాబ్దాలు గడుస్తున్నా, లక్షలాదిమంది మహిళలు దీనావస్థలో, దుర్భర దారిద్ర్యంలో మగ్గుతుండడం గమనార్హం. ఇదీ నేటి భారతదేశ మహిళల స్థితి. స్త్రీలకు ఉచితంగా నిర్బంధ విద్యావకాశాలు కల్పిస్తామన్న రాజ్యాంగ హామీ అమలుకు నోచుకోలేదు. నేటికీ 25శాతం మహిళలు నిరక్షరాస్యులే. (1981 గణాంక వివరాల ప్రకారం అక్షరాస్యత శాతం పురుషులు 46.89 శాతం, మహిళలు 24.82 శాతం)

1951లో స్త్రీలు అక్షరాస్యత శాతం 7.4 నుంచి 1981 నాటికి 24.82 శాతానికి పెరిగింది. అయితే వాస్తవానికి ఈ మూడు దశాబ్దాల కాలంలో నిరక్షరాస్య మహిళల సంఖ్య 158.7 మిలియన్ల నుంచి 241.7 మిలియన్లకు పెరిగింది. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం రెండువేల సంవత్సరాల నాటికి భారతదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య 500 మిలియన్లకు చేరుకుంటుంది. అంటే ప్రపంచంలోని నిరక్షరాస్యులలో 54శాతం అన్న మాట. ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం దేశంలో వయోజనులయిన నిరక్షరాస్యుల సంఖ్య తొమ్మిది వందల లక్షలు కాగా, వారిలో మహిళలు 580లక్షలు.

ఉపాధి విషయంలో పరిస్థితి మరీ దారుణం. 1971, 1981 గణాంక వివరాల ప్రకారం పనిచేసే మహిళల సంఖ్యాశాతం 13.36 శాతం నుంచి 16శాతానికి పెరిగింది. భారతదేశంలో సంఘటిత రంగం, అవసరమయిన శ్రమశక్తిలో ఎనిమిదింట ఒక వంతు మాత్రమే నియమిస్తోంది. అసంఘటిత రంగంలో మహిళల పరిస్థితి మరీ దారుణం. సంఘటిత రంగాలయిన జనపనార, జౌళి, పొగాకు, గనుల, పరిశ్రమల యాంత్రీకరణ

ఆధునీకరణ కారణంగా నిరుద్యోగులయిన మహిళల పరిస్థితి మరీ దయనీయం. పీచు, జీడి పప్పు, పొగాకు, సుపారి, బీడీ, అగ్గిపెట్టెలు, గనులు, తేయాకు వంటి పరిశ్రమలలో మహిళా కార్మికుల పరిస్థితి వర్ణనాతీతం. నైపుణ్యం లేని పని, అతి తక్కువ వేతనం, అమానుష పని పరిస్థితులు, అభద్రత వంటి పరిస్థితులలో మహిళలు పని చేయవలసి వస్తోంది. పరిశ్రమల ఆధునీకరణ, ఖాయిలా పడ్డ పరిశ్రమలను జాతీయం చేయడానికి ప్రభుత్వం నిరాకరించడం వంటి కారణాల వల్ల మహిళా కార్మికుల పని పరిస్థితులు నానాటికి దిగజారుతున్నాయి. సమానమయిన పనికి సమాన వేతనం ప్రసూతి సౌకర్యం శాసనాలు అమలు చేయడం లేదు. ప్రభుత్వం పెట్టుబడిదారీ పరిశ్రమలు, కార్మిక శక్తి అవసరం లేని విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్న కారణంగా స్త్రీ పురుషులయిన కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. వారిలో మహిళలు ప్రథములు.

గ్రామీణ మహిళల పరిస్థితి మరీ అథమం.. వ్యవసాయం, భూమికి సంబంధించిన ప్రభుత్వ విధానాలు గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు, పురుషులకు ఉపాధిని దూరం చేస్తున్నాయి. ప్రభుత్వ గణాంక వివరాల ప్రకారం దేశంలో 28.8 శాతం భూమి చిన్న, సన్న కారు రైతుల యాజమాన్యలోను, 71.2 శాతం భూమి బడా రైతుల యాజమాన్యంచేతిలోను ఉంది. కాబట్టి వ్యవసాయంలో భూస్వాముల ఆధిక్యత హెచ్చుగా ఉందని, నిరుపేదల నిరుద్యోగం మరింత పెరుగుతోందన్న విషయం చెప్పకనే చెప్పవచ్చు.

భారతదేశ ఆర్థిక విధానమే నిరుద్యోగ సంక్షోభాన్ని మరింత పెంచుతోంది. ఉపాధి కల్పనా కేంద్రాలలో నమోదయిన నిరుద్యోగుల సంఖ్య 1976 నాటికి కోటి కాగా, 1987 నాటికి అది మూడు కోట్లకు పెరిగింది. అయితే వాస్తవానికి ఉపాధి కల్పనా కేంద్రాలలో తమ పేరు నమోదు చేసుకోవటానికే అవకాశం లేని నిరుద్యోగులు, అందునా మహిళలు అసంఖ్యాకంగా ఉన్నారు.

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఆరోగ్య, పోషకాహార రంగాలలో మహిళలకు సౌకర్యాల కల్పన అవకాశాలు నిరాశాజనకంగా ఉన్నట్లు 1988-2000 కాలపు ప్రణాళికా పత్రం ముసాయిదాలో భారత ప్రభుత్వం పేర్కొంది. స్వాతంత్ర్యం సిద్ధించి నాలుగు దశాబ్దాలు గడిచినా 75 శాతం మహిళలు నిరక్షరాస్యులుగా మిగిలిపోయారు. 1981 గణాంక వివరాలు ప్రకారం 89.5 శాతం మహిళా కార్మికులు అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నారు. వీరిలో 82.3 శాతం వ్యవసాయం, సంబంధిత వృత్తులలో ఉన్నారు. సంఘటిత రంగంలోని ఉద్యోగులలో 13.3 శాతం మంది మాత్రమే మహిళలు వున్నారు. పబ్లిక్ రంగంలోని ఉద్యోగులలో 11 శాతం మహిళలు కాగా, ప్రయివేటు రంగంలో 17 శాతం ఉన్నారు. ఉపాధి కల్పనా కేంద్రాల ద్వారా ఉపాధి కోసం నమోదు చేసుకున్న వారి సంఖ్య 1975లో 1.12 మిలియన్లు కాగా అది 1985 నాటికి 5.1

మిలియన్లకు చేరింది. ఉపాధికల్పనా కేంద్రాలలో నమోదు చేసుకున్న వారిలో 51 లక్షల మంది మెట్రిక్యులేషన్ చదివిన బాలికలున్నారని ఉపాధి కల్పనా కేంద్రాల సమాచారం వల్ల తెలుస్తోంది. దేశంలోని మహిళల్లో యాభై శాతం, గర్భిణి సమయంలో రక్తహీనత బాధితులు. ఫలితంగా 15 నుండి 20 శాతం మంది 18 మందిలో ఒకరు ప్రసవ సమయంలో మృతి చెందుతున్నారు. దేశంలో జన్మిస్తున్న 23 మిలియన్ శిశువులలో 2.5 మిలియన్ల మంది అంటే పది శాతానికి పైగా, జన్మించిన ప్రథమ సంవత్సరంలోను మిగిలిన వారిలో ప్రతి తొమ్మిది మందిలో ఒకరు అయిదేళ్ళ వయస్సు లోపల, ప్రతి పదిమందిలో నలుగురు పోషకాహార లోపం వలన మృత్యువాతపడుతున్నారు.

లక్షలాది మంది మహిళలు విస్తారమయిన నిరక్షరాస్యత, నిరుద్యోగం, సాంఘిక, చట్టపరమయిన వివక్షతకు గురికావడంతో బాటు మహిళలపై అత్యాచారాలు, సమాజంలో నైతిక విలువల పతనం, మహిళల ప్రగతికి, అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తున్నా ప్రధాన సమస్యలు మానభంగాలు, వధువుల సజీవ దహనం, వరకట్నం చావులు, భుక్తి కోసం పడుపు వృత్తి, మహిళల విక్రయం, మహిళలపై అత్యాచారాలు వంటిసంఘటనలు కోకొల్లలు. విచ్ఛిన్నకర, మతతత్వ, ఇతర ప్రగతి నిరోధక శక్తులతో ప్రభుత్వం రాజీధోరణితో ప్రవర్తిస్తున్నందున, మతతత్వ, సనాతన శక్తులు తలెత్తుతున్నాయి. ఈ దుష్ట శక్తులు మధ్య యుగం నాటి ఫ్యూడల్ ఆచారాలు, అలవాట్లు తిరిగి ప్రవేశపెట్టయత్నిస్తూ, మహిళలను అతి ప్రాచీనమయిన ఫ్యూడల్ బానిసత్వంలోకి నెట్టి వేయ ప్రయత్నిస్తున్నాయి. దేశంలో రివైవలిజమ్ తలెత్తు తుందనడానికి ఇది ప్రమాదకర సంకేతం. 'సతి' పేరిట రాజస్థాన్‌లోని దేవరాల గ్రామంలో రూప్ కన్వర్ అనే యువ గృహిణిని 1987 సెప్టెంబర్ 4న సజీవంగా చితి మీదకు నెట్టి హత్య చేయడం, మధ్య యుగం నాటి దుష్ట మూఢాచారం జనం మరచి పోలేదన్న భయంకర సత్యం ఇంకా స్మృతి పథం నుంచి తొలగిపోలేదు. ఇలాంటి దురాచారాన్ని ప్రభుత్వం నిర్మూలించేబదులు, హడావుడిగా 'సతి నిరోధక చట్టం' రూపొందించి చేతులు దులుపుకుంది. దీంతో ఇంత వరకు నిద్రాణంగా ఉన్న వర్గాలు మేల్కొని, తీవ్ర నిరసన వ్యక్తం చేయడమే గాక, మహిళలకు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి హక్కులు కావాలని, రాజకీయ, సామాజిక ఆరోగ్య చర్చలు గైకొనాలని ఉద్యమించారు. ఇంతకు పూర్వం 1986లో ప్రభుత్వం ముస్లిం మత మౌఢ్యవాదులతో రాజీపడి ముస్లిం మహిళల (విడాకుల హక్కుల పరిరక్షణ) చట్టం రూపొందించింది. ఈ హడావుడిలో, ముస్లిం మహిళ షాబానోకు భరణం ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు తన తీర్పు ద్వారా కల్పించిన రక్షణను, ప్రభుత్వం కాలదన్ని, విడాకులిచ్చిన ముస్లిమ్ మహిళలు తమ భర్తల నుంచి భరణం కోరే హక్కులను కాలరాచింది. ఇలాంటి ఫ్యూడల్ సవాళ్ళను సైతం నేటి

భారతీయ మహిళలు ఎదుర్కొంటున్నారు. అయినా చరిత్ర గతిని ఎవరూ నిరోధించజాలరు. అన్ని వర్గాలకు చెందిన ప్రజాస్వామ్య ప్రియులయిన ప్రజలతోబాటు, మహిళలు సైతం, ఈ సవాళ్ళను స్వీకరించి ముందంజ వేస్తున్నారు. స్వేచ్ఛా భారతదేశంలో విముక్తి లక్ష్యాల సాధన కోసం నలుమూలల నుంచి ఎదురవుతున్నా అనేక పోరాటాలను వారు ఎదుర్కోవలసి ఉంటుంది.

సి.పి.ఎం. నాయకులు బి.టి.రణదివె భారతదేశ మహిళలకు ఎదురుకానున్న సమస్యలు, సవాళ్ళు, లక్ష్యాల గురించి ఇలా వివరించారు. "స్వాతంత్ర్యం సిద్ధించి నాలుగు దశాబ్దాల తరువాత కూడా భారతీయ మహిళలు ఈ సవాళ్ళను ముఖాముఖి ఎదుర్కోవలసి వస్తోంది. మహిళగా తాననుతాను రక్షించుకోవడమేగాక ఫ్యూడల్ అశక్తత, వివక్షత, పనిచేసే మహిళకు ఎదురవుతున్న సమస్యలు, ఆర్థిక అసమానతలు, లైంగిక వివక్ష వంటి సమస్యలపై పోరాడవలసి వస్తోంది. వీటన్నిటితోబాటు శ్రామిక మహిళలు నిత్యం అనుభవిస్తున్న దోపిడీ విధానం ఉండనేఉంది. బూర్జువా-భూస్వామ్య రాజ్యపౌరురాలిగా ప్రజాస్వామ్య హక్కులు, స్వేచ్ఛ పోగొట్టుకున్న బాధితురాలిగా పోలీసుల దమననీతికి గురయిన నిర్భాగ్యురాలిలా ఆమెకు నిత్యసమరం తప్పదు. షెడ్యూలు కులాల, తెగల మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ముస్లిం మహిళల ప్రత్యేక అశక్తతలు, సమస్యల జాబితాలలో ఉండనే ఉన్నాయి." (బి.టి.రణదివె: మార్క్సిజం-మహిళోద్యమం ఆలిండియా డెమోక్రటిక్ వుమన్స్ అసోసియేషన్ సావనీర్ (1986)

స్వాతంత్ర్యనంతరం పరిస్థితులు కొత్త మలుపు తిరగడంతో మహిళోద్యమం కూడా కొత్త పుంతలు తొక్కింది. దోపిడీదారులయిన అధికారవర్గంలో పరస్పర విరుద్ధ అభిప్రాయాలు తీవ్రమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం దేశంలో పరిస్థితులను ప్రజాస్వామ్య పద్ధతులతో మెరుగుపరచవలసిందిపోయి ఫ్యూడల్ శక్తులతో రాజీపడింది. విప్లవాత్మకమయిన భూ సంస్కరణలు అమలు చేయకుండా, "తొలినాళ్ళవలే రైతు దోపిడీ విధానాలనే అనుసరించసాగింది. స్వాతంత్ర్యానంతరం ప్రజలకు రక్షణ కల్పించవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజాఉద్యమాలపై దాడి చేయడంతో, ఈ ఉద్యమాలు మరింతగా విస్తరించాయి.

స్వాతంత్ర్యానికి పూర్వం, తరువాత రైతుల విప్లవం మరింతగా నలుమూలలా వ్యాపించింది. యావత్ జాతిని కుదిపి వేసింది. ఈ పోరాటంలో వందలాది మంది రైతు మహిళలు సాహసోపేతంగా పాల్గొన్నారు. అనేక మంది అమరత్వం పొందారు. మరి కొంత మంది ఎంతో కాలం కటకటాల వెనుక జీవితం గడపవలసి వచ్చింది. దక్షిణ భారతదేశంలో రైతులు, ఆదివాసీలు, ఇతర బలహీనవర్గాల ప్రజలు తమ వేతనాలు, ఇతర డిమాండ్ల సాధనకై పటిష్టమైన ఉద్యమాలను నిర్వహించారు. మహారాష్ట్రలో చరిత్రాత్మకమయిన వర్లి ఉద్యమం, స్వాతంత్ర్యానంతరం కూడా కొన్ని సంవత్సరాలపాటు

కొనసాగింది. తమిళనాడులో ఆదివాసీలలో అసంతృప్తి ప్రబలి, భూస్వాములు, వారి తాబేదార్లపై తిరగబడి, ఉద్యమాలు నిర్వహించారు. తమిళనాడులోని జిల్లా కిల్వెన్మణిలో కిరాయిగూండాలు 44 మంది అమాయక, భూమిలేని రైతు కూలీలను ఒక ఇంట్లో పెట్టి సజీవంగా దహనం చేశారు. 1968 డిసెంబరులో జరిగిన ఈ సంఘటనలో ఆరుగురు మహిళలు, పిల్లలు మలమలమాడి మసై పోయారు. కిల్వెన్మణి నరమేధానికి కారకులయిన అధికార కాంగ్రెస్ వారి కిరాతక ముఠాపై దేశవ్యాప్తంగా ఆగ్రహం, నిరసన పెల్లుబికింది.

పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలలో భూమిలేని కూలీల ఉద్యమం విస్తరించడంతో రైతు మహిళలు, కూలీల కుటుంబాలు పోరాటంలో పాలుపంచుకున్నారు. మహిళా సమితులు, కిసాన్ సభలలో సభ్యులుగా చేరి, విప్లవాత్మకమయిన సంస్కరణలను అమలు చేయాలంటూ కార్మికులు, కర్షకులు, ఇతర ప్రజాస్వామ్య కాముక ప్రజలతో బాటు, డిమాండ్ చేయసాగారు.

80 శాతానికి పైగా భూమిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలుగల భారతదేశంలో, భారీ ఎత్తున ఉపాధి కల్పించే, విప్లవాత్మకమయిన భూసంస్కరణల అమలుతో తప్ప ప్రాథమిక సమస్యలు పరిష్కారం కావు. భూసంస్కరణల పోరాటంలో ప్రజాస్వామ్యకాముక మహిళలు సైతం చేతులు కలిపారు. కార్మికుల, కర్షకుల, శ్రమజీవుల వర్గ పోరాటాలతో బాటు మహిళా ఉద్యమాలకు కూడా విప్లవరూపం సిద్ధించింది. ప్రజాస్వామ్య హక్కులకై పోరాడుతున్న అణగారిన వర్గాలకు చెందిన ప్రజలు, తమ పోరాటాల విల్లును బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రతినిధి అయిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎక్కుపెట్టారు. అధికారవర్గ కార్యకలాపాలు, విధానాలే దేశంలో ప్రగతి నిరోధానికి ముఖ్య కారణమన్నది నిస్సందేహం. సంపన్నులను మరింత సంపన్నులుగాను, నిరుపేదలను మరింత పేదలుగా మార్చే ప్రజావ్యతిరేక విధానాలను రూపొందించిన కాంగ్రెస్ పాలిత కేంద్ర ప్రభుత్వం ఈ దుస్థితికి కారణమని, ఇందువల్లే పేదలపై అణచివేత విధానాలు మరింత తీవ్రంగా జరుగుతున్నాయని, ప్రజలు గ్రహించసాగారు. దీంతో వర్గ పోరాటాలు తీవ్రతరమయ్యాయి. సమాజవ్యవస్థ ప్రాథమికంగా, ఆసాంతం మారితేతప్ప జీవితంలో అతిముఖ్యమయిన ఉపాధి, విద్య, ప్రజాస్వామ్య హక్కులు వంటి సమస్యలు పరిష్కారం కావని, ఈ సమస్యలపైనే సమాజ ఆర్థికవ్యవస్థ ఆధారపడి వుందని ప్రజలు, తమ అనుభవంతో గ్రహించారు. వర్గ దోపిడీ విధానం అంతం, సాంఘిక వ్యవస్థ క్షాళన అయితే తప్ప, మహిళల సమానహక్కుల సాధన సాధ్యం కాదని, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తే తప్ప, స్త్రీ పురుషుల మధ్య అసమాత్వం తొలగడం అసాధ్యమని, ఇందుకు మహిళలు సామాజిక ఉత్పాదన కార్యక్రమాలలో పాలుపంచుకోవటమే అత్యుత్తమ మార్గమని మహిళలు గ్రహించారు. మహిళల ప్రగతికి, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు అమలుకాని కారణంగా, ఆశించిన ఫలితాలు దక్కలేదు.

మహిళల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు భారత ప్రభుత్వం అతి ముఖ్యమైన ఈ క్రింది చర్యలు తీసుకుంది.

"అన్నిరకాల పనుల విషయంలో పురుషులతో సమానంగా స్త్రీలకు పనిచేసే అవకాశం కల్పించాలి. అంటే వివిధ వృత్తులు, పబ్లిక్‌సేవలలో స్త్రీలు ప్రవేశించేందుకు పురుషులతో సమాన అవకాశం కల్పించవలసి ఉంటుంది. ఈ విషయంలో ఎటువంటి అసూయలకు తావులేదు." అని ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రకటించింది. ఈ ప్రణాళిక కొన్ని సంక్షేమ కార్యక్రమాలుకూడా పేర్కొంది. మహిళలకు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు రూపొందించిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డును 1953లో నెలకొల్పారు.

మహిళల సంక్షేమానికి సంబంధించి ప్రథమ ప్రణాళికలో రూపొందించిన పథకాలను, కార్యక్రమాలను రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-61) కొనసాగించింది. కార్మికులుగా పనిచేసే మహిళలను సంఘటిత పరచవలసిన అవసరాన్ని గుర్తించింది. సమానపనికి సమానవేతనం అనే సూత్రాన్ని సత్వరం అమలుచేయాలని ప్రణాళిక సూచించింది.

సంక్షేమ వ్యూహంలో మహిళల విద్య, ఆరోగ్యం ప్రధాన అంశాలుగా మూడవ పంచవర్ష ప్రణాళిక (1961-66) ప్రాముఖ్యతనిచ్చింది.

నాలుగో పంచవర్ష ప్రణాళిక (1969-74) మహిళల విద్య, కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యమిచ్చింది.

1971లో ఐక్యరాజ్య సమితి సూచనపై మహిళల స్థితిగతులు అధ్యయనం చేసేందుకు ఒక కమిటీని నియమించారు. సమానత్వం దిశగ అన్న శీర్షికలో మహిళల హోదా కమిటీ మహిళల స్థితిగతులపై నివేదిక సమర్పణ, ఐక్యరాజ్యసమితి 1975ని అంతర్జాతీయ మహిళా సంవత్సరం'గా ప్రకటించడం ఏకకాలంలో జరిగాయి. దేశంలో మహిళల స్థితిగతులపై హోదా కమిటీ సమగ్రంగా దర్యాప్తుచేసి సిఫారసులతోకూడిన నివేదిక సమర్పించింది.

ఐక్యరాజ్యసమితి 1975-85 సంవత్సరాన్ని 'అంతర్జాతీయ మహిళా దశాబ్దం'గా ప్రకటించడం, మహిళల హోదా కమిటీ నివేదిక, అయిదవ పంచవర్ష ప్రణాళిక (1974-79) ప్రకటన ఏకకాలంలో జరిగాయి. మహిళలకు శిక్షణ కార్యక్రమాలు, కనీస అక్షర పరిజ్ఞానం కల్పన చేపట్టాలని పంచవర్ష ప్రణాళిక సిఫారసు చేసింది. అంతవరకు తొలుత మహిళా దశాబ్దం (1985) ముగుస్తున్న తరుణంలో నైరోబియాలో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో 'కంట్రీ పేపర్' పేరిట మహిళల స్థితిగతులపై భారత ప్రభుత్వం సాంఘిక, మహిళా సంక్షేమ మంత్రిత్వశాఖ సమగ్ర నివేదిక సమర్పించింది.

1976లో రూపొందించిన జాతీయ కార్యాచరణ ప్రణాళిక మహిళలకు ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, పోషకాహారం, విద్య, ఉపాధి, శాసనాలు, సాంఘిక సంక్షేమ రంగాలలో కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యమిచ్చింది. 1977-78లో మహిళలకు ఉపాధి కల్పన అంశంపై ప్రభుత్వం వర్కింగ్ గ్రూప్‌ను నియమించింది.

ఆరవ పంచవర్ష ప్రణాళికలో సంక్షేమం అంశంనుంచి మహిళల అభివృద్ధి అంశం ప్రాధాన్యత సంతరించుకొంది. మహిళల అభివృద్ధి కార్యక్రమాలపై వ్యూహరచనకు ప్రాధాన్యం లభించింది. మహిళలను జాతీయాభివృద్ధి జీవనస్రవంతిలో మిళితం చేసేందుకు పనిలో కొత్త అవకాశాలు కల్పించే అంశానికి ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన్యమిచ్చింది.

1985లో మానవవనరుల మంత్రిత్వ శాఖలో మహిళల, శిశువుల శాఖను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసింది. వివిధ మంత్రిత్వ శాఖల కింద 27 పథకాలు రూపొందించింది. గ్రామీణాభివృద్ధి, కార్మిక, విద్య, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, సాంఘిక సంక్షేమం, మహిళా శిశుసంక్షేమం మంత్రిత్వ శాఖలు ఈ పథకాలు రూపొందించినాయి. 1988-2000 సంవత్సరానికి మహిళలకు జాతీయ ప్రణాళిక ముసాయిదా రూపొందించి, పరిస్థితులపై సమగ్ర సమీక్ష మహిళల అభివృద్ధికి సిఫారసులు సూచించింది.

మహిళాభివృద్ధికి భారత ప్రభుత్వంగైకొన్న చర్యలలో శాసనాలుకూడా పరిగణనలోకి తీసుకోవాలి. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం ఈ క్రింది చట్టాలు రూపొందించింది. మహిళలు, బాలికల వ్యభిచార నిరోధక చట్టం (1956), ప్రత్యేక వివాహాల చట్టం (1955) హిందూ వారసత్వ చట్టం (1956), వరకట్న నిరోధక చట్టం (1961) (తరువాత మూడుసార్లు సవరణ జరిగింది.) సమాన ప్రతిఫల చట్టం (1976 కుటుంబ కోర్టుల చట్టం (1984) మానభంగం, వరకట్నం, చావుల కేసుల విచారణకు ఉద్దేశించిన క్రిమినల్ లా సవరణ చట్టం (1985) మహిళల అసభ్య చిత్రీకరణ నిరోధక చట్టం (1986)వంటివి కేంద్రం రూపొందించింది.

భారతదేశంలో మహిళల అభ్యున్నతికి ప్రభుత్వ పరంగా చట్టాలకు, పథకాలకు, కార్యక్రమాలకు, విధాన పత్రాలకు కొదవేలేదు. ఈ చర్యలన్నీ చిత్తశుద్ధితో కూడుకున్నవీ, లేక మోసపూరితమయినవీ అన్న విషయంపై చర్చ అప్రస్తుతం. తొలుత పేర్కొన్న విధంగా విద్య, ఉపాధి, ఆరోగ్య, సామాజిక హోదావంటి విషయాలలో మహిళల పరిస్థితి దయనీయం. ప్రగతి పూజ్యం. ఈ వాస్తవాన్ని భారత ప్రభుత్వం సమర్పించిన 1988-2000 సంవత్సరపు మహిళల అభివృద్ధి జాతీయ ప్రణాళిక సైతం గుర్తించింది. బూర్జువా, భూస్వామ్య వర్గపాలకుల సంకుచిత దృక్పథమే ఈ పరిస్థితికి కారణమంటే అతిశయోక్తి కాదు. స్వాతంత్ర్యం అనంతరం మారిన పరిస్థితులలో మహిళల విషయంలో కొంత ప్రగతి సాధించపలసివున్నా, అధికారంలోగల కాంగ్రెస్‌పార్టీ, సుదీర్ఘ ప్రసంగాలు, శుష్కవాగ్దానాలు, ప్రభుత్వ చర్చలు సత్ఫలితాలను ఇవ్వడంలో విఫలమయ్యాయి. హక్కుల సాధన, ఆర్థిక స్వాతంత్ర్యం, చదువు కావాలనే తపన, దుష్ట సంప్రదాయాలు,

ఆంక్షల విషవలయంనుండి బయటపడాలనే బలమైన కోరిక, సమానత్వం కోసం మహిళలు జాగృతమై, జరుపుతున్న పోరాటాలు, ఉద్యమాలు నేటియుగంలో గణనీయమైన విషయాలు. అయితే ఈ విధమైన పోరాట పరిధి అవలంభించిన మహిళలు సంఖ్యాపరంగా అత్యంత అల్పం. విశాల భారతదేశంలోని జనాభాలో సగభాగమైన మహిళల స్థితిగతులలో ప్రాథమికంగా ఎటువంటి మార్పులేదు.

మహిళల అభ్యున్నతికి అత్యంత ముఖ్యమయిన అంశాలు విద్య, ఉపాధి. ప్రస్తుత సమాజంలో నెలకొన్న సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో మహిళలలో అత్యధికులు విద్యకు, ఉపాధి అవకాశాలకు నోచుకోలేదు. వైవాహిక జీవితం, విడాకులకు సంబంధించిన విషయాలలో వారికి రాజ్యాంగం ప్రసాదించిన చట్టపరమైన సాధారణ హక్కులు సైతం ఉపయోగించుకునే స్థితిలో మహిళలు లేరు. సంఘపరంగా, కుటుంబపరంగా మహిళల హోదా, స్థితి అసమానంగా అధమంగా వుంది. ఆర్థికంగా వారు ఇతరులపై ఆధారపడవలసిన స్థితిలో ఉండటమే ఈ దుస్థితికి కారణం. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాలు ధరల పెరుగుదలకు, నిరుద్యోగవృద్ధికి, పేదరికం పెరుగుదలకు దోహదపడటమే కాక సాంస్కృతికంగా, నైతికంగా విలువల పతనానికి దారి తీశాయి. ఈ పరిస్థితులలో మహిళల గౌరవం, హోదా కాపాడలేకపోవడం ఆశ్చర్యకరమయిన విషయమేమీకాదు. కాబట్టి మహిళలపై ముఖ్యంగా హరిజనులు, ఇతర బలహీన వర్గాల మహిళలపై అత్యాచారాలు, ఇతర నేరాలు పెరుగుతూ వచ్చాయి. ఈ అంశాన్ని భారత పార్లమెంటు అనేక సార్లు చర్చించక తప్పడం లేదు.

ఈ సందర్భంగా ఈ ఒక్క ఉదాహరణ పరిశీలించదగ్గది. అన్ని రకాల నేరాల కంటే మహిళలపై నేరాలు పరిమిత సమయంలో శరవేగంతో ఏకోన్ముఖంగా పెరిగాయి. ఈ వాస్తవాన్ని పత్రికల కథనాలే కాక, పోలీస్ పరిశోధనా, అభివృద్ధి విభాగం సేకరించిన సమాచారం కూడా ధృవపరుస్తుంది. 1970 తొలి నాళ్ళనుంచి 80ల మధ్యకాలం వరకు, భారతీయ శిక్షాస్మృతి కింద, మానభంగం వంటి నేరాలతో సహా మహిళలపై నేరాల సంఖ్య రెట్టింపు కన్నా అదనంమయింది. 22 రాష్ట్రాల నుంచి అందిన సమాచారం మేరకు 1985లో మహిళల కిడ్నాపింగ్ కేసులు 6189, వరకట్నం చావులు 802 నమోదయ్యాయి. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 1986 జూలై వరకు అత్యధికంగా 904 మానభంగం నేరాలు, 2732 అత్యాచారం నేరాలు, 1621 అపహరణ నేరాలు, 280 ఆకతాయిల వేధింపు నేరాలు, 310 వరకట్నం నేరాలు నమోదయ్యాయి. ఏది ఏమయినా ఈ కేసులలో నేరస్తుల హోదా సమాజంలో ఎటువంటిదయినా, నేరాల బాధితులయిన మహిళలు సామాజిక ఆర్థిక బలాబలాల చిత్ర పటంలో అట్టడుగున ఉన్నారన్నది తిరుగులేని వాస్తవం. అని పోలీస్ రీసెర్చి బ్యూరో నివేదికతెలుపుతోంది. (పార్లమెంట్ కార్యకలాపాలు - రాజ్యసభ-16.5.1989).

ఇదీ మహిళల హోదా ముఖచిత్రం. బలవంతుల చేతిలో చిత్తయి, సమాజంలోతలెత్తుకోలేక, నలుగురిలో నగుబాటయి అధమ జీవితం గుడుపుతున్న అట్టడుగు వర్గాల మహిళల చిత్రం ఇది.

మహిళా విమోచన సమాజంలోని ఇతర బలహీన, అణగారిని కార్మికులు,కర్షకులు, శ్రమజీవుల విమోచనతో అనివార్యంగా ముడిపడి వున్న ప్రశ్న. మహిళల హక్కుల సమస్య ఇతర అంశాల నుంచి విడదీసి ఒంటరి సమస్యగా పరిగణించలేము. మహిళల పరాధీనత, సమాజంలో వివక్షకు మూలకారణం వర్గ దోపిడీయే. మహిళలతో సహా ఇతర అన్ని అణగారిని వర్గాల పోరాటాల ద్వారా, వర్గ దోపిడీపై విముఖత, చైతన్యం వ్యక్త మవుతోంది. ఈ కారణం వల్లనే సమాజంలోని అణగారిన వర్గాలు చేపట్టిన అన్ని పోరాటాలలో మహిళలు పాలు పంచుకొనేలా ప్రేరేపించడం జరుగుతోంది.

దేశంలో ప్రజాస్వామ్య మహిళోద్యమం కేంద్రం ప్రభుత్వ విధానాలపై వామపక్ష, ప్రజాస్వామ్య ప్రజోద్యమాలలో భాగమయిన విషయం. వివిధ రాష్ట్రాల అనుభవాలను బట్టి వెల్లడవుతోంది. ప్రజల ప్రతిక్రియకు గురైన వధ్య పశువులా, ప్రగతిశీల ప్రజల ప్రధాన శత్రువుగా కేంద్ర ప్రభుత్వం వర్గదోపిడీకి మూలాధారాన్ని పరిరక్షించడం, తద్వారా మహిళల బానిసత్వంతో సహా ప్రజలను అనేక కష్టనష్టాలకు గురి చేస్తోంది. బూర్జువా భూస్వామ్య వర్గాల పాలన సుస్థిరం చేసేందుకు సామ్రాజ్యవాద, ఫ్యూడల్, విచ్ఛినకర శక్తులతో కేంద్రం కుమ్మక్కవుతోంది. సామ్రాజ్యవాదం, గుత్త పెట్టుబడిదారీ విధానాన్ని ఎదిరించి ధైర్యంగా నిలబడటం కాని, మహిళలతో సహా లక్షలాది మంది ప్రజలను బందీలుగా చేస్తున్న ఫ్యూడల్, సెమీ ఫ్యూడల్ శక్తులను చిత్తు చేయడంగాని చేయలేకపోతోంది. కాబట్టి అక్షరాలా మహిళా విమోచన కలలు పండాలంటే, ఈ ఉద్యమం అధికారంలో గల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సాగాలి. పేదరికం, ఆకలి, దోపిడి, ఫ్యూడల్ ఫలమయిన వెనుకబాటుతనం బూర్జువా భూస్వామ్య పాలనలో అంతం కాని దుష్ట సంప్రదాయాలు. భారతదేశంలో ప్రజాస్వామ్య మహిళోద్యమం గురించి ప్రస్తావించేటపుడు పై అంశాలను విధిగా గుర్తుంచుకోవాలి.

సరిగా ఈ అంశంపైనే మార్క్సిస్టుల దృష్టిలో మహిళా విమోచన ఉద్యమానికి, బూర్జువా, రివిజనిస్టుల, సంకుచిత శక్తుల, మతతత్వ ఫెమినిస్టుల ఇతర పార్టీల లేదా వర్గాల నాయకత్వంలో గల ఉద్యమాలకు హస్తిమశకాంతరం ఉంది. రాజ్యాంగం ప్రసాదించిన మహిళల చట్ట పరమయిన హక్కులు, శాసనాలు, వర్తమాన సమాజ పరిధిలో సుస్థిరంగా నెలకొనేలా చేయవచ్చని మహిళలపై అత్యాచారాలు నిరోధించవచ్చని, కట్నదురాచారం నిర్మూలించవచ్చని వారు విశ్వసిస్తున్నారు. లేదా మనల్ని నమ్మించయత్నిస్తున్నారు. సమాజ సాంఘిక ఆర్థిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా, జాతీయ జీవన స్రవంతితో సంబంధం లేకుండా మహిళా సమస్యను వారు ఏకీకృత

దృక్కోణంలో వీక్షిస్తున్నారు. అధికారంలో గల కాంగ్రెస్ పార్టీ, దాని ప్రభుత్వం ఇదేమాట పదేపదే అంటున్నాయి. ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం ముందడుగు వేసినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వం మహిళల హక్కులు, అత్యాచారాలకు హోదా సంబంధించిన పాత చట్టాలకు సవరణలు పార్లమెంటులో బిల్లుల రూపంలో ప్రవేశపెట్టి తామూ మహిళాభ్యున్నతికి కంకణం కట్టుకున్నామని చెప్పడానికి ప్రయత్నిస్తుంటుంది. లేదా ప్రాథమిక ఆర్థిక విధానాలకు సంబంధం లేకుండా, పథకం అమలుకు నిధులు కేటాయించకుండా ఒక కార్యక్రమ ముసాయిదాని, కార్యాచరణ ప్రణాళిక గాని ప్రభుత్వం ప్రకటించేస్తుంటుంది. బూర్జువా భూస్వామ్య ప్రతినిధులు అధికార పార్టీ, వారి ప్రభుత్వంపై తమ హక్కులకై నిరంతర పోరాటం జరుపుతున్న శ్రమజీవుల ఉద్యమాన్ని జాతీయ జీవన స్రవంతి నుంచి తొలగించేందుకు, ప్రభుత్వం పైన పేర్కొన్న విధంగా ఆడంబర ప్రకటనలు చేస్తూ, చిత్త శుద్ధిలేని అరకొర సంక్షేమ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటిస్తుంది. ప్రభుత్వ ప్రకటనలు, అరకొర సంక్షేమ చర్యలు, దుర్భరజీవితాలనుంచి తమను గట్టెంకించగలవని మహిళలతో సహా అనేక మంది దుర్భ్రమకు లోనవుతుంటారు. అయితే వాస్తవానికి మహిళల అభ్యున్నతికి అసలయిన ఆటంకాలు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిరంకుశపాలనే.

ప్రజల ఉద్యమాలను అణచి వేయడానికి జరపుతున్న దాడులలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలనే విచక్షణా జ్ఞానం మరచి దమన నీతిని ప్రయోగించడంతో దాని వర్గ పక్షపాతం, స్వరూప స్వభావాలు వెల్లడవుతుంటాయి. వ్యక్తి గౌరవం, ప్రతిష్ట, హోదా, హక్కులు, మహిళా సంక్షేమం లాంటి ఆడంబర ప్రకటనలు చేస్తూనే, మరొపక్క ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేయడంలో మహిళలపై నిర్దాక్షిణ్యంగా దారుణంగా దాడి చేస్తుంటుంది. 70లలో అత్యవసర పరిస్థితికి ముందు, తరువాత దినాలలో, ప్రజాస్వామ్య కాముకులయిన ప్రజలపై కేంద్ర ప్రభుత్వం జరిపిన దారుణ మారణ కాండలో అనేకమంది మహిళా కార్యకర్తలు బలైపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం, వారి మిత్రులు రాజకీయంగా కక్షతీర్చుకొనేందుకు, మహిళలను మానభంగం చేయడం, హత్య, శారీరకంగా చిత్రహింసలకు గురి చేయడం వంటి రాక్షస కృత్యాలకు పాల్పడి సభ్య సమాజ నైతికసూత్రాలను విలువలను సమాధి చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 1969లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం రెండవ సారి పతనమయిన తరువాత ఈ నిరంకుశ అణచివేత చర్యలు ప్రారంభమయ్యాయి. కార్మికులు, కర్షకులు, ఇతర ప్రజాస్వామ్య కాముక ప్రజలతోబాటు అనేక మంది మహిళలు అరెస్టయి, చిత్రహింసలకు గురై, తమ ఉద్యోగాలను కోల్పోయారు. అనేకమంది హత్యకూడా కావింపబడ్డారు. ఈ దారుణ మారణ కాండలో దాదాపు 1100 మంది స్త్రీ, పురుషులు హతులుకాగా వారిలో 15 మంది పశ్చిమ బెంగాల్ గణతాంత్రిక్ మహిళా సమితి సభ్యులు. ఈ సమితికి

పథంవైపు దూసుకుపోతున్నాయి. అఖిల భారత మహిళా సంస్థ ప్రేరణతో కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ముందంజవేసి ఆలిండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ.) ఏర్పరచి 1981 మార్చి 10, 12 తేదీలలో మద్రాసులో మహాసభలు నిర్వహించింది. ఈ సభలకు దేశంలోని 16 రాష్ట్రాల నుంచి వివిధ మహిళా సంస్థలకు చెందిన దాదాపు 20 లక్షల మంది హాజరయ్యారు. వర్గదోపిడీ లేని సామ్యవాద సమాజ స్థాపన, వాస్తవమయిన మహిళా విముక్తి అనే ప్రగతి వాద పరివర్తన, విప్లవాత్మక పోరాట లక్ష్యంతో ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ. తన ప్రజాస్వామ్య మహిళా ఉద్యమాన్ని అన్ని రాష్ట్రాలకు విస్తరింపచేసింది. "ప్రజాస్వామ్యం, సమానత్వం, మహిళా విముక్తి" అనే లక్ష్యాలతో ఎ.ఐ.డి. డబ్ల్యు.ఎ. తన పతాకాన్ని ఎగురవేసింది. గ్రామసీమలలో, పట్టణాలలో మహిళా సమూహాలను సంఘటితపరచి వారి అభ్యున్నతికి, సౌకర్యాల మెరుగుదలకు, స్త్రీ పురుష వివక్ష రద్దుకు, ప్రజాస్వామ్యం, సమానహక్కులు, మహిళా విముక్తి, దోపిడీ రహిత సమాజ స్థాపనకు కృషి చేసే బృహత్ కార్యక్రమ భారాన్ని ఆలిండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ.) స్వీకరిస్తోంది" అని తమ సంఘ నియమ నిబంధనల ఉపోద్ఘాత పత్రంలో ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ. పేర్కొంది. మనం స్వాతంత్ర్యం సాధించుకొని మూడు దశాబ్దాలు గడిచాయి. కాని మహిళలకు మనం చేసింది అత్యల్పం. కొన్ని రంగాలలో కొద్దిమంది మహిళలు ప్రగతి సాధించినా భారతీయ మహిళలు, అన్ని రంగాలలో-ఆరోగ్యం, విద్య, ఉపాధి, సాంస్కృతిక రంగాలలో వెనుకబడి ఉన్నారు. మహిళలకు సమానహక్కులు, సమాన అవకాశాలు రాజ్యాంగంలో కల్పించినా, ఇవి నామమాత్రంగానే మిగిలిపోయాయి. అసంఖ్యాకంగా మహిళలు ఆర్థికంగా మరొకరిపై ఆధారపడి, సామాజికంగా, సాంస్కృతికంగా వెనుకబడి, తమ రాజ్యాంగ హక్కులను వినియోగించుకోలేని స్థితిలో ఉన్నారు. ఆ హక్కుల అమలుకు భారత ప్రభుత్వ సైతం తగుచర్యలు గైకొనడంలేదు".

మహిళలపై మానభంగం, వరకట్న చావులు, బలవంతపు వివాహాలు, బహుభార్యత్వం, బాల్య వివాహాలువంటి సామాజిక అన్యాయాలకు, అత్యాచారాలకు గురవుతున్నారు. నేటి సమాజంలో ఇవి సర్వసామాన్యమయిపోయాయి. దుర్భర దారిద్ర్యం, దారుణ జీవన పరిస్థితుల కారణంగా మహిళాత్వానికే తలవంపులు కలిగించే వ్యభిచారాన్ని కొంతమంది మహిళలు వృత్తిగా స్వీకరించవలసి వస్తోంది.

భారతీయ మహిళల అణచివేత, సర్వజనావళిని దోపిడీచేసే ప్రక్రియలో అంతర్భాగం కాబట్టి కార్మికులు, కర్షకులు యువకులు, సమాజంలో ఇతర అణగారిన వర్గాలు, శ్రమజీవులు, ఉమ్మడి ప్రయోజనాల సాధనకోసం సామాజి-ఆర్థిక వ్యవస్థలో మార్పులకోసం జరిపే పోరాటంలో మహిళా విమోచన పోరాటం అవిభాజ్యంగా ముడిపడి ఉన్నది. అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సంఘం పై పోరాటాలు జరిపే

ప్రగతిశీల, ప్రజాస్వామ్య కాముక ప్రజలకు పూర్తిసహకారాన్ని అందిస్తున్నది.

స్వాతంత్ర్య సాధనకు, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాలు జరిపి అత్యంత దివ్యమయిన సంప్రదాయాలను నెలకొల్పిన భారతీయ మహిళలు సమాజంలోని వివిధ వర్గాలనుంచి వచ్చినవారే. వారు నెలకొల్పిన సత్సాంప్రదాయాలను కొనసాగిస్తూ అమరవీరుల ఆశయాలను అమలుచేస్తూ ప్రజాస్వామ్య హక్కులకోసం, మహిళలను దోచుకోవడం, లైంగిక వివక్షకు గురిచేయడంవంటి దుష్టసంప్రదాయాలకు తావులేని ప్రగతిశీల సాంఘిక వ్యవస్థ సాధనకు పోరాటాలు నిర్వహించేందుకు ఏ.ఐ.డి.డబ్ల్యు.ఏ ప్రతినబూనుతోంది. (ఉపోద్ఘాతం: ఆశయాలు, లక్ష్యాలు, కార్యక్రమం, ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ. నియమావళి, 1981)

కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కి చెందిన ప్రముఖ మహిళా నాయకులు, కార్యకర్తలు ఆదినుంచి ఎ.ఐ.డి.డబ్ల్యు.ఎ. కి నాయకత్వం వహిస్తున్నారు. తొలి మహాసభలనుంచి ఈ క్రిందివారు కార్యనిర్వాహకవర్గంగా ఉన్నారు. అధ్యక్షులు మంజరిగుప్త, ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మి సైగల్, విమలారణదివె, కనక్ ముఖర్జీ, పంకజ్ ఆచార్య, తోషితదోహతియా, ప్రధాన కార్యదర్శి సుశీలాగోపాలన్, కార్యదర్శులు అహల్యా రంగనేకర్, డి.భట్టాచార్య, ద్యుతి, పాప ఉమానాథ్, కోశాధికారి : ఎం. ఉదయం.

ఇలా ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం ఇతర ప్రగతిశీల శక్తులతో తక్షణ ఉమ్మడి కార్యక్రమం విషయంలో ఐక్యతతో వ్యవహరించినా మహిళా విముక్తికై సమాజంలో విప్లవాత్మక మార్పుల సాధనే తుది లక్ష్యంగా నిర్ణయించుకొంది. మహిళా విమోచనకు ఆర్థిక స్వాతంత్ర్యం అనివార్యం అయితే విప్లవాత్మకమయిన భూసంస్కరణల అమలు, ఉత్పాదకత సాధనాల సామాజీకరణ జరిగితే తప్ప సామాన్య ప్రజానీకానికి, వారు స్త్రీ అయినా, పురుషులయినా, ఉపాధి లభించడం దుర్లభం. వర్గ దోపిడీ విధానం అంతమయితే తప్ప స్త్రీ పురుష వివక్ష నిర్మూలన సాధ్యకాదు.

పశ్చిమ బెంగాల్, త్రిపురలలోని వామపక్ష ప్రభుత్వాల పాలనలో మాత్రమే ఈ వైఖరి స్పష్టంగా గోచరిస్తున్నట్లు అనుభవాలు చెపుతున్నాయి. వామపక్ష ప్రభుత్వాలు పరిమిత అధికారాలు, వనరులతో సాంఘిక-ఆర్థికాభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గం, ప్రణాళిక చూపించగలిగాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కన్న మహిళల పరిస్థితి వామపక్షపాలిత రాష్ట్రాలలోనే మెరుగ్గా ఉంది.

సామాజిక, ఆర్థిక, ఇతర రంగాలలో వివక్షరహిత విధానాలు, ప్రజాస్వామ్య వాతావరణం, ప్రజల అంతరాత్మ, క్రూరమైన అక్రమాలు, పతనావస్తనుంచి మహిళలకు రక్షణ వంటివి వామపక్ష సంఘటన విధానాలు. త్రిపురలోకూడా దశాబ్దంపాటు పాలించిన వామపక్ష ప్రభుత్వ హయాంలో మహిళలు నిర్భయంగా, స్వేచ్ఛగా సంచరించగలిగారు. కాని తిరిగి కాంగ్రెస్(ఐ) పాలనలో మహిళలపై ప్రత్యేకంగా గిరిజన

ఉదాహరణకు మహిళల ఓటు హక్కు సమస్య పరిశీలిద్దాం. దానివల్ల లాభపడేదెవరు. మహిళలొక్కరే కారే? యావత్ సమాజం లబ్ధిపొంతుంది. మహిళల సమానహక్కులు, సమాన హోదా చట్టపరంగా గుర్తింపు, మానవ సంస్కృతి వికాసంలో మరొ మైలురాయి. వరకట్న చావులు, సంఘవిద్రోహుల చేతిలో వెనుకబడిన మహిళలు సామూహిక అత్యాచారాలకు గురవడం వంటి సంఘటనలు ఎవరికి నష్టం కలిగిస్తాయో? ఆ మహిళ జీవితం ముగించినా, మరో స్త్రీ మానం పోయిందనో భావిస్తే అంతకన్నా పొరబాటు మరొకటి వుండదు. ఆ సంఘటనలు యావత్ సమాజానికి అవమానకరమయినవి. మహిళల హోదాను కించపరచడం వల్ల, మనం పురుషుల హోదాను, ప్రతిష్టను ఏమాత్రం పెంచలేము. మహిళల సమస్యను, జీవితంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక లేదా ఏ ఇతర సమస్యలతో నైనా విడదీయలేము. కాబట్టి ప్రజా సంక్షేమం దృష్ట్యా సమాజంలో స్త్రీ పురుషులను యావన్మందిని ప్రజా ఉద్యమాలలో పాలుపంచుకునేలా చేయాలి. మహిళలకు చెందిన ఏ ప్రత్యేక సమస్య, హక్కులకు సంబంధించిన ఏ ఉద్యమమయినా, సార్వత్రిక ప్రజాస్వామ్య, కార్మిక వర్గ ఉద్యమాల మద్దతు లేనిదే విజయవంతం కాజాలదు. అలాగే ఏ ప్రజాస్వామ్య ఉద్యమమూ మహిళలభాగస్వామ్యం లేనిదే విజయమూ సాధించలేదు. జాతీయ స్వేచ్ఛ స్వాతంత్ర్య ఉద్యమాల, ఇతర ప్రజాస్వామ్య ఉద్యమాల అనుభవాలు ఈ వాస్తవాన్ని ధృవీకరిస్తాయి. బూర్జువా - భూస్వామ్య రాజ్యం, ప్రభుత్వంపై పోరాటానికి నిర్వహించే ప్రజాస్వామ్య ఉద్యమాలు విజయవంతం కావాలంటే కార్మిక, కర్షక, మేధావుల, మధ్య తరగతికి చెందిన లక్షలాది మంది మహిళలు, అన్ని రంగాలకు చెందిన మహిళలు, వర్గమయ సమాజంలో ఏదో ఒక రకమయిన దోపిడికి గురయ్యే మహిళల విశ్వాసాన్ని చూరగొనగలగాలి.

మహిళలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలు వారిని ప్రభావితం చేసే ప్రశ్నలున్నాయి. వాటి పరిష్కారం కోసం, వారిలో ఆసక్తి ప్రేరేపించేందుకు, ప్రజా సంఘాలు, ప్రజా ఉద్యమాలలో వారు పాలు పంచుకొనేందుకు వారిని స్పందింపచేయడం, వారి తక్షణ సమస్యలకు పాక్షికంగానైనా పరిష్కారం సాధించగలగడం వంటి అంశాలకు ప్రాధాన్యమివ్వాలి. చైతన్యవంతులు, విజ్ఞులు, విద్యావంతులు, ఉన్నత వర్గాలకు చెందిన మహిళా సమస్యలు మన తక్షణ కర్తవ్యంకాదు. సాంఘికంగా, రాజకీయంగా వెనుకబడిన ఎటువంటి కార్యకలాపాలు ఎదుగుదల లేకుండా వంటింటికేపరిమితమయిన, విద్యకు, స్వతంత్ర ఆర్జనకు నోచుకోలేని లక్షలాదిమంది మహిళలపై మన దృష్టి కేంద్రీకరించాలి. ఇందుకు సముచితమైన మహిళాసంఘాలు అవసరం. నిర్దిష్టమైన పోరాటకార్యక్రమంతో వారితోకలసిమెలసి ఉద్యమించగలగాలి. ఫ్యూడల్ సంస్కృతి, తిరోగమన ధోరణులు, పురుషాహంకారానికి వ్యతిరేకంగా మహిళా డిమాండ్లను సమర్థిస్తూ పోరాడగల స్వతంత్ర ప్రతిపత్తిగల మహిళా ఉద్యమాలు, మహిళాసంఘాలు తక్షణ

అవసరం. అటువంటి స్వతంత్ర మహిళా ఉద్యమం, సంఘాన్ని 'ఫెమినిజం'గా కాకుండా ఆచరణాత్మక, విప్లవాత్మక తక్షణవసరంగా పరిగణించాలి. అటువంటి ప్రజాస్వామ్యబద్ధ, విప్లవాత్మక మహిళాసంఘాలు ఏర్పరచడం, ఉద్యమాలు నిర్మించడం కేవలం మహిళల బాధ్యతేకాదు. సాంఘిక వివక్ష, దోపిడి, అన్యాయాలకు గురై బాధితులుగా మారిన మహిళలు బాధ్యత వహించవలసి ఉన్నా, ఈ విప్లవాత్మక బృహత్ కార్యక్రమ భారం స్త్రీపురుషులు ఇరువురూ మోయక తప్పదు కాని మహిళా ఉద్యమం, సార్వత్రిక ప్రజా ఉద్యమాల్లు, వర్గ పోరాటాలతో పాటు ముందంజవేయాలి. ప్రజాసంక్షేమం కోసం జరిగే పోరాటాల స్రవంతినుండి ఏకాకిగా చేయరాదు. మహిళా విమోచనోద్యమం సమాజంలో ఒక వర్గానికి పరిమితమయిందికాదు. అనివార్యమయిన సామాజిక, జాతీయ అవసరం. లెనిన్ మాటలలో "మహిళలను ప్రజా కార్యక్రమాలవైపు, పోరాటాలలోకి, రాజకీయ జీవితంలోకి ఆకర్షించలేకపోతే, నిస్సారమైన, నిద్రాణమైన, నిస్తేజమైన ఇంటిపనులు, వంటిళ్ళనుంచి మహిళలను బయటి ప్రపంచంలోకి తీసుకురాలేక పోయినట్లైతే, సోషలిజం సాధనమాట అటుంచి, ప్రజాస్వామ్య నిర్మాణంగాని, అసలైన స్వాతంత్ర్య సాధనగాని అసాధ్యం." (లెటర్స్ ఫ్రమ్ ఎఫార్ మూడవ లేఖ - లెనిన్)

భారతీయ విప్లవ మూల లక్ష్యాలు సవ్యంగా, సంపూర్ణంగా నెరవేరాలంటే, ప్రస్తుత దశలో, బడా బూర్జువాల నాయకత్వంలోగల బూర్జువా-భూస్వామ్య ప్రభుత్వం స్థానే కార్మికవర్గ నాయకత్వంలోగల ప్రజాస్వామ్య ప్రజారాజ్యం స్థాపించడం అత్యవసరం. బహుళ ప్రజాదరణ పొందుతూ ఎదుగుతున్న మన విప్లవం ఫ్యూడల్, సామ్రాజ్యవాద, గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ వ్యతిరేక స్వభావం కలది. కాబట్టి లక్షలాదిమంది శ్రమజీవులు, కార్మికులు, కర్షకులు శ్రమజీవులైన మేధావులు, మధ్యతరగతి ప్రజలు ప్రజాస్వామ్య వికాసం, సుఖమయిన జీవన పరిస్థితులు నెలకొల్పడంలో ఆసక్తిగల జాతీయ బూర్జువాలు, తక్షణ ఆశయాల సాధనకు, లక్ష్యాలను చేరేందుకు ప్రజాస్వామ్య ఐక్య ప్రజాసంఘటనగా సంఘటితం కావాలని పార్టీ పిలుపునిస్తోంది." (కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కార్యక్రమము)

సోషలిజమే తుది లక్ష్యం నెరవేర్చేందుకు మహిళావిమోచనోద్యమం, ప్రజల ప్రజాస్వామ్య విప్లవ వ్యూహ మార్గాన్ని అనుసరించక తప్పదు. బూర్జువా-భూస్వామ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే లక్ష్యంగల అన్ని ప్రజాస్వామ్య ఉద్యమాలు అనివార్యంగా ఫ్యూడల్, సామ్రాజ్యవాద, గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ వ్యతిరేక స్వభావం కలవై ఉండాలి. మహిళల ప్రజాస్వామ్య ఉద్యమానికి సైతం ఈ నియమాలనుంచి మినహాయింపులేదు. అణగారిన వర్గాల ప్రజల విషయంలో వ్యవహరించినట్లే దేశభక్తి, ప్రజాస్వామ్య కాముకత్వంగల మహిళలందరిని కూడగట్టుకొని, ఫ్యూడలిజమ్, సామ్రాజ్యవాదం, బూర్జువా-భూస్వామ్య భారత ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం పటిష్టంగా నిర్మించవలసి ఉంది. అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సంఘంవంటి ప్రజాదరణ

ఇదేకాదు. యుద్ధోన్మాద సామ్రాజ్యవాద శక్తులు భారతదేశాన్ని ముట్టడించి అత్యంత ప్రమాదకర పాత్రను పోషిస్తున్నాయి. విదేశీరుణాల పేరిట అప్పుల ఊబిలోకి అణగతొక్కుతున్నాయి. మన జాతీయ ఐక్యత, సమగ్రతను విచ్ఛిన్నం చేసేందుకు మతతత్వ శక్తులను, మతోన్మాదాన్ని అన్నిరకాలుగా రెచ్చగొడుతున్నాయి. అన్నిరకాల ప్రజా ఉద్యమాలను దొంగ చాటుగా దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి ప్రపంచ శాంతి స్థాపనకూ, ప్రపంచ వ్యాప్తంగా శాంతికాముకులతో కలిసి, మహిళలు పోరాడాలి. సామ్రాజ్యవాద శక్తులు గుప్పిటలో చిక్కుకున్న దేశ సమైక్యత, సమగ్రతలకు మహిళలకు, మహిళా ఉద్యమాల పరిరక్షణకు మహిళలు పోరాట పథంలో పయనించవలసిన అవసరముంది.

ఫ్యూడల్, సెమీఫ్యూడల్ శృంఖలాలనుంచి విముక్తి కోసం , మతతత్వ వాదులు, మత మౌఢ్యవాదుల బారి నుంచి రక్షణ కోసం, మహిళలు సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఎంతయినా వుంది. దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమాలు చొచ్చుకు వస్తుండడంతో బూర్జువా - భూస్వామ్య ప్రభుత్వం మతమౌఢ్యవాదులు, మతతత్వ శక్తులతో కుమ్మక్కయి, ఆ ఉద్యమాలను అణచివేయడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ ఆసరా చూసుకుని మతతత్వ , మతమౌఢ్య శక్తులు ప్రజ్వరిల్లడానికి ప్రయత్నిస్తున్నాయి. ఫలితంగా మహిళల ప్రాణాలకు, వారి ఉద్యమాలకు ముప్పువాటిల్లుతుంది. హిందూ, ముస్లిమ్ మత మౌఢ్యశక్తులు మహిళల ప్రజాస్వామ్య హక్కులను వ్యతిరేకిస్తూ వారిని తరతరాల బానిసత్వంలోకి నెట్టివేయ యత్నిస్తున్నారు.

విడాకుల తరువాత లభించే భరణాన్ని పరిరక్షించుకొనే నిమిత్తం ముస్లిమ్ మహిళ షాబాను దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ముస్లిమ్ మత, మతమౌఢ్య వాదులు తిరుగుబాటు చేశారు. ముస్లిమ్ భర్త యొక్క బహుభార్యత్వ హక్కును, భార్యకు తన ఇష్టం వచ్చినప్పుడు 'తలాక్'( విడాకులు) ఇచ్చే హక్కును వారు సమర్థించారు. ఒక వివాహిత ఏ క్షణంలోనైనా ఎటువంటి పరిహారం లేకుండా, భర్తచే బయటికి గెంటివేయబడుతుంది. అటువంటి స్త్రీ తన భర్తనుంచి భరణం కోరే చట్ట పరమైన హక్కును కోల్పోతుందనే ఆలోచన వారికి కొంచమైనాలేదు. 'ఓటు బ్యాంక్' పైనే దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిమ్ మత మౌఢ్యవాదుల అభీష్టానికి దాసోహమని, విడాకులు ద్వారా భర్తనుంచి విడివడ్డ ముస్లిమ్ మహిళ తన పూర్వపు భర్తనుంచి భరణం కోరే కనీస హక్కును సైతం హరించే ముస్లిమ్ మహిళల ( విడాకుల అనంతరం రక్షణ) చట్టం 1986ను చేసింది

హిందూ మత మౌఢ్యవాదులు మధ్యయుగంనాటి అతి క్రూరమైన 'సతి', అస్పృశ్యత వంటి ఆచారాలను సమర్థించేందుకు సిద్ధమయ్యారు. 'సతి' ఆచారాన్ని పూరి శంకరాచార్య బహిరంగంగా సమర్థించినప్పుడు ప్రభుత్వం ఆయనపై ఎటువంటి

చర్య తీసుకోవడానికి సాహసించలేకపోయింది. వయసుమళ్ళిన ఫ్యూడల్ మూఢ నమ్మకాలు, ఆచారాలు, అలవాట్లు, పరమత దుస్సహనం వంటి దురాచారాలను మత సంస్థలు, ఇతర సంస్థలు సమాజంలో వెనుకబడిన మహిళలలో వ్యాపింపచేశాయి. ఫ్యూడల్ భూస్వామ్య, ఆర్థిక సమాజంలో అసంఖ్యాకంగా నిరుపేదలు ఉపాధిలేక దుర్భర జీవనం గడపటానికి కారణం మన సామాజిక జీవనం పురాతన ఫ్యూడల్, సెమీఫ్యూడల్ సంబంధాలతోనూ, బంధనాలతో ముడిపడివుండినందునే. ఇది మహిళల విషయంలో మరింత నిజం. మహిళలు ఆర్థిక, సాంఘిక వివక్షపై పోరాడుతూ, తమ హక్కుల పరిరక్షణకు, పురుషులతో సమాన హక్కులకు ఎంతగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారో, అదే వేగంతో ఫ్యూడల్ క్షీణ సంస్కృతి వారి బాటలో అవరోధాలు కల్పిస్తోంది. మహిళల అధమ స్థితికి, పతనావస్థకు , దాస్య జీవనానికి మత మౌఢ్య వాదులు, క్షీణ సంస్కృతి వాదులు మతపరమైన ముసుగుతొడిగి , తళుకు అద్ది వారి స్థితి గతులు అద్భుతం అన్నట్లుగా భ్రమింపచేస్తున్నారు. వివాహం, విడాకులుకు సంబంధించి మహిళలకు సమాన హక్కులు అవసరమన్న వాదనను వారు వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగం తమకు కల్పించిన సమాన హక్కులను మరింత నొక్కివక్కాణించేందుకు, ఫ్యూడల్ సవాళ్ళను ఎదుర్కొనేందుకు, తిరోగమన సిద్ధాంతాలు, ఆచారాలపై నిర్విరామ, నిరంతర పోరాటం, ఉద్యమాలు మహిళలు నిర్వహించాలి. తమ పోరాట సత్ఫలితాలను ఆచరణ యోగ్యంగా మలచుకోవాలి. సమాజంలో అన్ని వర్గాల మహిళలు ఏదో ఒక రూపంలో ఫ్యూడల్ సవాళ్ళ బాధితులు కాబట్టి వారిని సంఘటిత పరచేందుకు ఇది ఒక విస్తృత మహదావకాశం.

గుత్త పెట్టుబడిదారీ వర్గాలు, భారతీయమహిళలపై జరుపుతున్న దాడి, వారి ప్రతినిధులు, బూర్జువా-భూస్వామ్య ప్రభుత్వ దాడి ఏకకాలంలో జరగడం యాదృచ్ఛికం. ప్రభుత్వ ఆర్థిక విధానం పబ్లిక్ సెక్టార్ కన్నా ప్రయివేటు రంగానికి ప్రాధాన్యమివ్వడం, పరిశ్రమల ఆధునీకరణ, బహుళజాతి సంస్థలకు అనుకూలంగా విధానాల రూపకల్పన ఫలితంగా ఉద్యోగాల నుంచి తొలగింపు, నిరుద్యోగం అధికమయ్యాయి. ఈ పరిణామాల లోని బాధితులు మహిళలే. అసంఘటిత రంగంలో మహిళల పరిస్థితి దయనీయం.వారికి నియమిత పని గంటలుగాని, కనీస లేదా సమానవేతన

సుందరయ్య గ్రంథాలయ
32595

మీ అధ్యయనానికి . . . . .

• కుహన హిందూత్వ బండారం
కాషాయ మూకల అసత్య ప్రచారం
రూ 3.00
-సీతారాం ఏచూరి.

• మతం
మతమౌఢ్యం
మార్క్సిజం
-సీతారాం ఏచూరి.
రూ 4.00

• కాషాయ 'దళం'
-తపన్‌బసు, ప్రదీప్‌దత్తా, సుమిత్‌సర్కార్
తనికా సర్కార్, సంబుద్ధసేన్
వెల: రు. 40.00

• ఈ సమాజ దుష్టత్వం పతనం కాకతప్పదు
-రాహుల్ సాంకృత్యాయన్
వెల: రు.6.00

• డంకెల్ మాయాజాలం
పి.సాయినాథ్
వెల: రు.5.00

• Science and Secularism
-T.Jayaraman
Price: Rs.2.00